సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 320

బుధవారం | 10 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం తదియ సా.6.25 వరకు, రేవతి రా.7.43 వరకు, వర్జ్యం ఉ.8.23 నుంచి 9.54 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.35 నుంచి 12.24 వరకు

## ఎన్‌డియేదే
# విజయం

## తదుపరి ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

- జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయ పతాక
- జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నిక
- ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- మొత్తం 781 ఓట్లకుగానూ.. ఓటేసిన 767 మంది ఎంపీలు
- 15 ఓట్లు చెల్లకుండా పోవటం విడ్డూరం





ఎన్నికల్లో బిజు జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, అకాలీదళ్‌లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. మొత్తం 98.2 శాతం ఓటింగ్ నమోదైనట్టు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోడీ వెల్లడించారు. ఈ ఎన్నికల్లో ఓ పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదయ్యింది. అయితే, దీనిని పరిగణనలోకి తీసుకోలేదని ఆయన అన్నారు. అంతేకాదు, 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించినట్టు తెలిపారు. రాజ్యసభలో 239 లోక్‌సభలో 542 (543కి గానూ ఒకటి ఖాళీ) కలిసి 781 ఓట్లు ఉండగా.. 12 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయని ఆర్వో తెలిపారు.

6 లో

## హిమాచల్‌లో వరద ప్రాంతాలలో ప్రధాని
# ఏరియల్ సర్వే

### వరద నష్టాన్ని స్వయంగా అంచనా వేసిన మోడీ

- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలపై ప్రశంసలు
- రూ.1500 కోట్ల కేంద్ర తక్షణ సాయంగా ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం
- ప్రకృతి బీభత్సంపై ఉన్నతాధికారులతో సమీక్ష



6 లో

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్లు ప్రకటించారు. ఇటీవలి కుండపోత వర్షాలు, వరదలతో అపార నష్టాన్ని చవిచూసిన ఈ రెండు రాష్ట్రాల్లో క్షేత్రస్థాయి పరిస్థితిని ఆయన స్వయంగా అంచనా వేసారు.. గగనతలం నుంచి వరద బీభత్సాన్ని పరిశీలించి, అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న వార్తలు



5 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మధిర
- ఎర్రుపాలెం మండలంలోని మామునూరు గ్రామం వినిద్రమ్మ చెరువును పరిశీలించడానికి కార్లు పోవుటకు రోడ్డు బాగోలేనందున ట్రాక్టర్‌లో నిలబడి ప్రయాణించి వెళ్లి చెరువును పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి
- ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోనీ ఎరుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, అంగన్వాడి భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.



2 లో

## తెలంగాణలో విద్యాభివృద్ధికి
# అండగా నిలవండి

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి
- యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం

తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి మంగళవారం సమావేశమయ్యారు.



2 లో

## అంతా ఇంతే!





ఒక వైపు భయాలు
మరో వైపు పొగడ్తలు సార్

## టీజీఎస్ ఆర్టీసీ వినూత్న సేవ
# 'యాత్రాదానం'



2 లో

- ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో యాత్రలను దానం చేసే సదుపాయం
- యాత్రాదానం పోస్టర్‌ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్‌ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, పర్యాటక ప్రాంతాలకు, తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

## అన్ని జిల్లాల్లో క్యాన్సర్
# డే కేర్ సెంటర్లు

- సంగారెడ్డి వైద్య కళాశాల నుండి వర్చువల్‌గా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి
- త్వరలో అందుబాటులోకి రానున్న మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాలు
- నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల శిక్షణ కోసం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీతో ఒప్పందం
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ

ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మరో ముందడుగు వేసింది. క్యాన్సర్ వ్యాధి చికిత్సను ప్రజలకు చేరువ చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్యాన్సర్ డే కేర్ సెంటర్‌ల ప్రారంభం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై పోరాటానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి వైద్య ఆరోగ్య కళాశాల నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు.



2 లో

## పాలేరు నియోజకవర్గంలో
# మంత్రి పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి
- రానున్న మూడేళ్లలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

పాలేరు నియోజకవర్గంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుండి నర్సింహులగూడెం వరకు రూ. 1.33 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు.



2 లో

## నేపాల్ ప్రధాని ఓలీ
# రాజీనామా



6 లో

- దుబాయ్ వెళ్లిపోవాలని నిర్ణయించుకున్న ఓలీ
- సైన్యం చేతు ల్లోకి పగ్గాలు
- సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేత
- అయినా ఆగని అల్లర్లు
- దాదాపు మంత్రి వర్గమంతా రాజీనామాలు
- భారతీయులకు భారత విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ

## తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవండి

● కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి ● యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని... మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని... 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని... వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మధిర

● ఎర్రుపాలెం మండలంలోని మామునూరు గ్రామం వినిద్రమ్మ చెరువును పరిశీలించడానికి కార్లు పోవుటకు రోడ్డు బాగోలేనందున ట్రాక్టర్‌లో నిలబడి ప్రయాణించి వెళ్లి చెరువును పరిశీలించడానికి డిప్యూటీ సీఎం భట్టి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి..

● ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం ,సూర్య బ్యూరో్.. : గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా నియోజకవర్గంలో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు.

శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వసతులను పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగానే ప్రజా ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, కోరికలను దృష్టిలో పెట్టుకొని పెద్ద ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఒక కొత్త దిశలో పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్యవారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామ గ్రామాన ఘన స్వాగతం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు, పందలకోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.




ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భారీగా జనం తరలివచ్చారు. డబ్బు చప్పుళ్ళు, మంగళ హారతులతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎం పై ప్రేమతో పూల వర్షం కురిపించారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి పనుల పై డిప్యూటీ సీఎం సమీక్ష మంగళవారం మధ్యాహ్నం బనిగండ్లపాడు లో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సి ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.

## పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

● పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి ● రానున్న మూడేళ్లలో అర్హులైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఖమ్మం ,సూర్య బ్యూరో.. పాలేరు నియోజకవర్గంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుండి నర్సింహులగూడెం వరకు రూ. 1.33 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. కిష్టాపురం గ్రామంలో కిష్టాపురం నుండి పోచారం వరకు రూ. 1.61 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు, కిష్టాపురం నుంచి ముత్యాలగూడెం వరకు రూ. 2.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. జుజ్జులరావుపేట గ్రామంలో రూ. 88లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లాయిగూడెం పిఆర్ రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో శాండ్ బజార్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుక అందించాలని సదుద్దేశంతో ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కే అందించనున్నట్లు పొంగులేటి తెలిపారు. ఇతర అవసరాలకు టన్ను ఇసుక రూ.1300కి విక్రయించడం జరుగుతుందని పేర్కొన్నారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలో 42, ఖమ్మం రూరల్ మండలంలో 82 మొత్తం 124మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ, కూసుమంచి మండలానికి చెందిన 18మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20మంది క్రైస్తవ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాంమన్నారు గత ప్రభుత్వం ఎనిమిది లక్షల పందొమ్మిది వేల కోట్ల అప్పు చేసిందనిఅన్నారు. పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుంది రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామన్నారు పేదలకు ఇళ్ళు కడితే కమీషన్ రాదనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళు ్ళ కట్టియ్యలేదు.. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్లు దండుకోవచ్చని ఆనాటి ప్రబుద్ధులు ఆలోచన చేశారు. గత ప్రభుత్వానికి భిన్నంగాఇందిరమ్మ ప్రభుత్వం లో పేదల కోసం మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాంమన్నారు.

## టీజీఎస్ ఆర్టీసీ వినూత్న సేవా కార్యక్రమం 'యాత్రాదానం'

● ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో యాత్రలను దానం చేసే సదుపాయం

● యాత్రాదానం పోస్టర్‌ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుంది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో పాటు ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుస్రోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్జీవోలు స్పాన్సర్ చేసి.. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.స్థానిక ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000 / 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్టీసీ అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు.యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకువస్తున్న టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ యాత్రానిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు కూడా తమ ప్రత్యేకమైన, ఆనందదాయమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది కృషి చేయాలన్నారు.ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం.. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తోందని ఆయన వెల్లడించారు. "ఇది సామాజిక సేవ మాత్రమే కాదు. సాంస్కృతిక విలువల పరిరక్షణతో పాటు సమాజానికి ఇచ్చే మానవత్వపు బహుమతి. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, నిరుపేద విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్లడం ద్వారా వారికి జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుంది. ఇది ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక అవగాహనను కలిగిస్తుంది. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరుతున్నాం. ముఖ్యంగా సమాజహితానికి ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు యాత్రాదానాన్ని వినియోగించుకోవాలి."

యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, సజ్జనర్ చెరో లక్ష విరాళం

యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనర్ చెరో లక్ష విరాళంగా ప్రకటించారు. ఈ విరాళానికి సంబందించిన చెక్ లను ఆర్టీసీ ఉన్నతాధికారులకు వారు అందజేశారు. మంత్రి విరాళాన్ని అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులకు, నిరుపేద విద్యార్థుల విహారయాత్రలకు వినియోగించనుండగా.. ఆర్టీసీ ఎండీ సజ్జనర్ విరాళాన్ని అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు తాడ్ బండ్ లోని సైన్స్ సెంటర్ లో సైన్స్ ప్రయోగాలు వీక్షించేందుకు వెళ్లేందుకు రవాణా సదుపాయం కోసం ఉపయోగిస్తారు

## రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత

● గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రంలో ప్రతి గల్లిలో రోడ్డు నిర్మాణ పనులు ● మంత్రి ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులతో తెలంగాణాకు రండి

తిరుపూరు పరిశ్రామిక వేత్తలతో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణాలో దుస్తుల (అప్పెరల్) పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాల్సిందిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమిళనాడులోని తిరుపూరు దుస్తుల తయారీపరిశ్రమల యాజమాన్యాలను ఆహ్వానించారు. ఇక్కడి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో వస్త్ర పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రపంచస్థాయి మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మంగళవారం నాడు ఆయన తమిళనాడులోని కోయంబత్తూరు, తిరుపూరులను సందర్శించిన సందర్భంగా అక్కడి పారిశ్రామిక వర్గాలు, ఎగుమతిదారులతో మాట్లాడారు. అతిపెద్ద అప్పెరల్ తయారీ కేంద్రంగా తిరుపూరుగ్లోబల్ లీడర్ గా ఎదిగిందనిఆయన అన్నారు. 10 వేల దుస్తుల పరిశ్రమలతో'నిట్ వేర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా తిరుపూరులక్షల మందికి ఉపాధి కల్పిస్తోందనిప్రశంసించారు. దేశంలోని 90 శాతం దుస్తులు, క్యాజువల్ వేర్, స్పోర్ట్స్ వేర్, సాక్సులు, టోపీల లాంటివి కాటన్ ఉత్పత్తులు తిరుపూరు నుంచే ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. 1990 నుంచి తిరుపూరు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దుస్తులను ఎగుమతి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నాణ్యతతో కూడినరెడీమేడ్స్ తయారీకి అవసరమయ్యే లాంగ్ స్టేపుల్ (పొడవు పోగుల) కాటన్ తెలంగాణాలో సమృద్ధిగా అందుబాటులో ఉందని శ్రీధర్ బాబు వారికి వివరించారు. తెలంగాణా వ్యవసాయ, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాల్సిందిగా వారిని కోరారు. త్వరలో దీనికి సంబంధించిన సమాచారం అందజేస్తామని తెలిపారు. అందరితో చర్చించిన తర్వాత తెలంగాణా నూతన టెక్స్ టైల్స్ పాలసీని రూపొందిస్తామని వెల్లడించారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాల నేపథ్యంలో ఎగుమతులు దెబ్బతిన్నాయని, ఈ సమయంలోవస్త్ర పరిశ్రమ చేపట్టాల్సిన కార్యాచరణపైన కూడా చర్చించవచ్చని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన హీరో ఫ్యాషన్ గ్రూప్ (రామ్ రాజ్ కాటన్స్) ఛైర్మన్ కెఆర్ నాగరాజన్, ఎండీ సుందరమూర్తిలను ప్రత్యేకంగా కలిసారు.సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ (సిమా) సెక్రటరీ జనరల్ కె. సెల్వరాజ్, సంస్థ సభ్యులను తెలంగాణాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు.

## రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు

● సంగారెడ్డి వైద్య కళాశాల నుండి వర్చువల్‌గా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి ● త్వరలో అందుబాటులోకి రానున్న మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాలు ● ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నూరి దత్తాత్రేయ నాయుడు అడ్వైజర్‌గా క్యాన్సర్ ఎలిమినేషన్ కార్యక్రమం ● నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల శిక్షణ కోసం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తో ఒప్పందం ● రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మరో ముందడుగు వేసింది. క్యాన్సర్ వ్యాధి చికిత్సను ప్రజలకు చేరువ చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ల ప్రారంభం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై పోరాటానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి వైద్య ఆరోగ్య కళాశాల నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు... క్యాన్సర్ అనేది ప్రమాదకరమైన వ్యాధి అని ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన లేకపోవడంతో వ్యాధి నిర్ధారణకు ఆలస్యం జరగడం చికిత్స అందించడంలో జాప్యం కారణంగా చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి సంఘటనలు ఇకమీదట జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో క్యాన్సర్ ఎలిమిషన్ ప్రోగ్రాం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమానికి అడ్వైజర్ గా రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నూరి దత్తాత్రేయులను నియమించిందని అన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రం క్యాన్సర్ వ్యాధి నియంత్రణలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్న నమ్మకాన్ని మంత్రి ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన క్యాన్సర్ డే కేర్ సెంటర్లు లో రోగులకు సమయానుకూలమైన స్క్రీనింగ్ పరీక్షలు రేడియేషన్ పాజిటివ్ కేర్ వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి అన్నారు. ఉదయం డే కేర్ సెంటర్కు వచ్చిన రోగి సాయంత్రానికి ఇంటికి చేరుకునేలా అన్ని రకాల క్యాన్సర్ కు సంబంధించిన చికిత్సలు డే కేర్ సెంటర్లలో అందుబాటులోకి వస్తాయన్నారు. దీంతో క్యాన్సర్ రోగులకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.త్వరలో అన్ని జిల్లాలలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాలను సైతం అందుబాటులోకి తెనున్నట్లు మంత్రి తెలిపారు. మొబైల్ స్క్రీనింగ్ వాహనాలతో వైద్య నిపుణులు గ్రామాలలోకి వెళ్లి ప్రజలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తించి మెరుగైన చికిత్స అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. దీంతో క్యాన్సర్ మరణాలను తగ్గించవచ్చు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిమ్స్, ఎంజీఎం ఆసుపత్రులలో 80 పడకల క్యాన్సర్ ప్రత్యేక విభాగాలు కొనసాగుతున్నాయని ,త్వరలో వరంగల్ సంగారెడ్డి ఖమ్మం మహబూబ్నగర్ జిల్లాల్లో రేడియేషన్ బంకర్లతో కూడిన క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేసున్నట్లు మంత్రి తెలిపారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషలపై శిక్షణకు ఒప్పందం: రాష్ట్రంలో ప్రతి ఏటా 3,000 మంది నర్సింగ్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలో ఇప్పటికే 35 బిఎస్సి నర్సింగ్ కళాశాలలో 183 జీఎన్ఎం నర్సింగ్ కళాశాలలు పనిచేస్తున్నా యన్నారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషలపై జర్మన్ ఇంగ్లీష్ భాషలతో సహ విదేశీ భాషల్లో శిక్షణ ఇవ్వడం కోసం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తో వైద్య ఆరోగ్యశాఖ ఒప్పందం( ఎంఓయు) చేసుకుందన్నారు. ఈ ఒప్పందం వల్ల నర్సింగ్ విద్యార్థులకు నర్సింగ్ శిక్షణతో పాటు విదేశీ భాషలపై పట్టు సాధించేలా ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ అధ్యాపకులు విదేశీ భాష పై శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణతో నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు మమెరుగుపడతాయన్నారు . రాష్ట్రానికి చెందిన నర్సింగ్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి సేవలు అందించేలా నైపుణ్యాన్ని సాధిస్తారని ఇది వైద్య ఆరోగ్య రంగానికి కొత్త దిశను చూపుతోందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జడ్చోంగ్తూ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ అఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర కుమార్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ వాణి, డైరెక్టర్ ఆఫ్ ఎం.ఎన్.జే కాన్సర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాసులు , జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీ జీ ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వైద్య కళాశాల అధ్యాపకులు,జిజిహెచ్ సూపరింటెండెంట్,వైద్యులు ,నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలి భవనం పునరుద్ధరణ

● పనులు వేగంగా చేయండి ● అధికారులను ఆదేశించిన ఛైర్మన్ గుత్తా, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను మంగళవారం నాడు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , పరిషత్ డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తి శాసన మండలి అధికారులకు అప్పగించాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్ %aa%బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.



"జ్ఞానం పెరిగే కొద్దీ మన బాధ్యత కూడా పెరుగుతుంది."
- సత్య నాదెళ్ల



"నా కలలకి ఎటువంటి గడి ఉండదు, ఎందుకంటే అవి దేశం కోసం."
- డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం



"ఒక మంచి పుస్తకం దేశాన్ని మార్చగలదు."
- ముళ్లపూడి వెంకటరమణ






# పునః మూల్యాంకనం చేయండి

● లేదంటే మెయిన్స్ మళ్లీ నిర్వహించండి ● గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు
● గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టు రద్దు చేసిన ధర్మాసనం

హైదరాబాద్ : గ్రూప్-1 మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనరల్ ర్యాకింగ్స్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తాము విధించిన నిబంధనల మేరకు మళ్లీ మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. 8 నెలల్లోగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మోడరేషన్ విధానంలో పునః మూల్యాంకనం చేయాలని గౌరవ కోర్టు నిర్దేశించింది. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసు తీర్పును జడ్జి ప్రస్తావించారు. గ్రూప్-1 మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో హైకోర్టు తీర్పు రిజర్వ్ చేయగా, తాజాగా గ్రూప్-1 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు నిర్ణయం వెలువరించారు. టీజీపీఎస్సీకి రెండు ఆప్షన్లు హైకోర్టు సూచించింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ నిర్వహించారు. పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇటీవల ఏపీలో నిర్వహించిన గ్రూప్-1లోనూ ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులే అధిక సంఖ్యలో ఉన్నారని వెల్లడించారు. అభ్యర్థులు రాసిన జవాబుల ఆధారంగానే తప్ప మాధ్యమం ఆధారంగా ఉండవని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషినర్ల వాదనల్లో వాస్తవం లేదని వివరించారు. ఇరువైపులా వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు మంగళవారం ఉత్తర్వులు వెలువరించారు. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను రద్దూ చేస్తూ తీర్పునిచ్చారు.

"పరీక్ష మొదలైనప్పటి నుంచి మేము చెప్తూనే ఉన్నా కీ తప్పుగా ఉంది. 14 తప్పులు ఉన్నాయని చెప్పాం. జీవో 29ఉంది, బడుగు బలహీనవర్గాలకు అన్యాయం జరుగింది. సుప్రీంకోర్టు వరకు వెళ్లాం. పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ అశోక్ నగర్లో పెద్ద ర్యాలీ కూడా చేశాం. అమ్మాయిలని చూడకుండా చేయిచేసుకున్నారు. ఇప్పుడు తీర్పు సానుకూలంగా అనిపించింది. ప్రభుత్వం కూడా ఆలోచించి రివాల్యువేషన్ కాకుండా పరీక్ష మళ్లీ నిర్వహించాలి." అని కొందరు కోరారు.

# ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఏసీబీ నివేదిక

● ప్రభుత్వానికి అందజేసిన ఏసీబీ అధికారులు ● 2024 డిసెంబర్ లో ఏసీబీ కేసు నమోదు
● ఏ1గా ఎఫ్ఐఆర్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ● ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను విచారించిన అధికారులు




హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫార్ములా ఈ - కార్ రేస్ కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు రెండుసార్లు విచారించారు. అలాగే ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్‌ను మూడుసార్లు ప్రశ్నించారు. తాజాగా నివేదిక సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే కేటీఆర్ , అరవింద్ కుమార్?పై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు గతేడాది డిసెంబర్ నెలలో ఫార్ములా ఈ - కార్ రేస్ కేసులో కేటీఆర్ మీద ఏసీబీ కేసు నమోదైంది. ఫార్ములా ఈ - కార్ రేస్ కోసం రూల్స్‌కు విరుద్ధంగా విదేశీ కంపెనీకి డబ్బులు చెల్లించారని మున్సిపల్ శాఖ కార్యదర్శి ఫిర్యాదుతో ఈ కేసు నమోదైంది. దీని వలన ప్రభుత్వానికి రూ.54.88 కోట్లు నష్టం కలిగిందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. అలాగే అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్‌ను ఏ2గా చేర్చారు. హెచ్ ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏ3గా ఉన్నారు.

ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ భరించింది.

రైలు ప్రయాణికులకు తీపికబురు.. ఆ మూడు స్టేషన్లల్లో పలు రైళ్లకు స్టాపింగ్..

అయితే ఆ తర్వాతి కాలంలో ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు, స్పాన్సర్ అయిన ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో ఈ ఒప్పందం నుంచి ఏస్ నెక్ట్స్ జెన్ తప్పుకుంది. దీంతో ఈ రేస్‌కు ప్రమోటర్‌గా, హోస్ట్‌సిటీగా హెచ్ఎండీఏనే వ్యవహరించాలని ప్రతిపాదించారు. దీనికి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదం తెలిపారు. ఇక రుసుములు, పన్నుల కింద రూ.110 కోట్లతో పాటుగా రేస్ నిర్వహించాలంటే అవసరమయ్యే పనుల కోసం మరో రూ.50 కోట్లు మంజూరు చేశారు. ఈ క్రమంలోనే 2023 అక్టోబరు 3వ తేదీన మొదటి వాయిదా, అక్టోబరు 11వ తేదీన రెండో వాయిదా సొమ్ము చెల్లించేలా అప్పటి హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీంతో 2023 అక్టోబరు 11న హిమాయత్‌నగర్ ఐవోబీ బ్యాంకు నుంచి యూకేలోని ఎఫ్ఈవో ఖాతాకు డబ్బులు బదిలీ అయ్యాయి. అయితే విదేశీ మారక ద్రవ్యం చెల్లింపుల కోసం.. రెగ్యులేటరీ అథారిటీల నుంచి అనుమతి తీసుకోకపోవటంతో పాటుగా ఆర్థికశాఖ అనుమతి లేకుండా చెల్లింపులు చేశారంటూ ఫిర్యాదు చేశారు.



# మాటలు తప్ప చేతలు లేవు

● సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్ ● 90% పనులు పూర్తయిన పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ ● మిగిలిన10 శాతం పనులు పూర్తి చేయలేక పోతుండు ● కెసిఆర్ పాలనలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే.. ● నల్లమల పులిబిడ్డగా చెప్పుకునే రేవంత్ మాత్రం
● పాలమూరు రంగారెడ్డి పనులు నిలిపేసిండు ● యూరియా కోసం రైతులు ఎగబడుతుంటే సీఎం పట్టిం చుకోవట్లేదు
● కేంద్రం ఒకవైపు, రాష్ట్ర మరోవైపు రాజకీయం చేస్తుండ్రు ● రైతు సమస్యలు పట్టించుకోవట్లేదని ఘాటైన విమర్శ
● జడ్చర్ల ప్రెస్ మీట్‌లో కేటీఆర్ విమర్శల వర్షం

జడ్చర్ల రూరల్, మేజర్ న్యూస్ : నల్లమల పులిబిడ్డనని చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా సమస్యలపై పట్టించుకోకుండా రాజకీయం చేస్తుండని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామా రావు విమర్శించారు. 10 ఏళ్ల కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90% మేరకు పూర్తి చేస్తే 22 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మిగిలిన 10 శాతం పనులు చేపట్టకుండా, లేనిపోని కారణాలు ఎత్తిచూపి పనులు నిలిపివేసి సొంత జిల్లాపై సీఎం రేవంత్ రెడ్డి పొలిటికల్ డ్రామా చేస్తుండని ఆరోపించారు. మంగళవారం జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి స్వర్గీయ చర్లకోల శ్వేతా రెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు జనార్దన్ రెడ్డి రావుల చంద్రశేఖర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి మాజీ షాట్ చైర్మన్ వెంకటే శ్వర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో చర్లకోల శ్వేతారెడ్డి విగ్రహావిష్కరణలో పాల్గొని జడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్స్ లో శ్వేతా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం జడ్చర్ల లోని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసే ప్రయత్నం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రాజెక్టులు పూర్తి అయితే కెసిఆర్ కు ఎక్కడ ప్రజాదరణ లభిస్తుందో నన్న భయంతో రన్నింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పెండింగ్లో పెట్టారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ఓవైపు రైతాంగం ఎరువు సంచుల కోసం ఇబ్బంది పడుతూ రాత్రింబవళ్లు బారులు తీరి ఆందోళన చెంతుంటే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ఇస్తారాజ్యం చేస్తూ రైతులను పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కుంటూ పడ్డాయి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పక్కన పెట్టేసి రేవంత్ ప్రభుత్వం పాలనలో ఇష్టారాజ్యం చేస్తుందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు 420 హామీ లుగా మిగిలిపోయా యని చెప్పారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం రిజర్వేషన్ల రాజకీయం నడుస్తుందని చెప్పుకొచ్చారు. పాలనపై చేతకాకపోతే ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ ప్రజల్లో నుండి వస్తుందన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో స్పీకర్ నిర్లక్ష్యం చేస్తున్నారని అవసరమనుకుంటే మళ్లీ సుప్రీంకోర్టు తలుపు తట్టడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి సీఎం రేవంత్ తిరిగి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయపరమైన పోరాటం సాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయం గురు శిష్యుల తను సైగలో నడుస్తుందని పరోక్షంగా చంద్రబాబును ఉద్దేశించి సెటైర్లు విసిరారు. కొడంగల్ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనవతులు లేకుండా సరైన డిపిఆర్ లేకుండా వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నది జలాలకు కాకుండా జూరాల నుండి కోడంగల్ ఎత్తిపోతు లకు నీళ్లు కేటాయించడం లోని ఆంతర్యం ఏమిటి అని అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో అభివృద్ధి పరుగులు

● ఇది సిఎం చంద్రబాబు సత్తాకు నిదర్శనం ● కేంద్రాన్ని ఒప్పించుకుంటూ లక్షల కోట్లు తెస్తున్న బాబు
● తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ● తెలుగుదేశంలోకి మల్లారెడ్డి వెళ్తారంటున్న సోషల్ మీడియా
● మౌనమే సమాధానంగా చెప్పి వెళ్లిపోయిన మాజీ మంత్రి



తిరుమల: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. నా పుట్టినరోజు నాడు ఏటా స్వామి వారి దర్శనానికి వస్తుంటా. గతేడాది యూనివర్సిటీలు కావాలని కోరుకున్నా. దేశంలోనే 3 పెద్ద డీమ్డ్ వర్సిటీలు నడిపిస్తున్నా. తెలంగాణలో బీఆర్ఎస్ ) హయంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధిని కేసీఆర్ చేశారు. హైదరాబాద్‌కు మల్టీ నేషనల్ కంపెనీలను కేటీఆర్ తీసుకొచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో అమ్ముకుని హైదరాబాద్ వచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోంది.

తెలంగాణ వాళ్లు ఏపీలో ఆస్తులను కొని వ్యాపారాలు చేస్తున్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే పాతరోజులు వస్తాయి అని అన్నారు. ఈ క్రమంలో కొంతకాలంగా మల్లారెడ్డి బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్నారని, తిరిగి తన సొంత గూడైన టీడీపీలోకి వెళ్లబోతున్నారని బలమైన సంకేతాలు వెలువడుతున్నాయంటూ సామాజిక మీడియాలో వార్తలొస్తున్నాయి. ఈ ఊహాగానాలకు బలం చేకూర్చేలా ఇటీవల ఆయన తిరుపతి పర్యటనలో జరిగిన పరిణామాలు ఉన్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా టీడీపీ నేతలు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. ఈ ఫ్లెక్సీల్లో తిరుపతి, కాళహస్తి ఎమ్మెల్యేల ఫోటోలు ఉండటం గమనార్హం. నిజానికి మల్లారెడ్డి రాజకీయ ప్రస్థానం గమనిస్తే, ఆయన 2014లో టీడీపీ తరపున మల్కాజిగిరి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత 2016లో టీఆర్ఎస్‌లో చేరి, 2018లో మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే, ఆయన తిరిగి టీడీపీలోకి వెళ్లడం ఖాయమని, తెలంగాణలో టీడీపీ పగ్గాలు చేపట్టే అవకాశం కూడా ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు గనుక నిజమైతే, అది బీఆర్ఎస్‌కు గట్టి షాక్‌గా మారవచ్చు.

## హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

● గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో అవకతవకలు ● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర విమర్శలు




హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. పరీక్షల కేంద్రాల కేటాయింపు, హాల్‌టికెట్ల జారీ, ఫలితాల ప్రకటనలో అనేక అనుమానాస్పద అంశాలు ఉన్నాయని, ఈ కారణంగానే హైకోర్టు ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు కొట్టిందని ఆయన వ్యాఖ్యానించారు. హరీష్ రావు మాట్లాడుతూ, "లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇది నీ నిరాక్ష్య పాలన ఫలితం" అని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు మరింతగా మండిపడ్డారు. "గప్పాలు కొట్టడమే తప్ప, పరీక్షలు ఎలా నిర్వహించాలో కూడా ఈ ప్రభుత్వానికి సోయి లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు. నీ నిర్లక్ష్య వైఖరితో నిరుద్యోగులు బలవుతున్నారు" అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి హరీష్ రావు నేరుగా సవాల్ విసిరారు. "ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ మోసపూరిత పాలనకు, నిర్లక్ష్యానికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు" అని డిమాండ్ చేశారు.

## సీపీ రాధాకృష్ణన్.. నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించారు



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. సాధారణ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి ఇవాళ ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ జీవితం స్ఫూర్తిదాయకని కిషన్‌రెడ్డి కొనియాడారు.

మీ జీవితం స్ఫూర్తిదాయకం..

'భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌కి హృదయ పూర్వక శు భాకాంక్షలు. సాధారణ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి.. క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి ఇవాళ ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన మీ జీవితం స్ఫూర్తిదాయకం. జార?ండ్, తెలంగాణ, పుదుచ్చేరి, మహారాష్ట్ర గవర్నర్‌గా మీరు అందించిన సేవలు గుర్తుండిపోతాయి. రాజకీయ, పరిపాలనా రంగంలో మీ నిబద్ధత, నిజాయితీకి మీరు చేసిన ప్రజాసేవకు ఈ పదవి సరైన గుర్తింపు. రాజ్యసభ చైర్మన్‌గా, ఉపరాష్ట్రపతిగా దేశ రాజ్యాంగానికి మరింత వన్నెతెచ్చేలా మీ పదవీకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో సీఎం రేవంత్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఎంపీలు మల్లు రవి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## టామ్ కామ్ నుండి జర్మనీకి 13 మంది

వారిని అభినందించిన కార్మిక మంత్రి వివేక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టామ్ కామ్ ద్వారా జర్మనీ, జపాన్ తదితర దేశాలలో టెన్త్, ఇంటర్ నిరుద్యోగ విద్యార్థులను జాబ్ లకు పంపిస్తున్నామని కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి జీ. వివేక్ వెంకట స్వామి అన్నారు. వివిధ విదేశాల్లో నెల వారీ వేతనాలు లక్షల్లో ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ఐఈఎస్ ద్వారా నర్సులు, ప్లంబర్స్, టెక్నీషియన్లను పంపిస్తున్నామని ఈ మధ్యనే వారికి టామ్ కావ్ ద్వారా విదేశీ భాషల పట్ల శిక్షణ ఇప్పించి వారికి ఒక బాట చూపించామన్నారు. మన రాష్ట్ర నిరుద్యోగులకు కు ఉద్యోగాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం అని వివేక్ వెంకట స్వామి అన్నారు. తాజాగా 13 మంది ని జర్మనీ భాష నేర్పించి ట్రైనింగ్ ఇచ్చి పంపిస్తున్నమని వివేక్ వెంకట స్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ సందర్భాల్లో నిరుద్యోగులకు విదేశాలకు పంపామన్నారు. గత 10 ఏళ్ళ లో 12 వేలు మందిని టామ్ కామ్ ద్వారా విదేశాల కు పంపామని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన క్రమంలో ఈ ఏడాది 5 వేలు, వచ్చే ఏడాది మరో పది వేల మందిని విదేశాలకు పంపించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివేక్ వెంకట స్వామి అన్నారు. సాఫ్ట్ స్కిల్స్ పెంచేలా ట్రైనింగ్ ఇస్తున్నామని, బెంజ్, బోష్ కంపెనీలు జాబ్ లు ఇస్తున్నాయన్నారు. కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మంగళవారం సెక్రటేరియట్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని, స్టూడెంట్స్, నిరుద్యోగులకు స్కిల్స్ పెంచాలని జాబ్స్ వచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఎంఎల్‌సీ మధుసూధనా చారిని పరామర్శించిన హరీష్ రావు, ఎంపీ వద్ది రాజు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే మాణిక్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు మధుసూదనాచారిని పరామర్శించారు.

## మావోయిస్ట్ సెంట్రల్ చీఫ్‌గా తెలంగాణ దళిత బిడ్డ

● 'ఆపరేషన్ కగార్' ను ధీటుగా ఎదుర్కొనేలా మావోల వ్యూహం
● నంబాల కేశవ్ రావు ఎన్ కౌంటర్‌తో అవసరమైన కొత్త నాయకత్వం
● తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేబూజీ నియామకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వచ్చే ఏడాది మార్చికల్లా మావోయిజాన్ని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో ఆపరేషన్ చేపట్టి అడవులను జల్లడపతున్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా మే 21న నారాయణపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్ నిజంగా మావోస్టులకు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. ఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజ్ చనిపోయారు. మావోయిస్టు చరిత్రలో ఒక జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం ఇదే మొదటి సారి. తాజాగా ఆయన స్థానంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేబూజీని నియమించినట్లు సెంట్రల్ కమిటీ తెలిపింది.

దళితుడికి పార్టీ పగ్గాలు..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కోరుట్లకు చెందిన దళితుడైన తిప్పిరి తిరుపతి అలియాస్ దేబూజీ తాజాగా మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, కేంద్ర సైనిక కమిషన్‌కు నాయకత్వం వహించారు. తాజాగా పార్టీ కమాండర్ మాద్వి హిడ్మా అలియాస్ సంతోష్ పిఎల్ జిఏ 1వ బెటాలియన్‌ను ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ అంతటా పార్టీ కార్యకలాపాలకు బాధ్యత వహించే దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా నియమించారు.'మొబైల్ అకాడెమిక్ పొలిటికల్ ఆర్గనైజేషన్ స్కూల్' మాజీ అధిపతి రామచంద్రారెడ్డి అలియాస్ శ్రీనివాస్‌కు దండకారణ్య జోనల్ కమిటీ బాధ్యతలు అప్పగిస్తారని మొదట భావించారు. కానీ ఆయన వయస్సు పెరగడం, ఆరోగ్య సమస్యల కారణంగా ఆయనకు ఆ బాధ్యత అప్పగించనట్లు సమాచారం. మరో తెలంగాణ నాయకుడు తక్కల్‌పల్లి వాసుదేవరావు అలియాస్ అసన్న పేరు కూడా చర్చకు వచ్చింది. కానీ చివరికి హిడ్మాకు ఆ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. సీపీఐ (మావోయిస్ట్) మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి 2019 నుంచి కనిపించకుండా పోయారు. కేంద్రం, వివిధ రాష్ట్రాల నిఘా సంస్థలు ఆయన జాడ కోసం వెతుకుతున్నాయి.


తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ వారి కార్యాలయం, గద్వాల్, జోగులాంబ గద్వాల్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్. నెం. E1/GDL/GF/Pothole/01/2025-26, తేది: 09-09-2025
క్రమ సంఖ్య : 1. పనుల సంఖ్య: 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 10-09-2028 ఉ॥ 11.00 గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 12-09-2025 మ॥ 4.00 గం॥లకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in మరియు మరింత సమాచారం కొరకు ఫోన్ నెం. 9849907791ను. సంప్రదించవచ్చును.
DIPR.RO.No.7786-PP/CL/Advt/1/2025-26 , Dt: 09-09-2025
సం/- కమీషనర్, గద్వాల్ మునిసిపాలిటీ

సూర్య
హైదరాబాద్
బుధవారం
10 సెప్టెంబర్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# అమెరికా ఆయుధాలు!

నేపాల్‌లో ఇటీవల జరిగిన సంఘటనలు కేవలం ఒక దేశానికి సంబంధించిన అంతర్గత రాజకీయ పరిణామాలు కాదు. అవి ప్రపంచ రాజకీయాల్లో, ముఖ్యంగా డిజిటల్ యుగంలో అమెరికా ప్రభావం ఎలా పని చేస్తుందో చూపించే ఒక స్పష్టమైన ఉదాహరణ. నేపాల్ ప్రభుత్వం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్, ట్విట్టర్, లింక్డిన్ వంటి ప్రధాన సామాజిక మాధ్యమ వేదికలను ఒక్కసారిగా నిషేధించింది. ఈ నిర్ణయం వెనుక ఉన్న అధికారిక కారణం బీ ఆ యాప్‌లు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయకపోవడం, అలాగే తప్పుడు అకౌంట్లు, ద్వేషపూరిత ప్రసంగాలు, నకిలీ వార్తలు, మోసాలు పెరగడం. కానీ ఈ చర్య జెన్–జెడ్ తరానికి భరించలేనంత కోపాన్ని తెప్పించింది . జెన్ జెడ్ తరానికి చెందిన యువతకు సోషల్ మీడియా కేవలం వినోద సాధనం కాదు, అది వారి దైనందిన జీవితం, స్నేహ సంబంధాలు, విద్య, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ చర్చలన్నింటికీ కేంద్రబిందువు. నిషేధం అమలులోకి రాగానే వేలాదిగా యువత వీధుల్లోకి దిగి నిరసనలు ప్రారంభించారు. "సోషల్ మీడియా ఆపకండి, అవినీతి ఆపండి" వంటి నినాదాలతో జాతీయ జెండాలు పట్టుకుని పార్లమెంట్ భవనం వైపు కదిలారు. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, కన్నీటి గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ క్యానన్లతో వారిని అడ్డుకున్నారు. ఘర్షణల్లో 20 మందికి దగ్గరగా ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు. ఈ సంఘటన ఒక కీలకమైన వాస్తవాన్ని స్పష్టంగా చూపించింది బీ ఈ ప్రధాన యాప్‌లలో చాలా వరకు అమెరికన్ కంపెనీలవే. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ం ఇవన్నీ మెటా కంపెనీకి చెందినవిబీ యూట్యూబ్ గూగుల్ (అల్ఫాబెట్) సొత్తుబీ ట్విట్టర్ అమెరికాలోనే కేంద్రంగా పనిచేస్తుందిబీ లింక్డిన్ మైక్రోసాఫ్ట్‌కి చెందినది. అంటే, నేపాల్ యువత ఆధారపడిన డిజిటల్ మాధ్యమాలు, సమాచార మార్గాలు, కమ్యూనికేషన్ పద్ధతులు అన్నీ అమెరికన్ టెక్నాలజీ ఆధిపత్యం కింద ఉన్నాయి. ఇది అమెరికా సాఫ్ట్ పవర్ యొక్క ప్రత్యక్ష రూపం. సాఫ్ట్ పవర్ అనేది సైనిక లేదా ఆర్థిక బలంతో కాకుండా, సంస్కృతి, మీడియా, సాంకేతికత, విలువలు, జీవనశైలి ద్వారా ప్రభావం చూపే శక్తి. అమెరికా ఈ విషయంలో ప్రపంచంలో అగ్రగామి. హాలీవుడ్ సినిమాలు, పాప్ సంగీతం, ఫాస్ట్ ఫుడ్, ఫ్యాషన్ బ్రాండ్స్‌తో పాటు ఇప్పుడు సోషల్ మీడియా వేదికలు కూడా అమెరికా సాఫ్ట్ పవర్‌కు ప్రధాన ఆయుధాలుగా మారాయి. సోషల్ మీడియా వేదికలు కేవలం సమాచార మార్పిడి సాధనాలు కావు. వాటి ఆల్గోరిథంలు ఏ వార్తలు మన ముందుకు రావాలి, ఏ చర్చలు ట్రెండ్ అవ్వాలి, ఏ అభిప్రాయాలు ఎక్కువ ప్రాధాన్యం పొందాలి అన్నది నిర్ధారిస్తాయి. ఇది మెల్లగా ప్రజల ఆలోచనలపై, సమాజపు దిశపై, రాజకీయ అభిరుచులపై ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావం ప్రత్యేకంగా యువతపై ఎక్కువగా పనిచేస్తుంది. నేపాల్‌లో జరిగినది ఒక పెద్ద హెచ్చరిక. ఒక దేశం ఈ వేదికలను అడ్డుకుంటే, ఆ వేదికలతో మానసికంగా, సామాజికంగా అనుబంధం ఏర్పరచుకున్న యువత తక్షణమే ప్రతిస్పందిస్తుంది. ఎందుకంటే, వారి సమాచారం పొందే మార్గం, స్నేహితులతో కమ్యూనికేషన్, వినోదం ం అన్నీ ఒక్కసారిగా కత్తిరించబడతాయి. ఇది కేవలం టెక్నాలజీ సమస్య కాదుబీ ఇది వారి జీవిత శైలిని, వ్యక్తిత్వాన్ని నేరుగా ప్రభావితం చేసే అంశం. భారతదేశానికి ఈ సంఘటన ఒక స్పష్టమైన హెచ్చరిక. మన దేశంలో కూడా యువతలో ఎక్కువ శాతం అమెరికన్ యాప్‌లను వాడుతున్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో ఈ వేదికలను నిషేధించాల్సి వస్తే లేదా వాటిపై తీవ్రమైన నియంత్రణలు పెట్టాల్సి వస్తే, భారతదేశం కూడా నేపాల్ లాంటి పెద్ద ఎత్తున యువజన ఉద్యమాన్ని ఎదుర్కోవలసి రావచ్చు. అందువల్ల, భారత్ ముందుగానే వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలి. మొదటిగా, స్వదేశీ సోషల్ మీడియా వేదికలను అభివృద్ధి చేయడం అత్యవసరం. ఇవి గ్లోబల్ స్థాయిలో పోటీ చేయగలిగేలా టెక్నాలజీ, యూజర్ అనుభవం, భద్రతా ప్రమాణాలను పెంపొందించాలి. రెండవది, డేటా సార్వభౌమాధికారాన్ని కాపాడే చట్టాలు రూపొందించాలి. భారత పౌరుల డేటా దేశం బయటకు వెళ్లకుండా, దేశంలోనే నిల్వ చేయడం తప్పనిసరి చేయాలి. మూడవది, యువతలో డిజిటల్ అవగాహన పెంచాలి. ఏ వేదికలో ఏ కంటెంట్ ఎందుకు వస్తుంది, దాని వెనుక ఎలాంటి ప్రయోజనాలు దాగి ఉంటాయి, అది మన ఆలోచనలపై ఎలా ప్రభావం చూపుతుంది అన్న విషయాలను వారికి అర్థం చేయాలి. నాలుగవది, ప్రభుత్వం, మీడియా, విద్యా వ్యవస్థ కలిసి జాతీయ కథనాలను బలోపేతం చేయాలి, తద్వారా బాహ్య ప్రభావాల కింద మన సమాజం తేలిపోకుండా ఉంటుంది. అమెరికన్ యాప్‌లకు యువత ఇస్తున్న మద్దతు ప్రపంచ వ్యాప్తంగా అమెరికా సాఫ్ట్ పవర్‌ను బలపరుస్తోంది. ఇది కేవలం అమెరికా బ్రాండ్ల వృద్ధి మాత్రమే కాదు, వారి విలువలు, సంస్కృతి, రాజకీయ సిద్ధాంతాల వ్యాప్తి కూడా. కాబట్టి భారత్ ఈ ప్రభావాన్ని తగ్గించకపోతే, భవిష్యత్తులో మన రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక స్వాతంత్ర్యం సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. అమెరికా సాఫ్ట్ పవర్ కేవలం తన దేశ పరిమితి లోపల మాత్రమే పనిచేయదు. ప్రపంచ యువతపై ఇది ఒక దృఢమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్, ట్విట్టర్ వంటి వేదికల ద్వారా వారు ప్రపంచ వ్యాప్తంగా కంటే ఎక్కువ మంది యువతతో నేరుగా సంప్రదింపులు, విషయాలను పంచుకుంటారు. ఈ వేదికలు కేవలం కమ్యూనికేషన్ సాధనాలు కాదుబీ వీటిలోని ఆల్గోరిథంలు ఏ వార్తలు, ఏ వీడియోలు, ఏ చర్చలు ప్రధానంగా బయటకు వస్తాయో నిర్ణయిస్తాయి. ఇది యువతలో ఆలోచనా విధానాలను, అభిరుచులను, విలువలను మారుస్తుంది. చిన్న చిన్న నినాదాలు, వినోదపు ట్రెండ్స్, మీమ్స్ కూడా ప్రజల మనసులు, ఆలోచనలు, రాజకీయ దృక్కోణాలను ప్రభావితంచేస్తాయి. ఇప్పుడు సమస్య ఏమిటంటే, ఈ ప్రభావాన్ని చాలా దేశాలు, ముఖ్యంగా యువత, సరిగ్గా గుర్తించట్లేదు. ప్రతి దేశం తన యువతకు సంబంధించిన డిజిటల్ పరిసరాలను పూర్వదర్శితంగా పరిశీలించకపోతే, అది సులభంగా విదేశీ ఆలోచనల, విలువల, నిబంధనల చేతిలోకి వెళ్తుంది. ఇటువంటి ప్రభావం క్రమంగా దేశీయ రాజకీయ, సాంస్కృతిక, సామాజిక వ్యవస్థలను కూడా మార్చే శక్తి కలిగి ఉంటుంది. ప్రపంచ దేశాలు ఇప్పుడు ఈ పరిస్థితిని గమనించి, సాఫ్ట్ పవర్ పరికరాలపై ఒక అవగాహన కలిగి ఉండాలి. యువత డిజిటల్ యాప్‌లలో ఎంతమేరా ప్రభావం పొందుతుందో, ఎవరు, ఎందుకు ప్రభావం చూపుతున్నారు అన్నది గుర్తించాలి. స్వదేశీ వేదికలను అభివృద్ధి చేయడం, డిజిటల్ లిటరసీ పెంపొందించడం, గోప్యతా చట్టాలను బలపరచడం వంటి చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అమెరికా వంటి దేశాలు యువత ఆలోచనలపై ప్రభావం చూపుతున్న సాఫ్ట్ పవర్ కేవలం సాంకేతిక సమస్యగా మాత్రమే కాక, ప్రపంచ భవిష్యత్తు, సంస్కృతి, రాజకీయ స్వతంత్రతలకు సవాలు అని ప్రతి దేశం అర్థం చేసుకోవాలి. అమెరికా యువతను ప్రభావితం చేసే డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచాన్ని మెల్లగా ఆక్రమిస్తోంది. ప్రపంచ దేశాలు, యువత, తల్లిదండ్రులు, విద్యా సంస్థలు ఈ నిజాన్ని గుర్తించి, ముందే అవగాహన, రక్షణ, ప్రత్యామ్నాయ చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఇప్పుడు అత్యవసరం. డిజిటల్ యుగంలో యువతపై ప్రభావం చూపడం కేవలం వ్యక్తిగత అభిరుచులను మార్చడం మాత్రమే కాదుబీ అది దేశాల ఆలోచనా శక్తి, సమాజపు ధోరణులు, సాంస్కృతిక విలువలు, రాజకీయ స్థిరత్వాన్ని సైతం ప్రభావితం చేసే శక్తివంతమైన ఆయుధంగా మారింది. అమెరికా వంటి దేశాలు సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా యువత మనసులు, ఆలోచనలు, అభిరుచులు పై ప్రభావాన్ని నేరుగా సాధిస్తున్నాయి. చిన్న చిన్న మీమ్స్, వీడియోలు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్, ట్రెండింగ్ ట్వీట్స్, యూట్యూబ్ రికమెండేషన్లు ం ఇవన్నీ ఆల్గోరిథమ్స్ ద్వారా నియంత్రింపబడి, యువతలో అభిప్రాయాలను, ఆలోచనను, సంస్కృతిని మెల్లగా మార్చే విధంగా రూపొందించబడ్డాయి. ఈ ప్రభావం అత్యంత సున్నితమైనది. యువత దాని ద్వారా ప్రపంచంలో ఏ అంశాలు ప్రాధాన్యం పొందాలో, ఏ విషయాల్లో ఆవేశం కలిగించాలో, ఏ దిశలో ఆలోచించాలో నేర్చుకుంటుంది. ఇది ఒక దేశ రాజకీయ, సాంస్కృతిక, సామాజిక వ్యవస్థపై తారుమార ప్రభావం చూపే సాధనంగా మారుతుంది. కాబట్టి, అమెరికా సాఫ్ట్ పవర్ కేవలం వినోదం, సమాచార మార్పిడి లేదా టెక్నాలజీ వినియోగం మాత్రమే కాదుబీ అది భవిష్యత్తు నాయకత్వం, దేశీయ విధానాలు, సమాజపు ఆలోచనపరమైన స్వాతంత్ర్యతకు నేరుగా ప్రభావితం చేసే ఒక శక్తివంతమైన ఆయుధం. ప్రపంచ దేశాలు ఈ సత్యాన్ని ఇప్పుడు గ్రహించాలి. యువత ఏ వేదికలను ఎక్కువగా వాడుతున్నారు, ఆ వేదికలలో ఏ కంటెంట్ ట్రెండ్ అవుతోంది, ఆ కంటెంట్ ఎవరు, ఏ ఉద్దేశంతో రూపొందిస్తున్నారు బీఅన్నీ ఒక జాగ్రత్తగా విశ్లేషించాల్సిన అంశాలు. స్వదేశీ వేదికలను అభివృద్ధి చేయడం, భద్రతా ప్రమాణాలతో యువతను అనుసంధానించడం, డిజిటల్ అవగాహన పెంపొందించడం, గోప్యతా చట్టాలను బలపరచడం బీ ఇవన్నీ ప్రతి దేశం తీసుకోవలసిన వ్యూహాత్మక చర్యలు. భారతదేశం ఈ చర్యలు ముందుగానే ప్రారంభించకపోతే, యువత మీద ఈ ప్రభావం క్రమంగా దేశీయ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక అస్థిరత, సమాజంలోని అభిప్రాయాల మార్పు వంటి సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, ప్రతి దేశం, ప్రతీ తరం, ప్రతి తల్లిదండ్రి, విద్యాసంస్థ, మీడియా, పాలకులు కలిసి జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా, దీర్ఘకాలిక దృష్టితో ముందుకు రావాలి. అమెరికన్ టెక్నాలజీ ఆధిపత్యాన్ని పూర్తిగా తుడిచివేయడం సాధ్యం కాకపోవచ్చు, కానీ దాని ప్రభావాన్ని తగ్గించడం మాత్రం సాధ్యం. లేకపోతే, మన సమాజపు ఆలోచనా స్వాతంత్ర్యం, రాజకీయ స్థిరత్వం, సాంస్కృతిక వైవిధ్యం బీఇవన్నీ బాహ్య ప్రభావాల కిందకి వెళ్లే ప్రమాదం ఉంది. నేపాల్ అనుభవం మనకు ఒక బలమైన హెచ్చరిక బీఇది పట్టించుకోకుండా వదిలేస్తే రేపు భారతదేశం కూడా అదే మార్గంలో నడవాల్సి రావచ్చు

# సూపర్ సిక్స్ సూపర్ హిట్‌కు బాట



వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

■ ప్రజల్లో ఒక నమ్మకం చంద్రన్న మాటే భరోసా ■ ఒకే మాట ఒకే బాటగా కొనసాగుతూ సిఎం, డిప్యూటీలు ■ అనంత సభతో నవ్యాంధ్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు ■ 15 నెలల పాలనలో సాధించిన విజయాలను ప్రజల ముందుంచనున్న కూటమి ■ ప్రజలు కీలెరిగి వాతపెట్టి మరీ11 సీట్లు ఇచ్చినా మారని విపక్షం తీరు

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరు వినగానే ప్రజల్లో ఒక నమ్మకం, భరోసా కలుగుతుంది. సూపర్ సిక్స్ తో సూపర్ హిట్ చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిన శక్తి ఆయనిది. గత అయిదేళ్ళవైసీపీ ఆర్థిక విధ్వంసంతో కుదేలైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో రాష్ట్ర ప్రజలకు అందించిన పరిపాలన దక్షుడు నారా చంద్రబాబు నాయుడు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకే మాట ఒకే బాటగా కొనసాగుతూ ప్రజలకు మేలు చేసేలా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ సాధించారు.

దీపం పథకం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు పొగడకుండా ఉండలేకపోతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల పెన్షన్ ఇచ్చేందుకు ఏదో ఒక పేద కుటుంబాన్ని ఎంచుకోవడం, ప్రజల నడుమే తిరగడం, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజల్లో మరో ఇరవై ఏళ్ళు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలనే కోరిక పెరిగిపోయింది.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ద్వారా నవ్యాంధ్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు కాబోతున్నది. అనంతపురం వేదికగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టం కానుంది.

ఈ సభ ద్వారా కూటమి ప్రభుత్వం తమ 15 నెలల పాలనలో సాధించిన విజయాలను ప్రజల ముందుంచనుంది. సాధారణంగా ఎన్నికల ముందు పార్టీలు తమ హామీల గురించి చెప్తాయి. కానీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ పాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పడం అరుదు. అలాంటి అరుదైన అవకాశం ఈ సభ ద్వారా



ప్రజలకు దక్కనుంది.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా అనేక సవాళ్ళను ఎదుర్కొంది. అప్పుల భారం, గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సంక్షేమ పథకాల అమలులో కొన్ని అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న పరిపాలన అనుభవంతో వాటిని అధిగమించగలిగారు. ఆయన మొక్కవోని పట్టుదల అంకిత భావం, ఇచ్చిన మాటకు కట్టు బడి ఉండే తత్వం వల్లే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయనే చెప్పాలి, సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత నిచ్చి సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీసుకువెళ్ళగలిగారు. గత అయిదేళ్ళవైసీపీ పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై నమ్మకం పెరిగింది.

వైసీపీ పాలనలో అయిదేళ్ళలో రూ 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమ పథకాలకు వెచ్చించా మని గొప్పలు చెప్పుకోవడం మినహా ఆచరణలో శూన్యం. అందుకే ప్రజలు కీలెరిగి వాతపెట్టినట్టుగా11 సీట్లతో ప్రతిపక్ష హోదా కూడ లేకుండా చేశారు.

చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసి చూపింది. కేవలం 15 నెలల్లో ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి రూ లక్ష కోట్లకు పైగా వ్యయం చేసిదంటే రాష్ట్ర ప్రగతి పట్ల కూటమి సర్కార్ కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. సుపరిపాలన పెట్టుబడులకు భరోసా అనే నినాదం ఎన్నో సత్ఫలితాలను సాధించింది. మళ్ళీ నవ్యాంధ్రకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందంటే అది చంద్ర బాబు నాయుడు వల్లే సాధ్యమైంది.

అనంతపురం సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు. ఇది రాష్ట్ర పునరుద్ధరణకు అభివృద్ధికి, సుపరిపాలనకు సంకేతంగా నిలవనుంది. సాధారణంగా కూటమి ప్రభుత్వంలోని పార్టీల మధ్య సమన్వయం లోపించవచ్చని చాలామంది భావిస్తారు. కానీ ఈ అనంతపురం సభ ద్వారా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏకత్రాటిపై ఉన్నాయని చాటి చెప్పబోతున్నారు.

రాష్ట్రాభివృద్ధి పట్ల తన చిత్తశుద్ధి, నిబద్ధతను చాటుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల ప్రశంసలకు ఈ బహిరంగ సభ వేదిక కానుంది.

కలిసి వచ్చాం.. కలిసి గెలిచాం.. కలిసి పని చేస్తాం.. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం అనే రీతిలో ఓ బలమైన సంకేతానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ వేదిక సూచికగా నిలవనుంది.

# ట్రంప్ లంచాల మయం!

తేజస్వి
హైదరాబాద్

■ ఉగ్రవాద దేశం" పాకిస్తాన్ ఇప్పుడు "విశ్వసనీయ దేశమైంది ■ నిన్నటి వరకు చైనా వ్యూహానికి వ్యతిరేకంగా భారత్ ని పరిగణించిన అమెరికా ■ పాకిస్తాన్లో ప్రస్తుతం ట్రంప్ 21 బిలియన్ల డాలర్ల క్రిప్టో పెట్టుబడులు ■ వ్యాపారాల వ్యక్తిగత లాభాలు, విదేశీ విధాన నిర్ణయాలను ప్రభావితం చేస్తున్న ట్రంప్ కుటుంబం ■ నేరుగా ఒప్పందంలో పాల్గొన్న పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్

2025 జనవరిలో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా వచ్చినప్పటి నుండి , దక్షిణాసియాలో అమెరికా విధానం గణనీయంగా మారింది. అంతకు ముందు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్ పాకిస్తాన్ను "విశ్వస నీయ దేశం కాదు, ఉగ్రవాద దేశం" అని చెప్పేవారు. కానీ ఇప్పుడు పాకిస్తాన్ పట్ల సానుకూలంగా మారడం గమనార్హం. అదే సమయంలో, భారత్తో సంబంధాలు కొంత ప్రతికూలంగా మారుతూ ఉన్నాయి. ఇది పూర్వపు అమెరికా–భారత వ్యూహానికి భిన్నంగా ఉంది, ఎందుకంటే గత దశాబ్దాలుగా అమెరికా భారత్ను చైనా వ్యూహానికి వ్యతిరేకంగా ప్రధాన భాగస్వామిగా పరిగణించేదిఈ విధాన మార్పులో అత్యంత గమనార్హమైన అంశం ట్రంప్ కుటుంబ వ్యాపారాలతో గణనీయంగా అనుబంధం కలిగి ఉండటమే. 2024లో స్థాపించబడిన వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ (డబ్ల్యు ఎల్ ఎఫ్ ) సాధారణ ఫిన్టెక్ స్టార్టప్ కాదు. ఈ కంపెనీలో 60% వాటా డొనాల్డ్ ట్రంప్ కుమారులు, ఎరిక్ ట్రంప్ మరియు డొనాల్డ్ ట్రంప్ జూనియర్, అలాగే ఆయన కుమార్తె భర్త జారెడ్ కుష్నర్ యజమాన్యంలో ఉంది. ట్రంప్ "చీఫ్ క్రిప్టో అడ్వొకేట్"గా ఉన్నారు. ట్రంప్ కుటుంబ వ్యాపారాల వ్యక్తిగత లాభాలు, విదేశీ విధాన నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది.

పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి కఠినమైన సమయంలో, దేశం క్రిప్టో కరెన్సీపై పెద్ద కృషి ప్రారంభించింది. ఇటీవలే, పాకిస్తాన్ స్టేట్ బ్యాంక్ (ఎస్ బి పై ) డిజిటల్ కరెన్సీలను అధికారికంగా చట్టబద్ధం చేసేందుకు సిద్ధమని ప్రకటించింది. అలాగే, వర్చువల్ అసెట్స్, అంటే క్రిప్టో వంటి ఆస్తులను కూడా చట్టబద్ధం చేయడానికి సూచన ఇచ్చింది. ఎస్ బి పై కేంద్ర బ్యాంక్ ఆధారిత డిజిటల్ కరెన్సీ (సిబిడిసి ) ప్రారంభించాలని కూడా ప్రణాళిక ప్రకటించింది.

ఎస్ బి పై డిప్యూటీ గవర్నర్ ఇనయత్ హుస్సైన్ సేనేట్ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో, క్రిప్టోను చట్ట విరుద్ధం అని తెలిపే పూర్వపు సలహా ఇప్పుడు రద్దు చేయబడుతుంది అని తెలిపారు. దీని వల్ల పాకిస్తాన్లో క్రిప్టో ఆస్తుల కొనుగో లు, విక్రయం చట్టబద్ధంగా జరగడానికి అవకాశం ఏర్పడుతుంది. గతంలో, 2025 మేలో, ఎస్ బి పై మరియు ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ క్రిప్టోను చట్ట విరుద్ధం అని ప్రకటించి, దేశంలో నిషేధించాయి. విశ్లేషకుల ప్రకారం, ఎస్ బి పి యొక్క స్థానం స్థిరంగా ఉందని పేర్కొనబడింది. హబీబుల్లా ఖాన్, డిజిటల్ ఆర్థిక రంగంలో నిపుణుడు"ఎస్ బి పై 2018లో చెప్పేది, దేశంలోని ఆర్థిక సంస్థలు చట్టబ ద్ధమైన ఫ్రేమ్వర్క్ లేకపోవడం వల్ల క్రిప్టోను ఉపయోగించలేవని మాత్రమే. ఇది చట్ట విరుద్ధం అని చెప్పలేదు",అని స్పష్టత ఇచ్చారు. ఎస్ బి పి ప్రస్తుతం చట్టబద్ధమైన డిజిటల్ పాకిస్థాన్ రూపీపై పనిచేస్తోంది. ఈ డిజిటల్ రూపీ ఎస్ బి పి ద్వారా మాత్రమే విడుదల చేయబడుతుంది మరియు క్రిప్టో సంబంధిత లావాదేవీల కోసం ఉపయోగపడుతుంది. సీనెట్ కమిటీ నివేదిక ప్రకారం, పాకిస్తాన్లో ప్రస్తుతం సుమారు 21 బిలియన్ల డాలర్ల క్రిప్టో పెట్టుబడులు ఉన్నాయి. డిజిటల్ రూపీ ద్వారా, క్రిప్టో మార్కెట్లో నీల మాక్ లావాదేవీలు తగ్గించబడతాయి, లావాదేవీలు సురక్షితంగా, పారదర్శకంగా ఉండటానికి సహాయం చేస్తుంది. టికే పెట్టుబడిదారులు క్రిప్టోలో పెట్టుబడులు పెడుతున్నారు, కానీ అవి అసలు చట్టబద్ధం కానివి. చట్టబద్ధంగా అనుమతిస్తే, లావాదేవీలు ట్రేస్ చేయడానికి, పారదర్శకత కల్పించడానికి, రంగాన్ని అధికారికంగా నిర్మించడానికి సహాయం జరుగుతుంది.

పాకిస్తాన్ లో 'వర్చువల్ అసెట్ బిల్ 2025' రూపొందించబడుతోంది, ఇది పాకిస్తాన్లో డిజిటల్ ఆస్తుల లావాదేవీలను నియంత్రిస్తుంది. ఈ బిల్లో పాకిస్తాన్ వర్చువల్ అసెట్ రెగ్యులారిటి అథారిటీ ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ క్రిప్టో ఎక్స్చేంజ్లు, వెంచర్ ప్రొవైడర్లు, లైసెన్సింగ్, మానిటరింగ్ వంటి నియంత్రణ బాధ్యతలు కలిగి ఉంటుంది. వర్చువల్ ఆస్తులను దేశంలో ట్రాన్స్ఫర్ చేయవచ్చా, కానీ సాధారణ వస్తువులు, సేవలు కొనుగోలు చేయడానికి లేదా పెట్టుబడులకు ఉపయోగించరాదు. ఇది సాంకేతికతను ప్రోత్సహించడం, కానీ రిస్కు తగ్గించడం కోసం తీసుకున్న పరిమిత విధానం. బోర్డు సభ్యులలో ఎస్ బి పై , సెక్యూరిటీస్ %డ% ఎక్స్చేంజ్ కమిషన్, ఫెడరల్ బోర్డ్ ఆఫ్ రివెన్యూ, ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ అథారిటీ, ఫైనాన్స్, లా, ఐటి మంత్రిత్వ శాఖల ఉన్నతాధికా రులు ఉంటారు. సీనేట్ ఫైనాన్స్ కమిటీ పార్లమెంట్ ప్రతినిధులను కూడా బోర్డులో చేర్చాలని సూచించింది. అధికారం పొందిన వ్యక్తులకు కనీసం ఐదు సంవత్సరాల అనుభవం ఉండాలని, వయస్సు 55 సంవత్సరాలకు మించకూడదని సిఫార్సు చేశారు. అదనపు భద్రతలలో, డేటా ప్రైవసీ, అంతర్గత వ్యాపార ప్రయోజనాలు నివారించడం ఉంటాయి.

పాకిస్తాన్ క్రిప్టో రంగంలో సృష్టించిన ప్రత్యేక స్థానం ఉంది. 2025 నాటికి ప్రపంచంలో క్రిప్టో వినియోగంలో 3వ స్థానంలో ఉంది, 40 మిలియన్ల కంటే ఎక్కువ క్రిప్టోవాలెట్లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అద నపు విద్యుత్ అందుబాటులో ఉంది, ఇది క్రిప్టో మైనింగ్ను సులభతరం చేస్తుంది. కేవలం చట్టబద్ధమైన మార్గదర్శకం కావాలి. వర్చువల్ అసెట్ ఆర్డినెన్స్ 2025, 8 జూలై 2025న అమల్లోకి వచ్చింది. పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంలో ఉండగా, ఐ ఎం ఎఫ్ సహకారం మీద ఆధారపడి ఉంది. క్రిప్టోలో పెట్టుబడులు చేయడం ద్వారా దేశం కొత్త అవకాశం కోసం చూస్తోంది. 2025 ఫిబ్రవరిలో, పాకిస్తాన్ ప్రభుత్వం క్రిప్టో కౌన్సిల్ ఏర్పాటు చేసింది. 2025 మేలో, ఈ కౌన్సిల్ పాకిస్తాన్ డ్జితల్ అసెట్ అథారిటీగా విస్తరించబడింది, ఇది డిజిటల్ ఆస్తులను, క్రిప్టోను నియంత్రించడానికి బాధ్యత వహిస్తుంది. ఏప్రిల్లో, పాకిస్తాన్ వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్తో భాగస్వామ్యం చేసుకుంది.

ఈ సంస్థ పాకిస్తాన్లో డిజిటల్ ఫైనాన్స్ విభాగాన్ని అభివృద్ధి చేయడానికి, స్టేబుల్కాయిన్లు, బ్లాక్చెన్ రంగాలను ప్రోత్సహించడానికి పని చేస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ కూడా నేరుగా ఈ ఒప్పందంలో



పాల్గొన్నారు. దీని వల్ల పాకిస్తాన్ క్రిప్టో రంగంలో ముందుంటూ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలుగుతుంది. డాన్ పత్రిక, ఈ ఒప్పందం "పాకిస్తాన్ను డిజిటల్ ఫైనాన్స్ విప్లవంలో ప్రపంచ నాయకుడిగా నిలిపే పెద్ద అడుగు" అని పేర్కొంది. ట్రంప్ పాలనలో పాకిస్తాన్ పరిస్థితిని పూర్తిగా బాగా ఉపయోగించుకుంది. ట్రంప్ అధ్యక్షతలో డబ్ల్యు ఎల్ ఎఫ్ వంటి అమెరికా క్రిప్టో సంస్థలు పాకిస్తాన్ సైనిక, ప్రభుత్వ అధికారులతో నేరుగా ఒప్పందాలు కుదరించడం, పాకిస్తాన్ క్రిప్టో రంగంలో వేగవంతమైన అభివృద్ధికి దారి తీసింది. బ్లాక్చెన్, స్టేబుల్కాయిన్, డీసెంట్రలైజ్డ్ ఫైనాన్స్ (డెఫి) వంటి డిజిటల్ ఆర్థిక రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడం ప్రారంభించి, పాకిస్తాన్ ఈ రంగంలో దక్షిణాసియాలో ముందంజలో నిలిచింది. ట్రంప్ పాలనలో క్రిప్టోలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాకిస్తాన్ వ్యూహాత్మక స్థానాన్ని మరింత బలపరిచేలా మారింది.

ఈ సంస్థ ద్వారా పాకిస్తాన్ క్రిప్టో పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా, అమెరికా పెట్టుబడిదారులు పాకిస్తాన్లో కొత్త ఆర్థిక అవకాశాలను చూడగలిగారు. ట్రంప్ స్వయంగా ఈ పెట్టుబడులను ప్రోత్సహించడం, పెట్టుబడిదారులకు పాకిస్తాన్లో పెట్టుబడి చేయడం లాభదాయకమని చూపించింది. పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఈ అవకాశాలను పూర్తిగా ఉపయో గించుకుంది. దేశంలోని డిజిటల్ ఆర్థిక వ్యవస్థను వేగంగా విస్తరించడం, క్రిప్టో రంగంలో ఆధిపత్యాన్ని సాధించడం, పెట్టుబడిదారులను ఆకర్షించడం బీఇవన్నీ పాకిస్తాన్ విజయానికి దోహదపడ్డాయి. బ్లాక్చెన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల ద్వారా, పాకిస్తాన్ తన డిజిటల్ కరెన్సీ లీడర్గా స్థానం సంపాదించడా నికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు అందించగలిగింది. అంతేకాక, ఈ విధానం పాకిస్తాన్–అమెరికా సంబంధాలను మరింత బలపరిచింది. ట్రంప్ పాలనలో పాకిస్తాన్కు సెక్యూరిటీ సహాయం, ఎఫ్ –16 యుద్ధ విమానాల పరిశీలన నిధులు, క్రిప్టో పెట్టుబడులకు ప్రోత్సాహం వంటి చర్యలు పాకిస్తాన్ వ్యూహాత్మక లాభాలను పెంచాయి. ఫలితంగా, పాకిస్తాన్ అమెరికా వ్యూహంలో ఒక కీలక భాగస్వామిగా మారింది. ఈ విధమైన మద్దతు పాకిస్తాన్కు కేవలం ఆర్థిక లాభం మాత్రమే కాక, భౌగోళిక, వ్యూహాత్మక బలాన్ని కూడా అందించింది.

ఇలా, పాకిస్తాన్ క్రిప్టో రంగంలో తన స్థానాన్ని దక్షిణాసియాలో ముందంజలో ఉంచడమే కాక, ప్రపంచ క్రిప్టో మార్కెట్లో గుర్తింపు పొందడానికి కూడా సహాయపడింది. ప్రపంచ ఆర్థిక, డిజిటల్ రంగాలలో పాకిస్తాన్ పేరు వెలుగొందటం, పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచడం, ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని కలిగించడం వంటి ఫలితాలను ఇచ్చింది. మరియు, ట్రంప్ పాలనలో వ్యక్తిగత వ్యాపార లక్ష్యాలు విదేశీ విధానంపై కూడా ప్రభావం చూపినట్లు కనిపిస్తుంది. ట్రంప్ కుటుంబ వ్యాపారాలను లాభపడే విధంగా ముందుకు నడిపించడమే కాక, పాకిస్తాన్ క్రిప్టో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యూహాత్మక సంబంధాలను కూడా ప్రభావితం చేసింది. దీని వల్ల, పాకిస్తాన్ దక్షిణాసియాలోనే కాక, గ్లోబల్ క్రిప్టో మార్కెట్లో కూడా ముందంజలో నిలవగలిగింది.

ఫలితంగా, ట్రంప్ పాలనలో పాకిస్తాన్ క్రిప్టో రంగంలో విజయం సాధించింది, అమెరికా పెట్టుబడిదారులకు అనుకూల పరిస్థితులను సృష్టించింది, మరియు అమెరికా–పాకిస్తాన్ సంబంధాలను మరింత బలపరిచింది. ఈ ఘట్టం భవిష్యత్తులో భారతదేశం, చైనా, ఇతర దేశాలకు ఒక స్పష్టమైన పాఠంగా నిలుస్తుంది. దేశాలు డిజిటల్ ఆర్థిక రంగంలో దశలవారీగా, వ్యూహాత్మకంగా, పెట్టుబడులను ఆకర్షించే విధంగా ముందడుగు వేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుంది.

భారతదేశం ఇంకా క్రిప్టో రంగంలో పాకిస్తాన్ మాదిరిగా వేగంగా ఎదగలేదు. పాకిస్తాన్లో క్రిప్టో పెట్టుబడులు చట్టబద్ధంగా, ప్రభుత్వం మరియు సైనిక మద్దతుతో వేగంగా విస్తరించబడ్డాయి. డబ్ల్యు ఎల్ ఎఫ్ వంటి ట్రంప్ కుటుంబం ఆధారిత క్రిప్టో కంపెనీలు పాకిస్తాన్ పెట్టుబడిదారులకు ప్రత్యేక ప్రోత్సాహం ఇచ్చిన నేపథ్యంలో, దేశంలోని డిజిటల్ ఆర్థిక వ్యవస్థలు, బ్లాక్చెన్, డెఫి రంగాలు వేగంగా విస్తరించాయి. భారతదేశంలో ఇంకా కఠినమైన పన్నులు, నియంత్రణలు, మరియు చట్టసరిహద్దుల లోపం కారణంగా పెట్టుబడిదారులు భయంతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రిప్టోను పూర్తిగా చట్టబద్ధం చేయకపోవడం, డిజిటల్ రూపి ను పరిమిత విధంగా ప్రవేశపెట్టడం, మరియు వ్యక్తిగత పెట్టుబడిదారులపై అధిక పన్నులు విధించడం వంటి పరిస్థితులు భారత క్రిప్టో మార్కెట్ ఎదుగుదలకు అడ్డంకులుగా మారుతున్నాయి.

ట్రంప్ పాలనలో పాకిస్తాన్ డబ్ల్యు ఎల్ ఎఫ్ తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, ట్రంప్ కుటుంబ కంపెనీకి గణనీయమైన లాభాలు రావడం ప్రారంభమయ్యా యి. ఈ భాగస్వామ్యం తర్వాత, డబ్ల్యు ఎల్ ఎఫ్ పెట్టుబడుల ద్వారా సుమారు %వి%150 మిలియన్ల నుండి %వి%200 మిలియన్లకు పైగా ఆదాయం సాధించింది. ట్రంప్ ప్రత్యక్షంగా తన క్రిప్టో కంపెనీకి మద్దతు ఇచ్చినందున, పెట్టుబడిదారులు పాకిస్తాన్లో ఆర్థిక అవకాశాలను పొందగలుగుతారని స్పష్టంగా చూపించారు. ఫలితంగా, పాకిస్తాన్ దేశంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను వేగంగా విస్తరించడానికి, బ్లాక్చెన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల్లో ముందంజలో నిలబడటానికి ఉపయోగపడింది.

పాకిస్తాన్ ప్రభుత్వం ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, బ్లాక్చెన్, డిజిటల్ కరెన్సీ, డిజిటల్ ఆస్తుల టోకనైజేషన్,అలాగే పలు రంగాలలో పెట్టుబడులను ఆకర్షించింది. ఫలితంగా, పాకిస్తాన్ క్రిప్టో మార్కెట్లో దక్షిణాసియాలో ముందు నిలిచింది. ట్రంప్ కుటుంబ కంపెని ద్వారా వచ్చిన మద్దతు పాకిస్తాన్–అమెరికా సంబంధాలను కూడా బలపరచింది. ట్రంప్ పాలనలో పాకిస్తాన్కు సెక్యూరిటీ సహాయం, ఎఫ్ –16 విమానాల పరిశీలన నిధులు, క్రిప్టో పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలు పాకిస్తాన్కి వ్యూహాత్మక లాభాలను ఇచ్చాయి.




భారతదేశం కూడా పాకిస్తాన్ ఉదాహరణను గమనించి, క్రిప్టో రంగంలో వేగంగా ప్రగతి సాధించాలి. కేంద్రం స్పష్టమైన చట్టబద్ధమైన ఫ్రేమ్వర్క్ సృష్టించి, పెట్టుబడిదారులు భయంకరం లేకుండా క్రిప్టోను కొనుగోలు, విక్రయాలు చేయగలిగే విధంగా మార్పులు చేయాలి. పన్నుల విధానాన్ని సులభతరం చేసి, పెట్టుబడిదారులకు అధిక పన్నుల భారం లేకుండా ప్రోత్సహణ ఇవ్వడం అవసరం. బ్లాక్చెన్ క్రిప్టో మైనింగ్ వంటి రంగాలలో మద్దతు, డిజిటల్ రూపి విధానాన్ని కేవలం పరిమిత విధంగా కాకుండా పెట్టుబడిదారుల, కంపెనీలకు ఉపయోగకరంగా మార్చడం కూడా కీలకం. అలాగే, ప్రైవేట్–పబ్లిక్ భాగస్వామ్యం ద్వారా భారత క్రిప్టో స్టార్టప్స్ కు మద్దతు ఇవ్వడం ద్వారా, మార్కెట్ విస్తరణను ప్రోత్సహించవచ్చు.

పాకిస్తాన్ లో డబ్ల్యు ఎల్ ఎఫ్ భాగస్వామ్యం, క్రిప్టో నియంత్రణ, మరియు సైనిక మద్దతు కారణంగా, దేశంలో క్రిప్టో పెట్టుబడులు 40 మిలియన్ల యూజర్లతో దక్షిణాసియాలో ముందంజలో నిలిచాయి. ఎక్కువ విద్యుత్ శక్తిను క్రిప్టో మైనింగ్ కోసం ఉపయోగించడం, రెమిటెన్స్ ల కోసం బ్లాక్ చెయిన్ చానల్ ఏర్పాటు చేయడం, మరియు డిజిటల్ ఎకనామి లో కొత్త అవకాశాలను సృష్టించడం పాకిస్తాన్ వ్యూహాల ముఖ్య భాగాలు. ఈ విధంగా, పాకిస్తాన్ ట్రంప్ క్రిప్టో వ్యాపారం ద్వారా గ్లోబల్ మార్కెట్లో గుర్తింపు పొందింది.

భారతదేశం కూడా ఇలాంటి ప్రోత్సాహకమైన విధానాలను అనుసరించాలి. పెట్టుబడిదారులు భయంలేని, న్యాయపరమైన, సురక్షితమైన మరియు వాణిజ్య ప్రోత్సాహక వాతావరణంలో పెట్టుబడులు చేయగలిగే విధంగా దేశం సిద్ధం కావాలి. డబ్ల్యు ఎల్ఎఫ్మాదిరిఅంతర్జాతీయ భాగస్వామ్యాలు, సాంకేతిక మద్దతు, పెట్టుబడిదారులకు ఆకర్షణ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరణ వంటి పాయింట్లను భారతదేశం కూడా పాటించాలి. ఈ విధంగా, పాకిస్తాన్ క్రిప్టో రంగంలో సాధించిన విజయం, ట్రంప్ కుటుంబ పెట్టుబడుల ప్రోత్సాహం, మరియు దేశ వ్యూహాత్మక లాభాలు భారతదేశం కోసం ఒక స్పష్టమైన పాఠంగా నిలుస్తాయి. భారతదేశం త్వరగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుని, క్రిప్టో మార్కెట్ను ఉద్దీపన చేసే మార్గంలో ముందుకు రావాలి.

ఇకపోతే ట్రంప్ తన వ్యక్తిగత లాభాలకు అండగా ఉన్నవారికి మద్దతు ఇస్తాడన్న విషయం కూడా స్పష్టమైపోయింది. తన క్రిప్టో లో ఇన్వెస్ట్ చేసిన వారిని నెత్తిన పెట్టుకోవడం, ఎప్పటినుండో అమెరికాకి అండగా ఉన్న భారత్ లాంటి పెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని వేధించడం ట్రంప్ వ్యక్తిగత ఎజెండాలను స్పష్టం చేస్తుంది. ఒక లంచాల మయమైన నాయకుడి నేతృత్వాన్ని అమెరికా పౌరులు కూడా ఎక్కువకాలం భరించకపోవచ్చు. ఏదేమైనప్పటికీ ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ కూడా క్రిప్టోలో ప్రగతి దిశగా అడుగులు వేయకపోతే అటు పాక్ కి ,ఇటు అమెరికాకి చెక్ పెట్టడం కష్టమవుతుంది. ఇప్పటికైనా ఈ విషయంలో భారత్ వేగంగా స్పందించాలి. లేకపోతే అమెరికా–పాక్ ల కుటిల నీతికి పావు అయ్యే అవకాశం ఉంది .తస్మాత్ జాగ్రత్త!

# మాస్క్‌గన్ 100 మిలియన్ ప్లేయర్ల మైలురాయి చేరింది




పుణేకు చెందిన గేమింగ్ కంపెనీ సూపర్‌గేమింగ్ అభివృద్ధి చేసిన ఫస్ట్ పర్సన్ షూటర్ గేమ్ మాస్క్‌గన్ ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ ప్లేయర్ల మార్కును దాటి గొప్ప విజయాన్ని సాధించింది. ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫామ్స్‌లో అందుబాటులో ఉన్న ఈ దేశీయ గేమ్, ఇంటర్నేషనల్ లెవల్‌లో స్కేలు సాధించిన అరుదైన భారతీయ గేమ్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ విజయం సూపర్‌గేమింగ్ యొక్క గ్లోబల్ షూటర్ గేమింగ్ విజన్‌ను మరింత బలపరుస్తోంది.

ఈ విజయాన్ని పురస్కరించుకుని, సంస్థ ప్రత్యేకమైన రెండు వారాల ఉత్సవాన్ని గేమ్‌లో నిర్వహిస్తోంది. ఇందులో మిడాస్ 100 ఎం క్రేట్, 2ఎక్స్ ఎక్స్‌పి బూస్ట్, టాప్ క్లాన్లకు రివార్డులు, ఇన్-గేమ్ క్రెడిట్స్‌లో టాప్ ప్లేయర్లకు గుర్తింపు వంటి బహుమతులు అందుబాటులో ఉన్నాయి. సిఇఒ రోబీ జాన్ వ్యాఖ్యానిస్తూ, "ఈ విజయాన్ని సాధించడంలో మా ప్లేయర్లే అసలు హీరోలు. మాస్క్‌గన్‌లో అసలు ప్రత్యేకత ఆయుధాలు కాదే, మనుషులే" అని తెలిపారు.

మాస్క్‌గన్ విజయాన్ని ఆధారంగా తీసుకుని, సూపర్‌గేమింగ్ తదుపరి భారీ ప్రాజెక్ట్ ఇండస్ అనే ఇండో-ఫ్యూచరిస్టిక్ బ్యాటిల్ రాయల్ గేమ్‌ను అభివృద్ధి చేసింది, ఇది ఇప్పటికే 9 మిలియన్ డౌన్‌లోడ్లు పొందింది. ఈ మైలురాయి తర్వాత వచ్చిన %వి%15 మిలియన్ సిరీస్ బి ఫండింగ్ ద్వారా సంస్థ విలువ %వి%100 మిలియన్‌కు చేరింది. సూపర్‌ప్లాట్‌ఫాం ఆధారంగా ఈ గేమ్స్‌ను రూపొందించిన సంస్థ, భారతీయ గేమింగ్ రంగంలో సృజనాత్మకత, స్థిరమైన ప్రగతికి ప్రతీకగా నిలుస్తోంది. మాస్క్‌గన్‌లో ఇప్పటివరకు లక్షల క్లాన్లు ఏర్పడగా, ప్లేయర్లు కలిసి 40 మిలియన్ గంటలపాటు గేమ్ ఆడారు. ఈ గేమ్ సూపర్‌గేమింగ్ అభివృద్ధి చేసిన సూపర్ ప్లాట్‌ఫామ్ పై నడుస్తోంది, ఇది భారీ స్థాయిలో మల్టీప్లేయర్ అనుభవాన్ని కల్పించడమే కాకుండా, ప్లేయర్ల మధ్య సామాజిక అనుబంధాలను పెంపొందిస్తుంది.

## భారతదేశంలో మెడ్ట్రానిక్ ఈవోలుట్ ఎఫ్ఎక్స్‌ం ప్రారంభం చేసినది



మెడ్ట్రానిక్ సంస్థ భారతదేశంలో ఈవోలుట్ ఎఫ్ఎక్స్‌ం అనే కొత్త ట్రాన్స్‌కాథెటర్ ఔర్టిక్ వాల్వ్‌ను ప్రవేశపెట్టింది, ఇది తీవ్రమైన ఔర్టిక్ స్టెనోసిస్ ఉన్న రోగులకు గుండె శస్త్రచికిత్సల అవసరం లేకుండా మెరుగైన చికిత్సను అందించేందుకు రూపొందించబడింది. జూన్ 10, 2025న సిడిఎస్కో ఆమోదించిన ఈ వాల్వ్, కాంప్లెక్స్ కరోనరీ ప్రొసీజర్స్ నిర్వహణలో సులభతరం చేసేందుకు పెద్ద విండో ఫ్రేమ్‌ను కలిగి ఉంది. దీని హేమోడైనమిక్ పనితీరు మరియు తక్కువ వాల్వ్ గ్రాడియెంట్లు దీర్ఘకాలిక గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. ఇది తక్కువ ముప్పు ఉన్న రోగులకు సరైన ఎంపికగా నిలుస్తుంది. భారతదేశంలో దీనిని ప్రవేశపెట్టడం ద్వారా మెడ్ట్రానిక్ కంపెనీ గుండె సంబంధిత ఆవిష్కరణల్లో తన నాయకత్వాన్ని మళ్లీ నిరూపించుకుంది.

## ఆక్సిలో ఇంపాక్ట్‌ఎక్స్ స్కాలర్‌షిప్‌కు పెట్టుబడి రెట్టింపు



ఆక్సిలో ఫిన్సర్వ్ తమ 'ఎడివేట్' సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్‌ఎక్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు పెట్టుబడిని ఆర్థిక సంవత్సరం 2025-26లో రెట్టింపు చేసింది. ఈ స్కాలర్‌షిప్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మరియు మెరిట్ ఆధారిత ప్రతిభావంతులైన విద్యార్థులు ఒక్క సెమిస్టర్‌కు రూ.1,00,000 వరకు ఆర్థిక సహాయం పొందగలుగుతారు. గత సంవత్సరంలో రూ.95 లక్షల విలువైన స్కాలర్‌షిప్స్‌ను దేశవ్యాప్తంగా 500 మందికి మంజూరు చేశారు. ఈ ప్రోగ్రామ్ ఏఐసీటీఈ, యూజీసీ, న్యాక్ లేదా ఎన్‌బిఎ గుర్తింపు పొందిన కోర్సులకు వర్తిస్తుంది. విద్యార్థుల ఎంపిక నిష్పక్షపాతంగా ఉండేందుకు ఇంటి సందర్శనలు మరియు ఏఐ ఆధారిత సోషియల్ ఇంపాక్ట్ స్కోర్‌తో కూడిన ధృవీకరణ ప్రక్రియను ఆక్సిలో అవలంబిస్తోంది. బడ్డీ4స్టడీ మరియు బిఐఆర్డిఎస్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా గ్రామీణ, వైకల్యంతో ఉన్న విద్యార్థులకు కూడా ఈ అవకాశాన్ని అందిస్తోంది.

## క్రోమా ఐఫోన్ గణాంకాలు: భారత వినియోగదారుల ప్రాక్టికల్ ఎంపికలు

క్రోమా తాజా గణాంకాల ప్రకారం, భారతీయ ఐఫోన్ కొనుగోలుదారులు మోడళ్ల ఎంపికలో ప్రాక్టికల్ దృక్పథం కనబరుస్తున్నారు. సెప్టెంబర్ 2024 నుండి ఆగస్ట్ 2025 మధ్య కాలంలో, 128జిబి మోడల్స్ 75% కొనుగోళ్లలో ప్రధానంగా నిలిచాయి, అలాగే 86% మంది నాన్-ప్రో మోడల్స్‌ను ఎంపిక చేసారు. మహారాష్ట్రలో అత్యధిక ఐఫోన్ విక్రయాలు నమోదు కాగా, గుజరాత్, ఢిల్లీ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. బ్లాక్, బ్లూ, వైట్ రంగులు అత్యధికంగా కోరుకున్నవిగా నిలిచాయి. 20.5% మంది పాత ఐఫోన్ మార్పిడి చేసుకుంటూ, అప్‌గ్రేడ్ కల్చర్ పెరుగుతున్నది. 17% మంది ఆపిల్‌కేర్ తీసుకున్నప్పటికీ, తాజా ఐఫోన్ 16 సిరీస్‌పై ఇది 20%కి చేరింది. ఈ గణాంకాలు భారత వినియోగదారుల చొరవ, అవగాహన, మరియు యాపిల్ ఎకోసిస్టంపై నమ్మకాన్ని వెల్లడిస్తున్నాయి.

## టీసీఎస్, సీఈఏ ఫిజికల్ ఏఐలో భాగస్వామ్యం పెంచాయి

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మరియు ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ సీఈఏ ఫిజికల్ ఏఐ అభివృద్ధికి భాగస్వామ్యంగా ముందుకు వచ్చాయి. ఈ భాగస్వామ్యం ద్వారా రియల్ వరల్డ్ యాప్‌ల కోసం ఇంటెలిజెంట్ రోబోటిక్స్ సొల్యూషన్స్ అభివృద్ధి చేయడం, మరియు మానవ-యంత్ర సహకారాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఉంది. ఇండస్ట్రియల్ ఆటోమేషన్, లోజిస్టిక్స్, సోషియల్ అసిస్టివ్ రోబోట్స్ వంటి రంగాల్లో అన్వయించే ఫిజికల్ ఏఐ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నారు. బ్రెయిన్-కంట్రోల్డ్ ఎక్సోస్కెలిటన్‌ల నుంచి డెక్స్టరస్ హ్యాండ్లింగ్ వరకు ఉన్న తాజా సాంకేతికతలతో, ఈ భాగస్వామ్యం ఫ్రెంచ్ మరియు యూరోపియన్ పరిశ్రమల పోటీ సామర్థ్యాన్ని పెంచే దిశగా ఉంది. టీసీఎస్ తమ పేస్ పోర్ట్ పారిస్ సెంటర్ ద్వారా ఈ అభివృద్ధిని వేగవంతం చేయనుంది, ఇది స్థానిక ప్రతిభ మరియు ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని కలిపి పరిశ్రమల డిజిటల్ మార్పును మద్దతు ఇస్తుంది.

## జావా, యెజ్డి బైక్స్ ధరలు రూ.2 లక్షలలోపే!



జీఎస్టీ 2.0 విధానంలో భాగంగా 350సిసిలోపు బైక్‌లపై పన్ను 28% నుండి 18%కి తగ్గడంతో, క్లాసిక్ లెజెండ్స్ తమ జావా, యెజ్డి మోటార్‌సైకిళ్ల ధరలను రూ.2 లక్షల లోపల ఉంచుతూ వినియోగదారులకు పూర్తి లాభాన్ని ఇవ్వాలని ప్రకటించింది. 293సిసి, 334సిసి లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌లతో ఆధునిక టెక్నాలజీతో వస్తున్న ఈ బైక్‌లు యువతకు ప్రతిష్టాత్మకమైన ప్రదర్శన మోటార్‌సైకిళ్లను సమర్థవంతమైన ధరకే అందిస్తున్నాయి. ఇక 4 సంవత్సరాల / 50,000 కిమీ వారంటీ, రోడ్‌సైడ్ అసిస్టెన్స్ వంటి 'ఓనర్షిప్ అష్యూరెన్స్'తో ఖర్చులూ తగ్గించి, నమ్మకంగా మద్దతు ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా 450కి పైగా సేల్స్, సర్వీస్ సెంటర్లతో ఈ మోడల్స్ మధ్య తరగతి భారతీయులకు మరింత చేరువయ్యాయి.

## టాటా ఏఐఏ ప్రారంభించిన శుభ్ మహా లైఫ్ సేవింగ్స్ ప్లాన్

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ శుభ్ మహా లైఫ్ అనే వులీ లైఫ్ సేవింగ్స్ ప్లాన్‌ను ప్రారంభించింది, ఇది జీవితంలోని ప్రతి దశలో ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ ప్లాన్ యువ దశలో అధిక జీవిత బీమా కవరేజీ, వృద్ధాప్యంలో తక్కువ కవరేజ్‌తో పాటు పన్ను మినహాయింపు కలిగిన ఆదాయం, దీర్ఘకాలిక క్రిటికల్ ఇల్నెస్ రక్షణను అందిస్తుంది. నలుగు వేరియంట్లలో లభించే ఈ ప్లాన్‌లో మహిళలకు, కుటుంబ సభ్యులకు, టాటా గ్రూప్ ఉద్యోగులకు ప్రత్యేక డిస్కౌంట్లు ఉన్నాయి. దీని ద్వారా పాలసీదారులు రిటైర్మెంట్ తరువాత స్థిర ఆదాయం, పిల్లల విద్య, వివాహం లేదా వ్యాపార అవసరాల కోసం డిఫర్డ్ ఆదాయం లేదా లంప్ సం పేమెంట్ ఎంపికలు చేసుకోవచ్చు. శుభ్ మహా లైఫ్ ప్లాన్ ఆర్థిక భద్రతతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలు కూడా అందిస్తూ జీవన ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తుంది.

## కోటక్ కన్యా స్కాలర్‌షిప్: ప్రతిభావంతులకు అమిత అవకాశాలు

కోటక్ మహీంద్రా గ్రూప్ యొక్క కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కెఇఎఫ్) ప్రతిభావంతులైన ఆర్థికంగా బలహీనవర్గాల అమ్మాయిల కోసం కోటక్ కన్యా స్కాలర్‌షిప్ 2025%-%26 ను ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐఆర్ఎఫ్ మరియు న్యాక్ గుర్తింపు పొందిన సంస్థల్లో ప్రొఫెషనల్ డిగ్రీలను (స్టెమ్, మెడిసిన్, లా, డిజైన్, ఆర్కిటెక్చర్ మొదలైనవి) అభ్యసించే విద్యార్థులకు సంవత్సరానికి ₹1.5 లక్షల స్కాలర్‌షిప్‌ను 4%-%5 ఏళ్ల పాటు అందిస్తుంది. 12వ తరగతిలో కనీసం 75% మార్కులతో, కుటుంబ వార్షిక ఆదాయం ₹6 లక్షలలోపు ఉండే విద్యార్థులు అర్హులు. ఈ స్కాలర్‌షిప్ ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, మెంటోరింగ్, లైఫ్ స్కిల్స్, మెంటల్ వెల్‌బీయింగ్ సెషన్లు, మరియు ప్రత్యేకంగా ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థుల కోసం అన్‌స్టాప్, మారో సబ్‌స్క్రిప్షన్‌లు అందిస్తుంది. ఇప్పటివరకు 24 రాష్ట్రాల్లో 1000కి పైగా అమ్మాయిలకు లబ్ధి చేకూరగా, 2025లో కొత్తగా 500 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం సమానత్వం, నాయకత్వం, సామాజిక మార్పుకు పునాది వేస్తోంది.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఫెస్టివ్ ట్రీట్స్‌తో 10,000 ఆఫర్లు

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన వార్షిక శాపింగ్ ఉత్సవం ఫెస్టివ్ ట్రీట్స్ 2025ను ప్రారంభించింది, ఇందులో 10,000కిపైగా ప్రత్యేక ఆఫర్లు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయి. క్రెడిట్/డెబిట్ కార్డులు, పర్సనల్, కార్, బిజినెస్ లోన్లు, ఈసీఈఎంఐ, పేజాప్ ద్వారా వినియోగదారులు రూ.50,000 వరకు సేవ్ చేసుకునే అవకాశాన్ని పొందవచ్చు. ఎల్జీ, గూగుల్ పిక్సెల్ వంటి బ్రాండ్లపై క్యాష్‌బ్యాక్‌తో పాటు, 4,000కు పైగా పట్టణాల్లో, గ్రామాల్లో స్థానిక ఆఫర్లతో ఈ క్యాంపెయిన్ విస్తరించబడింది. శరదృతువు పండుగలైన ఓణం, వినాయక చవితి, నవరాత్రి, దసరా, దీపావళి సందర్భంగా విడతల వారీగా ఈ ఆఫర్లు ప్రారంభమవుతాయి. బ్యాంక్ తన 9,499 బ్రాంచ్‌లు, 21,251 ఏటీఎంలు, మరియు 6 లక్షల మర్చెంట్ టచ్‌పాయింట్లతో, 37,000 గ్రౌండ్ యాక్టివేషన్‌ల ద్వారా వినియోగదారులకు మరింత సమీపంగా ఈ ఆఫర్లను తీసుకువస్తోంది.

# లాభాల్లో ముగిసిన సూచీలు

### అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న వార్తలు-భారీగా రాణించిన



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. సెప్టెంబర్ 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబ్యాక్‌పై నిర్ణయం తీసుకోనుండడంతో ఇన్ఫీ షేర్లు నేడు రాణించాయి. టీసీఎస్, హెచ్‌సీఎల్ షేర్లు కూడా సూచీలకు ఊతమిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవ్వడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,787.30) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్ షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో కోస్పీ, హాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లో ముగియగా.. జపాన్ నిక్కీ నష్టపోయింది. యూరోపియన్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.55 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,653.04 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## హెచ్‌సిఎల్ జా 6.0 ఛాలెంజ్‌ను గెలుచుకున్న వంశజ్, ధాత్రి, అభినయ,

తరగతి గదులు మరియు కార్యాలయాలను ఏఐ పునర్నిర్మిస్తున్న సమయంలో, హెచ్ సిఎల్ గ్రూప్ యొక్క ప్రధాన సమస్య పరిష్కార వేదిక, హెచ్ సిఎల్‌జా, భవిష్యత్తు ఇప్పటికీ మానవ సృజనాత్మకత, స్థితిస్థాపకత మరియు విమర్శనాత్మక ఆలోచనలకు చెందుతుందని నిరూపిస్తోంది. దేశవ్యాప్తంగా 3.5 లక్షల మంది విద్యార్థుల భాగస్వామ్యంతో 12 మంది విజేతలను 'భారతదేశంలో అగ్రశ్రేణి యువ సమస్య పరిష్కారులు'గా మరియు 24 మంది రన్నరప్‌లుగా గుర్తించి పోటీ ఆరవ ఎడిషన్ నేడు ముగిసింది. మూడు రౌండ్లలో నిర్వహించిన ఈ పోటీ, విద్యార్థులను ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, ప్యాకేజింగ్‌లో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాల నుండి చట్టపరమైన కేసుల పెండింగ్‌లు మరియు ఇ-కామర్స్ పరిశుభ్రత వరకు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సవాలు విసిరింది. చివరి రౌండ్‌లో విద్యార్థులు జ్యూరీ ముందు తమ పరిష్కారాలనుప్రభావితం చేశారు, పరిశోధనను వినూత్న ఆలోచనలతో మిళితం చేశారు.

ఈ సందర్భంగా హెచ్‌సిఎల్ గ్రూప్‌లో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు బ్రాండ్ హెడ్, స్ట్రాటజీ రజత్ చందోలియా మాట్లాడుతూ, "మేము 2021లో హెచ్‌సిఎల్ జాను ప్రారంభించినప్పుడు, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కారాన్ని పెంపొందించడం ద్వారా యువ మనస్సులను ఉత్తేజపరచడమే మా దృక్పథం. కేవలం ఐదు ఎడిషన్లలో, ఈ ప్లాట్‌ఫామ్ భారతదేశం అంతటా 3,000 పాఠశాలల నుండి 600,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులను నిమగ్నం చేసింది - ఇది దాని పెరుగుతున్న ప్రతిధ్వనికి రుజువు. జిగ్సా ప్రత్యేకత ఏమిటంటే ఇది విద్యావేత్తలకు మించి విద్యార్థులను జీవితానికి సిద్ధం చేస్తుంది: ప్రశ్నలు అడగడానికి, నిబంధనలను సవాలు చేయడానికి మరియు వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి వారిని ప్రోత్సహించడం. భారతదేశ కొత్త విద్యా విధానంతో సమలేఖనం చేయడం ద్వారా మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం ద్వారా, హెచ్‌సిఎల్ జా భవిష్యత్తులో మానవ సామర్థ్యాన్ని గుణించి భారతదేశానికి ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించే ఉద్యమం." అన్నారాయన.

# సియట్ హలోల్ యూనిట్‌కు బ్రిటిష్ సేఫ్టీ ఫైవ్ స్టార్

సియట్ లిమిటెడ్ హలోల్ ప్లాంట్ బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ నిర్వహించిన బెస్ట్ ప్రాక్టీస్ ఫైవ్ స్టార్ ఆడిట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. సంస్థ ఆరోగ్య మరియు భద్రతా నిర్వహణ విధానాలపై నిబద్ధతతో ఉన్నట్లు ఇది సూచిస్తోంది. ఈ ఆడిట్‌లో పాలసీలు, ప్రక్రియలు, డాక్యుమెంటేషన్ సమీక్ష, సీనియర్ మేనేజ్‌మెంట్ మరియు ఉద్యోగులతో ఇంటర్వ్యూలు, కార్యకలాపాల నమూనాలు తీసుకోవడం వంటి అంశాలు పరిశీలించబడ్డాయి.

ఈ ఫైవ్ స్టార్ రేటింగ్ 2016 తర్వాత రెండవసారి హలోల్ ప్లాంట్‌కు లభించిందని సంస్థ తెలిపింది. ఇది సియట్ కు చెందిన నాలుగు ప్లాంట్లు ం హలోల్, నాగ్పూర్, చెన్నై, అంబర్‌నాథ్ ం అన్ని బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ నుండి గౌరవం పొందినట్లు వెల్లడించారు. ఇది సంస్థ ఆరోగ్య మరియు భద్రతా రంగంలో వారి విశ్వసనీయతను మరింత బలపరుస్తోంది.

బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ సీఈఓ మైక్ రాబిన్సన్ ఈ గౌరవాన్ని సియట్ యొక్క ప్రోఆక్టివ్ వైఖరికి గుర్తింపుగా పేర్కొన్నారు. సియట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జయశంకర్ కురుప్పల్ మాట్లాడుతూ, సంస్థలో భద్రతను కేవలం నియంత్రణగా కాకుండా సంస్కృతిలో భాగంగా పరిగణిస్తున్నామని చెప్పారు. ఆధునిక సాంకేతికత, ప్రమాదాల నిర్వహణ, ఉద్యోగుల భాగస్వామ్యంతో సియట్ ప్రపంచ స్థాయి తయారీ ప్రమాణాలకు నిదర్శనంగా మారిందని తెలిపారు.

# భారత్‌లో ఆరోగ్య వృద్ధాప్యం పై చురుకైన చర్యలు: బిసిజి నివేదిక

బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కేవలం 12% మంది మాత్రమే ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని యోచించి జీవనశైలిని రూపొందించుకుంటున్నారు. అయితే భారతదేశంలో ఈ సంఖ్య దాదాపు 50%గా ఉండటం విశేషం. భారతీయులు ఎక్కువగా డిజిటల్ ఆరోగ్య పరిష్కారాలను స్వీకరిస్తున్నారు. ధరించగలిగేవి, ఆరోగ్య యాప్స్, ఏఐ ఆధారిత హెల్త్ టూల్స్ వాడకం ద్వారా భారతదేశం ఆరోగ్య వృద్ధాప్యం రంగంలో ఆధునికతను ముందుండి స్వీకరిస్తోంది.

బిసిజి సర్వేలో ఇండియాను ప్రపంచంలో దీర్ఘాయువు ప్రాధాన్యమిచ్చే దేశంగా గుర్తించారు. సర్వేలో భారతదేశం ధరించగలిగేవి (32%) మరియు ఏఐ ఆధారిత హెల్త్ టూల్స్ (25%) వాడకంలో టాప్ 3 దేశాల్లో ఒకటిగా నిలిచింది. 71% మంది కనీసం ఒక్కటైనా టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య మార్గాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిపింది, ఇది గ్లోబల్ సగటు 55% కంటే ఎక్కువ. సహజ చికిత్సలు, ఫిట్‌నెస్ ట్రాకర్లు, ఆరోగ్య యాప్‌లు భారతీయుల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందాయి. అయితే సమస్యలు కూడా ఉన్నాయి. ఆరోగ్యంపై ఆసక్తి ఉన్నా, పోషకాహారంపై అవగాహన కొంత తక్కువగా ఉంది. సుమారు 25% మంది తక్కువ ఆరోగ్యకరమైన ఆహారాలను ఆరోగ్యవంతమైనవి అని భావిస్తున్నారు. భారత్‌లో గోప్యతా ఉప్పు, డేటా ప్రైవసీపై ఆందోళనలు తక్కువగా ఉండటం టెక్నాలజీని స్వీకరించడంలో తోడ్పడుతున్నా, పేదవర్గాల వద్ద అందుబాటులో సమస్యలు, ఖర్చుల భారం వున్నాయి. యువతలో ఆరోగ్యంపై ఆసక్తి ఎక్కువగానే ఉన్నా, వారు కూడా ప్రపంచ యువత లాగే ఒత్తిడి, స్ట్రెస్, బర్నౌట్‌కు గురవుతున్నారు.

# హైదరాబాద్‌లో నేమెట్షెక్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ప్రారంభం



నేమెట్షెక్ గ్రూప్ ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ మరియు ఆపరేషన్స్ రంగాల్లో డిజిటల్ మార్పును ముందుకు తీసుకెళ్లే ప్రముఖ సంస్థ, హైదరాబాద్‌లో తన ఆధునిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ప్రారంభించింది. ఈ కేంద్రం కొత్త పరిశోధనలు, సాఫ్ట్వేర్ అభివృద్ధి మరియు గ్లోబల్ టీమ్‌లతో సహకారానికి వేదికగా ఉంటుంది. 250 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉండగల ఈ సెంటర్ సంస్థకు భారతదేశంలో సాంకేతిక రంగంలో మరింత ప్రాముఖ్యత ఇస్తుంది. ఈ సౌకర్యం లో పరిశోధన, సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్, మరియు ఇతర ప్రధాన అడ్మినిస్ట్రేటివ్ ఫంక్షన్లు కలిసి పని చేస్తాయి. నేమెట్షెక్ సిఎఫ్ఓ లూయిస్ ఒఫ్వర్స్ట్రోమ్ చెప్పారు, ఈ కేంద్రం కేవలం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం కాదు, అది సంస్థ ఆవిష్కరణలను మరియు కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే హబ్ గా ఉంది. ఈ కేంద్రం గ్లోబల్ కమాండ్ ని పెంచుతూ ఆపరేషనల్ ఎక్సలెన్స్ అందిస్తుంది. నేమెట్షెక్ ఇండియా ఎండీ విశాల్ మణి, మరియు గ్రూప్ డివిజన్ హెడ్స్ సునీల్ పండిత ముఖ్యంగా భారతదేశ సాంకేతిక ప్రతిభను పరిగణలోకి తీసుకొని, ఈ కేంద్రం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఆధునిక పరిష్కారాలను అందించడానికి నేమెట్షెక్ మరింత కృషి చేస్తుందని తెలిపారు. హైదరాబాద్ సాంకేతిక పరిసరాలలో ఈ కేంద్రం ఇన్నోవేషన్ హబ్ గా నిలుస్తుంది.

# ఇంటీరియో బై గోద్రేజ్‌కి కొత్త బ్రాండ్ రూపం, వ్యూహం

ఇంటీరియో బై గోద్రేజ్ తన బ్రాండ్‌ను పునః స్థాపిస్తూ, డిజైన్ ఆధారిత ఆవిష్కరణ, భవిష్యత్‌కు అనుగుణమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో, మరియు మెరుగైన ఆమ్నీచానెల్ అనుభవంతో భారత మార్కెట్‌లో తన నాయకత్వ స్థానాన్ని బలపరచాలని ప్రకటించింది. ఈ వ్యూహంతో సంస్థ తన ఆదాయాన్ని మూడు సంవత్సరాల్లో రెండు రెట్లు పెంచి రూ.10,000 కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులో భాగంగా బ్రాండ్ కొత్త లోగోను, కలర్ ప్యాలెట్‌ను కూడా ప్రవేశపెట్టింది.

గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నైరికా హోల్కర్ ప్రకారం, వినియోగదారులకు అందుబాటులో ఉండే గొప్ప డిజైన్‌ను అందించడమే సంస్థ లక్ష్యం. సంస్థ కొత్తగా ప్రారంభించనున్న మాడ్యులర్ మరియు కాన్ఫిగరబుల్ ఫర్నిచర్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారుల అవసరాలను అనుసరించి సరళంగా మారుస్తున్నాయి. రీటైల్ విస్తరణతోపాటు, 18,000ం పిన్‌కోడ్‌లకు ఈ-కామర్స్ సేవలను విస్తరించి వినియోగదారులకు డిజిటల్ వేదికల ద్వారా సులభమైన షాపింగ్ అనుభవాన్ని అందించనున్నారు.

ఇంటీరియో బై గోద్రేజ్ మూడు సంవత్సరాల్లో 1500 రీటైల్ స్టోర్లకు విస్తరించనుంది. కొత్త స్టోర్ ఫార్మాట్ వినియోగదారులకు ఇన్స్పిరేషన్ ఇచ్చేలా డిజైన్ చేయబడింది. సంస్థ ఫర్నిచర్‌ను లైఫ్‌స్టైల్ బ్రాండ్‌గా మార్చాలనే దృష్టితో సాంకేతిక పరిజ్ఞానం, మానుఫ్యాక్చరింగ్ సామర్థ్యాన్ని పెంచుతూ, నాణ్యత మరియు స్థిరత్వానికి కట్టుబడి పనిచేస్తోంది. ఈ మార్పుతో ఇంటీరియో బ్రాండ్ కేవలం ఫర్నిచర్ తయారీదారు కాక, భారతీయుల జీవనశైలిని తీర్చిదిద్దే భాగస్వామిగా మారుతోంది.

# హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ నుంచి కొత్త ఆల్ క్యాప్ ఎఫ్.ఓ.ఎఫ్.

హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ సెప్టెంబర్ 10 నుంచి 24, 2025 వరకు న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ద్వారా కొత్త ఫండ్ హెచ్‌డిఎఫ్‌సి డైవర్సిఫైడ్ ఈక్విటీ ఆల్ క్యాప్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్.ఓ.ఎఫ్.) ను ప్రారంభించనుంది. ఇది ఓపెన్ ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీమ్‌గా ఉండే ఈ ఫండ్, వివిధ మార్కెట్ క్యాప్స్ (లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్) ఆధారంగా దేశీయ ఈక్విటీ స్కీములలో పెట్టుబడి పెట్టుతుంది.

ఈ ఫండ్ మదుపరులలో సాధారణంగా ఉండే సందేహాలు ం ఎప్పుడు పెట్టుబడి పెట్టాలి, ఏ సెగ్మెంట్‌ను ఎంచుకోవాలి, ఎలా రీబాలెన్స్ చేయాలి వంటి వాటికి పరిష్కారం అందించడానికి రూపొందించబడింది. ఫండ్ మేనేజర్ల విభిన్న శైలులు, మార్కెట్ క్యాప్స్‌లో డైవర్సిఫికేషన్, మరియు ఫ్రేమ్‌వర్క్ ఆధారిత రీబాలెన్సింగ్ ద్వారా మదుపరులకు మెరుగైన రిస్క్-అజస్టెడ్ రిటర్న్లు అందించడమే లక్ష్యం.

ఈ స్కీమ్‌లో మినిమమ్ పెట్టుబడి ₹100 కాగా, డైరెక్ట్ మరియు రెగ్యులర్ ప్లాన్లు అందుబాటులో ఉంటాయి. గ్రోత్ మరియు ఐడిసిడబ్ల్యు ఆప్షన్లతో పాటు, ఒక సంవత్సరానికి ముందే యూనిట్లు విక్రయిస్తే 1% ఎగ్జిట్ లోడ్ ఉండనుంది. ఈ ఫండ్‌కు బెంచ్‌మార్క్ సూచీగా నిఫ్టీ 500 (త్రీ)ను ఉపయోగిస్తారు. దీన్ని శ్రీనివాసన్ రామమూర్తి నిర్వహించనున్నారు. దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఇది సమగ్ర సమాధానంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## నాక్ కట్ గయా! బ్రోకెన్ టైల్స్‌కు రాఫ్ తో పరిష్కారం




పిడిలైట్ కంపెనీకి చెందిన టైల్-స్టోన్ అట్టకట్టే బ్రాండ్ రాఫ్, "నాక్ కట్ గయా" అనే హాస్యభరితమైన అవేర్‌నెస్ బిల్డింగ్ అవుట్‌డోర్ క్యాంపెయిన్ ప్రారంభించింది. భద్రతగా లేకుండా అతికించిన టైల్స్ వల్ల ఇంటి గౌరవం కోల్పోయే పరిస్థితే ప్రేరణగా, ఈ ప్రకటన హాస్యంతో కూడిన గట్టి సందేశాన్ని ఇస్తోంది ం తప్పుగా అతికించిన టైల్స్ వల్ల అశుభకర పరిస్థితులు ఏర్పడవచ్చు. ముంబై వంటి ప్రదేశాల్లో భారీ అవుట్‌డోర్ డిస్ప్లేలు, సినిమా థియేటర్లలో క్యాంపెయిన్ నడుస్తోంది. "రాఫ్ సహాయం లేకుండా టైల్ అతికించావా? నాక్ కట్ గయా!" అనే క్యాచీ లైన్‌తో, ఇది గృహ యజమానుల గౌరవాన్ని కాపాడే విషయంలో రాఫ్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తోంది. విశ్వసనీయత, నమ్మకం, ఎలాంటి ఫిసలివాటికి తావు ఇవ్వకుండా ఉండాలంటే రాఫ్ అన్నదే సరైన ఎంపిక అని ఈ ప్రచారం చెబుతోంది.

## 20,000 విద్యార్థులకు సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ విస్తరణ




సామ్‌సంగ్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా పథకాలతో అనుసంధానంగా, 2025లో తన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను 10 రాష్ట్రాల్లో విస్తరించి 20,000 విద్యార్థులకు ఏఐ, ఐఓటి, బిగ్ డేటా, కోడింగ్ వంటి భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలు అందజేస్తుంది. ప్రత్యేకంగా ఉత్తర ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలపై దృష్టి పెట్టి, పేద ప్రాంతాలలోనూ విద్యార్థులకు శిక్షణ, సాఫ్ట్ స్కిల్స్, ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యం. 2022 నుండి 6,500 మంది విద్యార్థులు ప్రయోజనాలు పొందగా, ఈ ప్రాజెక్టు యువతకు భవిష్యత్ కార్యనైపుణ్యాలు నేర్పుతూ దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది.

## బ్రిక్స్ సమావేశంలో జైశంకర్: వ్యాపారం ఓపెన్, న్యాయమైనది కావాలి



బ్రిక్స్ అత్యవసర సమావేశంలో భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ప్రపంచ వ్యాపార వ్యవస్థ ఓపెన్ మరియు వివక్ష రహితంగా ఉండాలి అని ఉద్దేశ్యపూర్వక సందేశం ఇచ్చారు. వాణిజ్యానికి అవరోధాలు పెంచడం, రాజకీయ కారణాలతో వాణిజ్యాన్ని లింక్ చేయడం సరైన దారి కాదని, దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసి, సహకారం పెంపొందించాలని పేర్కొన్నారు. గ్లోబల్ సదస్సు వాతావరణాన్ని సుస్థిరం, నమ్మదగినదిగా చేయడం, సరఫరా గొలుసులను మెరుగుపరచడం, ఉత్పత్తిని విభిన్న ప్రాంతాలలో ప్రోత్సహించడం ముఖ్యమని అన్నారు. అంతర్గత దళిత ప్రాంతాలకు, ఆహార, ఇంధన భద్రతకు ఎదురయ్యే సవాళ్లపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు.

## జీవాస్కోప్ జేమ్స్ డైసన్ అవార్డు జాతీయ విజేత



ఇండియా జాతీయ జేమ్స్ డైసన్ అవార్డు 2025 విజేతగా టునీర్ సాహూ (ఐ.ఐ.ఎం. కాశీపూర్) ఎంపికయ్యారు. ఆయన ఆవిష్కరణ జీవాస్కోప్ అనే ఏఐ ఆధారిత పాకెట్ సైజ్ పరికరం, ఇది హృదయం, ఊపిరితిత్తులు సంబంధిత వ్యాధుల స్వీయ స్క్రీనింగ్‌ను సులభతరం చేస్తుంది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల అందుబాటులో తక్కువ ఉన్న చోట్ల ఈ పరికరం క్లినికల్ స్థాయి నిర్ధారణలను అందిస్తుంది. ఈ పరికరం డాక్టర్, ఇంటర్నెట్ లేదా విద్యుత్ అవసరం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ పురస్కారం ద్వారా టునీర్ సాహూ త్వరలో క్లినికల్ ట్రయల్స్, పేటెంట్ దరఖాస్తులపై దృష్టి పెట్టనున్నారు.

## ఫండ్స్‌ఇండియా ₹20,000 కోట్ల ఓయుఎం మైలురాయి చేరుకుంది

డిజిటల్ వృద్ధి చెందిన వెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫండ్స్‌ఇండియా, ₹20,000 కోట్ల ఆస్తుల నిర్వహణ (ఓయుఎం) గడువు దాటి భారతదేశంలో కీలక మైలురాయిని చేరుకుంది. రెటైల్, పార్ట్‌నర్ మరియు ప్రైవేట్ వెల్త్ సెగ్మెంట్లలో విస్తరణతో, ఈ సంస్థ సమగ్ర పెట్టుబడి పరిష్కారాలను అందించేందుకు ఉత్సాహంగా ఉంది. టెక్నాలజీ ఆధారిత సేవలతో పాటు వ్యక్తిగత మార్గనిర్దేశం, విశ్లేషణా శక్తి, మరియు వినియోగదారుల నమ్మకం ఈ విజయానికి మూలం. సిఇఒ అక్షయ్ సాప్రు మాట్లాడుతూ, "ఇది భారత పెట్టుబడిదారులకు సమర్థవంతమైన, అందుబాటు వెల్త్ సొల్యూషన్లు అందించాలనే మా లక్ష్యానికి నిలువు దర్పణం," అన్నారు. ఫండ్స్‌ఇండియా త్వరలో ఎన్నారైలకు సేవలు విస్తరించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తోంది.

## కరూర్ వైశ్యా బ్యాంక్ విశాఖలో కొత్త బ్రాంచ్ ప్రారంభం



కరూర్ వైశ్యా బ్యాంక్ (కెవిబి) విశాఖపట్నం వడ్లపూడిలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించి దేశవ్యాప్తంగా తన బ్రాంచ్‌లను 894కి పెంచుకుంది. ఈ బ్రాంచ్‌ను హిందుస్తాన్ షిప్‌యార్డ్ డైరెక్టర్ సిఎ ఈ. కిరణ్ మరియు డాక్టర్ మహతి సుధాకర్ ప్రారంభించారు. సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్‌తో పాటు రిటైల్, ఇనిస్టిట్యూషనల్, కన్స్యూమర్ లెండింగ్ సేవలను అందించనుంది. కెవిబి ఎండీ %ఛ% సీఈఓ రమేష్ బాబు మాట్లాడుతూ, "100 ఏళ్ల వారసత్వంతో బ్యాంక్ దేశవ్యాప్తంగా విస్తరించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది" అన్నారు. కెవిబి డిలైట్ మొబైల్ యాప్ ద్వారా 150ం సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అదే రోజు మదురై, కోయంబత్తూరులో కూడా రెండు కొత్త బ్రాంచ్‌లు ప్రారంభమయ్యాయి.

## యమహా రెండు చక్ర వాహనాలకు పూర్తి జీఎస్టీ తగ్గింపు లాభం



యమహా మోటార్ ఇండియా (ఐవైఎమ్) తన రెండు చక్ర వాహనాలపై ఇటీవల జీఎస్‌టీ తగ్గింపును పూర్తిగా వినియోగదారులకు అందజేస్తుందని ప్రకటించింది. 2025 సెప్టెంబర్ 22 నుండి కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కంపెనీ చైర్మన్ ఇటారు ఓటానీ ప్రకారం, ఇది ఉత్సవ కాలంలో అమ్మకాలకు ఊతమిస్తుందని, వినియోగదారులకు తక్కువ ధరల్లో వాహనాలు అందుతాయని తెలిపారు. ఆర్15 కు ₹17,581, ఎంటీ15 కు ₹14,964 వరకు ధర తగ్గింది. బుకింగ్ ముందుగానే చేసుకోవాలని కంపెనీ సూచించింది.

## హెూండా కార్లకు పూర్తి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం అందించనుంది

హెూండా కార్స్ ఇండియా 2025 జీఎస్‌టీ సవరణల ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా అందజేస్తుందని ప్రకటించింది. ఈ తగ్గింపులు సెప్టెంబర్ 22, 2025 నుంచి అమలులోకి వస్తాయి. హెూండా అమేజ్ (2వ తరం)పై రూ.72,800 వరకు, అమేజ్ (3వ తరం)పై రూ.95,500 వరకు, ఎలివేట్ మరియు సిటీ కార్లపై వరుసగా రూ.58,400 మరియు రూ.57,500 వరకు ధర తగ్గింపు లభించనుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉత్సవ ఆఫర్లతో పాటు, వినియోగదారులు బుకింగ్ చేసుకుని నవరాత్రులలో డెలివరీ పొందవచ్చు.

## ఈహబ్ బై ఎంజీ యాప్ 1 లక్ష డౌన్‌లోడ్స్ దాటింది




ఎలక్ట్రిక్ వాహన ప్రయాణాల కోసం ఎంజీ మోటార్ ఇండియా అభివృద్ధి చేసిన ఈహబ్ బై ఎంజీ యాప్ దేశవ్యాప్తంగా 12,500కి పైగా ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లకు కనెక్ట్ చేస్తూ, 1 లక్ష డౌన్‌లోడ్స్‌ను చేరుకుంది. జియో-బిపి, షెల్, స్టాటిక్ వంటి 34 ప్రముఖ ఛార్జింగ్ కంపెనీలను ఏకీకృతం చేసిన ఈ యాప్ ద్వారా 1.3 మిలియన్ కిలోవాట్ విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగింది. వాడుకదారులు ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్, ప్రదేశ ఎంపిక, బుకింగ్, చెల్లింపులుఅన్నీ కలిపి ప్లాట్‌ఫాం ద్వారాసులభంగా చేయగలుగుతున్నారు. "ఇ.వి సాహీ హై" ప్రచారంతో ఇ.వి లపై ప్రజల్లో అవగాహనను పెంచే దిశగా ఎంజీ ముందడుగు వేస్తోంది.

## హ్యుందాయ్ ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ 1.6 మిలియన్ కేజీ సిఓ$_2$ తగ్గింపు



హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 119 ఫాస్ట్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, 2.3 మిలియన్ యూనిట్ల శుద్ధ విద్యుత్‌ను సరఫరా చేయడం ద్వారా సుమారు 1.6 మిలియన్ కేజీల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించింది. 1,80,000 కి పైగా ఛార్జింగ్ సెషన్ల ద్వారా బి2సి మరియు బి2బి వినియోగదారులకు సేవలందించింది. నాహ్యుందాయ్ యాప్ ద్వారా వినియోగదారులు దేశవ్యాప్తంగా ఉన్న 20,000కి పైగా ఛార్జింగ్ పాయింట్లను యాక్సెస్ చేయగలుగుతున్నారు. హ్యుందాయ్ ముమ్ముందు 600 ఛార్జింగ్ స్టేషన్ల లక్ష్యంతో ఇ.వి మౌలిక సదుపాయాల విస్తరణను వేగవంతం చేస్తోంది, ముఖ్యంగా తమిళనాడులో 100 ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రతిజ్ఞతో.

## ప్రూడెంట్, ఇండస్ క్యాపిటల్‌ను ₹113 కోట్లకు కొనుగోలు చేసింది

అహ్మదాబాద్‌కు చెందిన ప్రూడెంట్ కార్పొరేట్ అడ్వైజరీ సర్వీసెస్ లిమిటెడ్, పుణేలోని ప్రముఖ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ ఇండస్ క్యాపిటల్ ను ₹113.75 కోట్లకు (అప్ఫ్రంట్, డిఫర్డ్ పేమెంట్లు కలిపి) కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అదనంగా ₹10 కోట్ల స్పెషల్ కన్సిడరేషన్ చెల్లించనున్నారు. ఇండస్ క్యాపిటల్ ప్రస్తుతం ₹2,030 కోట్ల ఓయుఎంతో 3,571 కుటుంబాలకు సేవలందిస్తోంది. ఈ కొనుగోలుతో ఇండస్ ఖాతాదారులు ఫండ్స్‌బజార్ ప్లాట్‌ఫారమ్‌కు మారుతారు. వ్యవస్థాపకుడు సంజయ్ సంఘ్వీ స్ట్రాటజిక్ అడ్వైజర్‌గా ప్రూడెంట్‌లో చేరుతారు.



భయంతో బ్రతికే బదులు, ధైర్యంగా చనిపోవడమే గొప్ప జీవితం." ఉద్దమ్ సింగ్



"విద్య ఒక అస్త్రం, దాన్ని దేశానికి పని చేసేలా వినియోగించాలి." సావిత్రీబాయి ఫూలే



"నిద్రపోతున్న సమాజాన్ని లేపే బాధ్యత మనదే." గద్దర్



# ఎన్‌డియేదే విజయం

● తదుపరి ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ● జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయ పతాక
● జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో మరోసారి ఉపరాష్ట్రపతి ఎన్నిక ● ఇండియా కూటమి నుంచి పోటీచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి
● మొత్తం 781 ఓట్లకుగానూ.. ఓటేసిన 767 మంది ఎంపీలు ● 15 ఓట్లు చెల్లకుండా పోవటం విడ్డూరం





న్యూఢిల్లీ: ఎన్డీయే బలపరిచిన మహారాష్ట్ర గవర్నర్, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. మొత్తం 767 ఓట్లు పోలయ్యాయి. బిజు జనతాదళ్, బీఆర్ఎస్, అకాలీదళ్లు ఓటింగ్కు దూరంగా ఉన్నాయి. రాధాకృష్ణన్కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు పోలింగ్ జరిగి, సాయంత్రం లెక్కింపు చేపట్టారు.ఎన్నికల్లో బిజు జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, అకాలీదళ్లు ఓటింగ్కు దూరంగా ఉన్నాయి. మొత్తం 98.2 శాతం ఓటింగ్ నమోదైనట్టు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోదీ వెల్లడించారు. ఈ ఎన్నికల్లో ఓ పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదయ్యింది. అయితే, దీనిని పరిగణనలోకి తీసుకోలేదని ఆయన అన్నారు. అంతేకాదు, 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించినట్టు తెలిపారు. రాజ్యసభలో 239 (6 ఖాళీలు), లోక్సభలో 542 (543కి గానూ ఒకటి ఖాళీ) కలిసి 781 ఓట్లు ఉండగా.. 12 మంది ఓటింగ్కు దూరంగా ఉన్నాయని ఆర్వో తెలిపారు.సీపీ రాధాకృష్ణన్కు 452 ఓట్లు రాగా.. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్డీయే అభ్యర్థి 152 ఓట్ల తేడాతో విజయం సాధించినట్టు ప్రకటించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి లెక్కింపు ప్రారంభించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అభ్యర్థిని విజయం ఖరారైంది. ఇక, సీక్రెట్ బ్యాలెట్ తరహాలోనే ఓటింగ్ జరగడంతో ఎన్నికల్లో పార్టీలు జారీచేసే విప్ చెల్లుబాటు కాదని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎంపీలు ఆత్మప్రబోధానుసారమే ఓటు వేసే అవకాశం ఉండటంతో క్రాస్ ఓటింగ్ జరుగుతుందేమోనని భావించారు. కానీ, అలాంటిదేమీ జరగలేదు.భారత 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ దక్షిణ భారతదేశంలో బీజేపీ నేతల్లో కీలకమైనవారు. "తమిళనాడు మోదీ"గా పార్టీలో ఆయనకు పేరుంది. బీజేపీలో అత్యంత విశ్వాసపాత్రుడు, వివాద రహితుడిగా చెబుతారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి అనుచరుడిగా గుర్తింపు పొందిన సీపీ రాధాకృష్ణన్ స్వస్థలం తమిళనాడు. ఆయన తొలిసారి 1998 పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడులోని కోయంబత్తూరు లోక్సభ స్థానం నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో అదే సీటు నుంచి విజయం సాధించారు. **పార్లమెంట్ టెక్స్టైల్స్ స్టాండింగ్ కమిటీ :** సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మహారాష్ట్ర గవర్నర్గా కొనసాగుతున్నారు. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్లో జన్మించిన సీపీ రాధాకృష్ణన్ 16వ ఏట నుంచి ఆర్ఎస్ఎస్, జన్సంఘ్లతో కలిసి పనిచేశారు. ఇప్పుడు ఆ అనుభవమే దేశ రెండో అత్యున్నత పదవిని అధిష్ఠించేస్థాయికి తీసుకెళ్లింది.వచ్చే నవంబరులో బిహార్, 2026 ఏడాది మార్చి- ఏప్రిల్లో తమిళనాడు, బెంగాల్, త్రిపుర, కేరళ అసెంబ్లీలకు ఎన్నికల జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు తమ ఐక్యతను చాటుకోడానికే అభ్యర్థిని రంగంలోకి దింపాయి. అధికార ఎన్డీయే అభ్యర్థే విజయం సాధిస్తారని తెలిసినా.. బీజేపీ ఏకపక్ష వైఖరిని వ్యతిరేకించడమే తన ఉద్దేశమని, అందుకే రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించామని ఇండియా కూటమి పేర్కొంది.



**చెక్కు చెదరని ఎన్‌డియే కూటమి బలం :** ఈ ఎన్నికల ఫలితాలు జాతీయ స్థాయిలో ఎన్డీఏ కూటమి బలాన్ని మరోసారి నిరూపించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, అధికార కూటమి పార్లమెంటులో తమ బలాన్ని సుస్థిరం చేసుకోగలిగింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్, బి.జె.డి, మరియు అకాలీ దళ్ వంటి పార్టీలు తటస్థంగా ఉండటం, లేదా ఓటింగ్కు దూరంగా ఉండటం ప్రతిపక్షాలకు పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు. ఇది ఇండియా కూటమికి అనుకున్నంత మద్దతు లభించలేదని స్పష్టం చేసింది. ఈ ఫలితం ఎన్డీఏ కు సంబంధించిన రాజకీయ వ్యూహానికి, మరియు దేశంలో వారి విస్తృత ప్రభావానికి నిదర్శనం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**విపక్షాలకు ఈ విజయం ఓ హెచ్చరిక :** ఈ విజయం తరువాత రాధాకృష్ణన్ భారతదేశ ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉపరాష్ట్రపతిగా ఆయన రాజ్యసభ ఛైర్మన్గా కూడా వ్యవహరిస్తారు. ఈ విజయం భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో రాధాకృష్ణన్ పాత్రను మరింత పెంచవచ్చని భావిస్తున్నారు. ఈ ఎన్నికలు ప్రతిపక్షాల ఐక్యతను కూడా ప్రశ్నించే విధంగా ఉన్నాయని, భవిష్యత్తులో జరగబోయే ముఖ్యమైన ఎన్నికలకు ముందు ఇది ప్రతిపక్షాలకు ఒక హెచ్చరికగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఓటింగ్‌కు 14 మంది ఎంపీలు గైర్హాజర్

### ఎన్నికలను బాయ్‌కాట్ చేసిన మూడు పార్టీలు





న్యూఢిల్లీ: నూతన ఉప రాష్ట్రపతి ని ఎన్నుకునేందుకు ఎంపీలు మంగళవారంనాడు తమ ఓటు హక్కును నియోగించుకున్నారు. పార్లమెంటు హౌస్లోని 'ఎఫ్-101 వసుధ'లో పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ సాగింది . అధికార ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ విపక్ష 'ఇండియా' కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి ముఖాముఖీ తలబడుతున్నారు.

**గైర్హాజరైన ఎంపీలు వీరే :** వివిధ కారణాల రీత్యా ఈ ఎన్నికలను బాయ్కాట్ చేస్తున్నట్టు మూడు పార్టీలు ప్రకటించాయి. నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతా దళ్ కు చెందిన ఏడుగురు రాజ్యసభ్యులు, కేసీఆర్ సారథ్యంలోని భారత్ రాష్ట్ర సమితి కి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు ఓటింగ్కు దూరంగా ఉన్నారు. వీరితో పాటు ముగ్గురు లోక్సభ సభ్యులు కూడా గైర్హాజరయ్యారు. వారిలో ఇద్దరు ఇండిపెండెంట్లు, శిరోమణి అకాలీ దళ్ కు చెందిన ఒక ఎంపీ ఉన్నారు.

**11 మంది రాజ్యసభ సభ్యులు, ముగ్గురు లోక్సభ ఎంపీలు :** రాజ్యసభ నుంచి గైర్హాజరైన ఏడుగురు బీజేడీ ఎంపీల్లో సస్మిత్ పాత్ర, దేబాశిష్ సమంతరాయ్, సుభాషిష్ ఖుంటియా, సులతా డియో, నిరంజన్ బిషి, మున్నా ఖాన్, మానస్ మాంగరాజ్, బీఆర్ఎస్కు చెందిన వద్దిరాజు రామచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, డి.దామోదర్ రావు, బి.పార్థసారథి రెడ్డి ఉన్నారు. లోక్సభ ఎంపీల్లో హర్సిమ్రత్ కౌర్ బాదల్ (సాద్), సరబ్జీత్ సింగ్ ఖల్సా (ఇండిపెండెంట్), అమృత్పాల్ సింగ్ (ఇండిపెండెంట్) ఉన్నారు.

## హిమాచల్‌లో వరద ప్రాంతాలలో ప్రధాని ఏరియల్ సర్వే

● వరద నష్టాన్ని స్వయంగా అంచనా వేసిన మోడీ ● ప్రకృతి బీభత్సంపై ఉన్నతాధికారులతో సమీక్ష
● ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలపై ప్రశంసలు రూ.1500 కోట్ల కేంద్ర తక్షణ సాయంగా ప్రకటన
● మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం

న్యూఢిల్లీ : భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్లు ప్రకటించారు. ఇటీవలి కుండపోత వర్షాలు, వరదలతో అపార నష్టాన్ని చవిచూసిన ఈ రెండు రాష్ట్రాల్లో క్షేత్రస్థాయి పరిస్థితిని ఆయన స్వయంగా అంచనా వేసారు.. గగనతలం నుంచి వరద బీభత్సాన్ని పరిశీలించి, అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. రాష్ట్రాలకు ముందస్తు చెల్లింపులు సహా విపత్తు నిర్వహణ నియమాల కింద అన్ని సహాయాలను అందిస్తున్నామని ప్రధానమంత్రి పేర్కొన్నారు.హెలికాప్టర్లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు.సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు.రూ.4,122 కోట్ల నష్టం :న్ 20 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ క్లౌడ్ బరస్టు, మెరుపు వరదలు, భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో రూ.4,122 కోట్ల మేరకు నష్టం జరిగిందని.. వర్షాలు, రోడ్డుప్రమాదాల్లో 370 మంది వరకూ మృతి చెందారని రాష్ట్ర ఎమర్జెన్సీ



ఆపరేషన్ సెంటర్ తెలిపింది. మృతుల్లో 43 మంది కొండచరియలు విరిగిపడి, 17 మంది క్లౌడ్బరస్టు, తొమ్మిది మంది మెరుపు వరదల్లో ప్రాణాలు కోల్పోగా.. 205 మంది వర్షాలకు సంబంధించిన ఘటనల్లో మృతి చెందారు. రాష్ట్రంలో 4 నేషనల్ హైవేస్ సహా 619 రోడ్లు మూసివేయగా, 1,748 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, 461 వాటర్ సప్లై పథకాలకు అంతరాయం కలిగింది. ఈ సీజన్లో 6,344 ఇళ్లు, 461 దుకాణాలు, ఫ్యాక్టరీలు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్నాయి.

## భారత్‌కు వ్యతిరేకంగా సెనెటర్ వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పాలన్న ఆస్ట్రేలియా ప్రధాని



వాషంగ్టన్ : భారత్కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియా లో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా ఆల్బనీస్కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. "ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్లో మనం చూడొచ్చు" అని ప్రైస్ అన్నారు.

**ఫ్రాన్స్లో రాజకీయ అనిశ్చితి.. ఓటమి పాలైన బేరూ ప్రభుత్వం :** ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై ఆల్బనీస్ స్పందించారు. "భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు.అధికారిక లెక్కల ప్రకారం.. 2023 నాటికి భారత సంతతికి చెందిన 8,45,800 మంది ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. గత దశాబ్దకాలంతో పోలిస్తే అది రెట్టింపు సంఖ్య. ఈ నిరసనల నేపథ్యంలో కమ్యూనిటీ గ్రూపులతో న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. భారత వలసదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఇక ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. ఎప్పటికప్పుడు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.



# నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా

● దుబాయ్ వెళ్లిపోవాలని నిర్ణయించుకున్న ఓలీ ● సైన్యం చేతు ల్లోకి పగ్గాలు..! ● సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేత
● అయినా ఆగని అల్లర్లు ● దాదాపు మంత్రి వర్గమంతా రాజీనామాలు ● భారతీయులకు భారత విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ

ఇంటర్నెట్డెస్క్: హిమాలయ దేశం నేపాల్లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది. సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్ లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. దాంతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది.దీనికి ముందు ప్రధాని కేపీ శర్మ ఓలీ నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్తో మాట్లాడారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ఆయన అడిగినట్లు పేర్కొన్నాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకువస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. ఓలీ రాజీనామా చేస్తే.. మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ తరుణంలోనే రాజీనామా ప్రకటన వెలువడింది.

సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్ ( లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఆందోళనల నేపథ్యంలో పలువురు మంత్రులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. ఈక్రమంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశాన్ని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం.మంగళవారం కూడా యువత పెద్దఎత్తున ఆందోళనలకు దిగారు. మాజీ ఉప ప్రధానమంత్రి రఘువీర్ మహాసేత్ నివాసంపై నిరసనకారులు రాళ్లు రువ్వుతున్నారు. నిన్న రాజీనామా చేసిన హోం మంత్రి రమేశ్ లేఖక్ నివాసానికి నిప్పంటించారు. నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా నివాసాన్ని చుట్టుముట్టారు. ఆయనకు సంబంధించిన ఆస్తులకు నిప్పు పెట్టారు. ఈ నిరసనల నేపథ్యంలో కాఠ్మాండూతో సహా దేశంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. నిరసనకారులను తరిమికొట్టేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో నిరసనకారుల్లో ఒకరు మాట్లాడుతూ.. నిన్నటి ఆందోళనల్లో మరణించిన యువత కుటుంబాలకు న్యాయం జరగాలన్నారు. అందుకుగాను కేపీ ఓలీ ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు.

పీఎం, అధ్యక్ష నివాసాలకు నిప్పు :మరోవైపు, ఈ ఆందోళనలు మరింత హింసాత్మకంగా మారుతున్నాయి. ప్రధాని ఓలీ, అధ్యక్షుడు రామ్చంద్ర పౌడెల్ ప్రైవేటు నివాసాలకు నిరసనకారులు పెద్ద ఎత్తున చేరుకుని వాటికి నిప్పు పెట్టారు. భక్తపుర్ బాల్కోట్లోని ప్రధాని ఓలీ అధికారిక నివాసాన్నీ ఆందోళనకారులు ముట్టడించేందుకు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో జరిపిన కాల్పుల్లో పలువురు గాయపడ్డారు. పలువురు మంత్రుల నివాసాలకూ నిరసనకారులు నిప్పుపెట్టారు.

వరుస రాజీనామాలు : ఈ ఆందోళనల నేపథ్యంలో దేశ మంత్రులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. నిరసనలకు నైతిక బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేశ్ లేఖక్ సోమవారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వ్యవసాయశాఖ మంత్రి రామ్నాథ్ అధికారి, నీటి సరఫరా శాఖ మంత్రి ప్రదీప్ యాదవ్ కూడా రాజీనామా ప్రకటించారు. పలువురు ఎంపీలు కూడా రాజీనామాలు సమర్పించినట్లు తెలుస్తోంది. దీంతో దేశంలో రాజకీయ సంక్షోభం నెలకొంది. ఈక్రమంలో ఓలీ దుబాయ్కు వెళ్లాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. హిమాలయ ఎయిర్లైన్స్కు చెందిన విమానం కూడా ఆయన ప్రయాణం కోసం సిద్ధం చేసినట్లు సమాచారం. వైద్య చికిత్స కోసం ఆయన దుబాయ్ వెళ్తున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఉప ప్రధానికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించారట. మరోవైపు.. దేశంలో ఉద్రిక్తతలు తీవ్రతరమైన నేపథ్యంలో అఖిలపక్ష సమావేశానికి ఓలీ పిలుపునిచ్చారు. ఈ రోజు సాయంత్రం ఆరు గంటలకు ఈ సమావేశం జరగనున్నట్లు తెలిపారు.

ఆర్మీ బ్యారక్స్కు వీఐపీలు : దేశంలోని అస్థిర పరిస్థితుల వేళ . త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఎయిర్పోర్ట్ వద్ద హెలికాప్టర్ల కదలికలు కనిపిస్తున్నాయి. అలాగే రాజధాని కాఠ్మాండూలోని ఆర్మీ బ్యారక్స్కి వీఐపీలను తరలిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండండి : పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అనేకచోట్ల ప్రభుత్వం సైన్యాన్ని మోహరించి, కర్ఫ్యూ విధించింది. దీంతో నేపాల్లోని భారతీయులకు భారత విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. ఈ ఆందోళనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో నేపాల్లో అప్రమత్తంగా ఉండాలని.. అక్కడి అధికారులు ఇచ్చిన ఆదేశాలను పాటించాలని భారత పౌరులకు సూచించింది.

"నేపాల్లో జరుగుతున్న పరిణామాలను మేము నిశితంగా పరిశీలిస్తున్నాము. కాఠ్మాండు సహా నేపాల్లోని ఇతర నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించినట్లు గమనించాం. అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము. అక్కడి అధికారుల సూచనలు అనుసరిస్తూ.. నేపాల్లోని భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలి" అని విదేశాంగశాఖ పేర్కొంది. నేపాల్ ప్రభుత్వం శాంతియుత మార్గాలు, చర్చల ద్వారా సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

కొనసాగుతున్న ఆందోళనలు : ఆందోళనల నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం అనేకచోట్ల ప్రభుత్వం సైన్యాన్ని మోహరించి, కర్ఫ్యూ విధించింది. అయినప్పటికీ నిరసనకారులు కర్ఫ్యూ ఆదేశాలను ధిక్కరిస్తూ మంగళవారం అనేక ప్రాంతాల్లో నిరసనలు కొనసాగిస్తున్నారు. నేపాల్ ప్రభుత్వ ప్రతినిధి, సమాచార, కమ్యూనికేషన్ మంత్రి నివాసానికి నిరసనకారులు నిప్పుపెట్టినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. దేశ పార్లమెంట్ ముందు అనేకమంది నిరసకారులు గుమిగూడి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపడుతున్నారు. దీంతో పోలీసులు ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేసి..పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఆపరేషన్ సిందూర్‌కు ఇస్రో సేవలు

● 400మంది శాస్త్రవేత్తలు 24 గంటలూ పనిచేసారు
● ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వివరించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్మెంట్ కన్వెన్షన్లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని చెప్పారు."ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 24 7, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలు అందించాయి" అని ఛైర్మన్ వీ నారాయణన్ అన్నారు. గగన్యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామని తెలిపారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైంది. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో కీలక పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది. ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది.ఏకంగా 40 అంతస్తుల

**భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో ఇస్రో :** అంతకుముందు ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఇటీవలె హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందని వివరించారు.

**ఆపరేషన్ సిందూర్తో కౌంటర్ :** జమ్మూకశ్మీర్లోని పహల్గాంలోకి ఏప్రిల్ 22న పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పర్యటకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడ్డారు. ఉగ్రవాదుల దాడిలో ఏకంగా 26 మంది మృతిచెందగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు చేసింది. ఈ ఘటనతో భారత్, పాక్ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది.

# దూసుకొస్తున్న దళాలు

● ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం చర్యలు ● మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యం
● ఇప్పటికే ప్రభావిత ప్రాంతాల్లో వరుసగా ఎన్‌కౌంటర్లు ● పలు ఘటనల్లో మరణించిన వందలాది మంది మావోయిస్టులు
● అయినా వెనకడుగు వేయని మావోయిస్టులు ● పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరుపతిని నియమిస్తూ మావోయిస్ట్ పార్టీ కీలక నిర్ణయం



ఛత్తీస్గఢ్ : ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం పక్కా వ్యూహాత్మక ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వరుసగా ఎన్కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. ఈ ఘటనల్లో వందలాది మంది మావోయిస్టులను మరణిస్తున్నారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.అలాంటి వేళ.. మావోయిస్టులు సైతం వెనకడుగు వేయడం లేదు. తాజాగా మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి అలియాస్ దేవ్ జి నియమించింది. ఈ ఏడాది మే 21వ తేదీ జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతమయ్యారు. దీంతో ప్రధాన కార్యదర్శి ఎంపిక అనివార్యమైంది. దాంతో తిరుపతి అలియాస్ దేవ్ జిని పార్టీ ఎంపిక చేసింది. మరోవైపు గెరిల్లా సుప్రీం లీడర్ మాడవి హిద్మా బస్తర్ కమాండర్గా బాధ్యతలు అప్పగించింది.

**తిరుపతి అలియాస్ నేపథ్యంలో :** తిరుపతి స్వస్థలం.. తెలంగాణలో కోరుట్లలోని అంబేద్కర్ నగర్. అతడు 1983లో డిగ్రీ చదువుతున్న క్రమంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్యూ) భావజాలానికి ఆకర్షితుడయ్యాడు. ఆ సమయంలో విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ నేపథ్యంలో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 1983 ఏడాది చివరిలో తిరుపతి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. దళ సభ్యుడి స్థాయి నుంచి కమాండర్గా పని చేసి అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడిగా, మిలిషియా దాడుల్లో వ్యూహకర్తగా తిరుపతి పేరు పొందారు.

**లక్ష్యం తో వెళ్తున్న కేంద్రం :** 2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో కేంద్రం వడి వడిగా అడుగులు వేస్తోంది. దాంతో మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపు నిచ్చింది. ఈ పిలుపు మేరకు పలువురు మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. దీంతో వారి పునరావాసానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే వివిధ సందర్భాల్లో మావోయిస్టులను అరెస్ట్ చేసింది.అయితే దేశంలో దాదాపుగా మావోయిస్టులు లేకుండా పోయారు. కానీ వీరి ప్రభావం ఛత్తీస్గఢ్లో అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో దండకారణ్యంలో భారీగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపడుతున్నాయి. దాంతో వారికి.. మావోయిస్టులు తారసపడుతున్నారు. దీంతో వరుసగా ఎన్కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే దండాకారణ్యంలోని అధిక భాగాన్ని భద్రతా దళాలు.. తమ చేతిలోకి తీసుకున్నాయి. అలాంటి వేళ.. మావోయిస్టులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా.. పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి అలియాస్ దేవ్ జిని ఎంపిక చేయడం గమనార్హం.

## కేరళలో అమీబిక్ మెనింగోఎన్సెఫలిటిస్ కలకలం

● నెల వ్యవధిలోనే ఐదుగురు వ్యక్తుల మరణం
● అరుదైన వ్యాధిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు



తిరువంతపురం : కేరళలోఇటీవల రోజుల్లో అరుదైన మెదడు సంబంధిత ఇన్ఫెక్షన్ ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతోంది.'అమీబిక్ మెనింగో ఎన్సెఫలిటిస్' అనే ఈ అరుదైన వ్యాధి కేవలం ఒక నెల వ్యవధిలోనే ఐదుగురు వ్యక్తుల ప్రాణాలు తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.



"ఒక్క శుభకార్యం కూడా దేశాన్ని మార్చగలదు, మొదలుపెట్టు." - దాశరథి



"తన ఉద్యోగం కాదు, దేశ సేవే తన జీవితమని నమ్మినవాడు నిజమైన దేశభక్తుడు." - వీర్ భగత్ సింగ్



"వాట్లు వేస్తూ కూర్చోవడం కాదు, మార్పు తీసుకురావడమే కర్తవ్యం." - ఉషా కిరణ్

# వైఎస్ఆర్ బతికి ఉంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునే వారు

**బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికుంటే రేవంత్ రెడ్డి అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునేవాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మేడిపండు చూడు మేలిమై ఉండును పొట్ట విప్పి చూడు పురుగులు ఉండును అన్నట్లు రేవంత్ రెడ్డి గారు నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయిందన్నారు. ఆయన తీరు ఎట్లా ఉందంటే అన్నీ వదిలేసి నడి బజార్లో నిలబడ్డట్టుంది. నిండా మునిగినోనికి నాకేముంది అన్నట్లు అబద్ధాలు, అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడు. రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే అబద్ధం కూడా ఆత్మహత్య చేసుకుంటుంది. గోబెల్స్ ని మించిపోయిండు రేవంత్ రెడ్డి. ఎల్లంపల్లి ప్రాజెక్టును మేమే కట్టామని అంటాడు. రేవంత్ కత్తెర జేబులో పెట్టుకుని తిరుగుతున్నాడు. ఏడ రిబ్బన్ కనిపిస్తే అక్కడ కత్తిరిస్తున్నాడు. నిన్న రేవంత్ రెడ్డి ప్రారంభించిన ట్యాంకులు కేసీఆర్ గారి హయాంలో ప్రారంభించినవి. ఎల్లంపల్లి ప్రాజెక్టు మేమే కట్టామంటున్నారు. మీలాగా చిప్పగా ఆలోచించి పేర్లు మార్చాలని అనుకోలేదు. నీలాగా దిక్కుమాలిన దివాలా కోరు రాజకీయాలు కేసీఆర్ గారు పాల్పడలేదు. టీఆర్ఎస్ వచ్చిన తర్వాత నీటిపారుదల శాఖ మంత్రిగా నేనే ఉన్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి పూర్తి కాలేదు. ఆర్అండ్ఆర్ పూర్తి కాలేదు. ల్యాండ్ అక్విజేషన్ పూర్తి కాలేదు. గ్రామ ప్రజలను ఖాళీ చేయించలేదు. టీఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టును 2052 కోట్లతో పూర్తి చేసి 2016లో పూర్తిస్థాయిలో 20 టీఎంసీల నీళ్లు నింపాము. మేము నీలాగా చిల్లర రాజకీయాలకు పోలేదు.. నిన్న నువ్వు చేసిన శంకుస్థాపన కూడా మేము నిర్మించిన కాళేశ్వరం నీళ్లనే తీసికెళ్తున్నావ్. ఎల్లంపల్లి కెపాసిటీ 20 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ మూడు టీఎంసీలు. మిగిలిన 17 టీఎంసీల్లో సాగు ఆయకట్టు 1,65,000 ఎకరాలు అంటే 12 టీఎంసీలు పోతాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తికి ఆరున్నర టీఎంసీలు. మంచిర్యాల నియోజకవర్గంలో గూడెం లిఫ్టు మూడు టీఎంసీలు. లోకల్లో రామగుండం లిఫ్ట్ కు ఒక టీఎంసీ వాడుకుంటాం. దానికి సామర్థ్యం కంటే ఎక్కువ వాడుతున్నాం ఇప్పటికే. ఎల్లంపల్లి కెపాసిటీకి మించి మరో 20 టీఎంసీలు హైదరాబాద్ కి ఎలా తెస్తావు రేవంత్ రెడ్డి? ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నావ్ రేవంత్ రెడ్డి? ఎందుకు గోబెల్స్ ప్రచారం? ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవాన్ని తగ్గిస్తున్నావు.. ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్ కు నీళ్లు గాలిలో వస్తున్నాయా ? ఎల్లంపల్లిలో మేడారం దగ్గర మోటర్లు ఆన్ చేస్తే మేడారం రిజర్వాయర్లో పడతాయి.. లక్ష్మీ పంప్ హౌస్ ఆన్ చేస్తే వరద కాలువలో పడతాయి. అక్కడి నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయి. మిడ్ మానేరు నుండి అనంతగిరి రిజర్వాయర్కు వస్తాయి. అక్కడనుండి రంగనాయక సాగర్ కు వస్తాయి.. రంగనాయక సాగర్ నుండి మళ్లీ మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్ కు వస్తాయి. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు దాకా కూడా కెనాల్ గాని, గ్రావిటీ కెనాల్ కానీ, రిజర్వాయర్లు గాని, సబ్ స్టేషన్లు గాని, పంప్ హౌస్ లు గాని అన్నీ నిర్మించింది బీఆర్ఎస్ యే. కాళేశ్వరంలో భాగంగానే నిర్మించాము.. కేసీఆర్ ముందు చూపుతో హైదరాబాద్ మంచి నీటి కోసం మల్లన్న సాగర్లో స్లూయిస్ కూడా నిర్మించి పెట్టిండు. గండిపేట దగ్గర కొబ్బరికాయ కొట్టేసమంటే ఆ గండిపేటకు హిమాయత్ సాగర్ కి వచ్చే నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు.. అది కాళేశ్వరం మోటార్ల ద్వారా వచ్చే నీళ్లు. అని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్ లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్, 203 కిలోమీటర్ల టన్నెలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్. ఈ 15 రిజర్వాయర్లలో ఒక రిజర్వాయర్ మల్లన్న సాగర్. ఇది కాళేశ్వరంలో అంతర్భాగము కాళేశ్వరం కోసం ఖర్చు చేసిన 93 వేల కోట్లలో నిర్మించింది మల్లన్న సాగర్.. కామన్ సెన్స్ లేకుండా మాట్లాడితే ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవం తగ్గుతుంది రేవంత్ రెడ్డి. అని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలను కూడా తన విజయంగా చెప్పుకుంటాడు.. కేసీఆర్ గారు నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ పెట్టి ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి చేస్తే కేవలం కాగితం ఇచ్చి ఈ ఉద్యోగాలు నేను ఇచ్చిన అని చెప్పుకుంటున్నాడు రేవంత్ రెడ్డి. ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్ లు కట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. టన్నెల్సు, సబ్‌స్టేషన్లు, కెనాల్స్ పూర్తి చేసింది బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బటన్ నొక్కి సీతారామ ప్రాజెక్టు మేమే నిర్మించినమని చెప్పుకుంటున్నారు.. రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ దగ్గర మీ మంత్రులే నీళ్లు విడుదల చేసి నెత్తి మీద చల్లుకుంటున్నది నిజం కాదా.. ఒకరు ఏమో కాళేశ్వరం తిట్టుడు మరొకరు కాళేశ్వరం మొక్కుడు.. 7000 కోట్లతో నువ్వు ప్రారంభించబోతున్న ఈ పథకం కాళేశ్వరం నీళ్లతో కాదా.మల్లన్న సాగర్ కట్టింది వైయస్ రాజశేఖర్ రెడ్డి అంట.. మల్లన్న సాగర్ 2008,2009లో రాజశేఖర్ రెడ్డి కట్టిండు అని అంటున్నాడు.. అనంతగిరి 1.70టీఎంసీ, ఇమాంబాద్ రిజర్వాయర్ 1.5 టీఎంసీ, తడకపల్లి రిజర్వాయర్ 1 టీఎంసీ, తిప్పారం రిజర్వాయర్ 1 టీఎంసీ అన్ని కలిపి ఐదు టీఎంసీలే.. ఐదు టీఎంసీలు మాత్రమే ప్రాణహిత చేవెళ్ల డీపీఆర్ లో ప్రతిపాదించారు.. మల్లన్న సాగర్ కెపాసిటీ 50 టీఎంసీలు.. కేంద్ర ప్రభుత్వానికి 2008లో డీపీఆర్ పంపితే 2012లో డీపీఆర్ ను తిప్పి పంపింది సీడబ్ల్యూసీ. ఈ ఐదు టి.ఎం.సీల సామర్థ్యంతో 16 ఎకరాలకు నీళ్లు పారవు. రిజర్వాయర్లకు కెపాసిటీ పెంచుకోండి అని డీపీఆర్ ను రిజెక్ట్ చేసింది సీడబ్ల్యూసీ.

రాజశేఖర్ రెడ్డి గారు బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తలదించుకునేవాడు.. సాగునీటి అవసరాల కోసం కేసీఆర్ గారు 50 టీఎంసీల మల్లన్న సాగర్ నిర్మించారు. ఇదే రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ కట్టవద్దని 48 గంటలకు దీక్ష చేసిండు.. 2016లో మల్లన్న సాగర్ కట్టాలంటే ప్రజలందరూ రెఫరండం తీసుకుని కట్టాలని దీక్ష చేసిండు అప్పుడు రేవంత్ రెడ్డి.. మల్లన్న సాగర్ కడితే ఆ ప్రాజెక్టు కింద ఒక్కొక్క రైతుకు రెండు ఎకరాలు పండే భూమిని ఇవ్వాలి అని అన్నాడు.. మూసిలో దాదాపు 300 ఇళ్లు ఖాళీ చేపించిండు రేవంత్ రెడ్డి.. అడ్డుకునే తెలివి నీది రేవంత్ రెడ్డి మల్లన్నసాగర్కు అడ్డం పడ్డది నువ్వు.. మల్లన్న సాగర్ లో ప్రజలందరినీ ఒప్పించి మెప్పించి 99 శాతం ప్రజలు కాన్సెంట్ అవార్డు ఇష్టపూర్వకంగా ఇచ్చారు.. మూసిలో మొన్న 300 ఇళ్లను కూలగొట్టిన రేవంత్ రెడ్డి.. చివరికి కేసీఆర్ గారు కట్టించిన డబల్ బెడ్ రూములు మాత్రమే వాళ్ళకి ఇచ్చి ఒక రూపాయి కూడా ఇవ్వలేదు.. మల్లన్న సాగర్లో భూమి కోల్పోయిన వారికి అమ్ముకునే హక్కులతో కూడిన 250 గజాల్లో సొంత ఇంటిని కట్టించినం రేవంత్ రెడ్డి మేము.. రెండున్నర లక్షల ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ఇచ్చినం. 18 దాటిన వారికి కూడా నష్టపరిహారం ఇచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వం. మూసిలో ఖాళీ చేయించిన వారికి 25 వేల చెక్కు ఇచ్చిండు.. ఆ చెక్కులు కూడా బౌన్స్ అయినయ్.. కేసీఆర్ గారు దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్న సాగర్ నిర్వాసితులకు కట్టించాడు.. మూసి నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి.. నువ్వు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ గారు ఒక దీక్షతో మల్లన్న సాగర్ కట్టిండు. మల్లన్న సాగర్ ఈరోజు హైదరాబాదుకి, రైతులకు ఒక వరంగా మారింది.. నోరు ఉంది కదా అని గావుపెట్టినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావు.. నిజాలు అబద్ధాలు కావు.. మల్లన్న సాగర్ కాళేశ్వరంలో భాగం కాదన్న విషయాన్ని అబద్ధంగా మార్చే ప్రయత్నం చేస్తున్నావు రేవంత్ రెడ్డి..

హైదరాబాదుకు బీఆర్ఎస్ ఒక చుక్క మంచినీళ్లు తేలేదు అని మరో అబద్ధం చెప్పిండు రేవంత్ రెడ్డి.. మంచినీటి కోసం హైదరాబాదులో నీటి యుద్ధాలు జరిగేది. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత 7,000 కోట్లను హైదరాబాద్ మంచినీటి కోసం ఖర్చు చేశాం. మీరు ఎల్లంపల్లి నుండి హైదరాబాదుకు తెచ్చే మంచినీటి పథకం 2008లో ప్రారంభమై ఏడేళ్లయినా పూర్తి కాలేదు.. ఎల్లంపల్లి నుండి హైదరాబాదుకు మంచినీళ్లు తెచ్చే లైన్ లో రైల్వే, మిలిటరీ ల్యాండ్ల పర్మిషన్లు పెండింగ్ ఉంటే రెండు సంవత్సరాల్లో రైల్వే అధికారులను, మిలిటరీ అధికారులను ఒప్పించి మెప్పించి హైదరాబాద్కు వాటర్ సప్లై స్కీమ్ను పూర్తి చేశాము. కృష్ణ ఫేజ్ 4 పనులను కూడా పూర్తి చేసి కృష్ణ నీళ్లను కూడా హైదరాబాద్ తెచ్చింది కేసీఆర్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 56 రిజర్వాయర్లు, 2600 కిలోమీటర్ల పైప్ లైన్లు వేసినం..ఓఆర్ఆర్ ఫేస్ వన్, ఫేస్ టూలో 2000 కోట్లు ఖర్చు చేసి ఓహెచ్ఎస్ఆర్ పైపులైన్లు వేసాము. నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి కూడా నీళు తీసుకోవాలని.. భవిష్యత్తులో వందేళ్ల కోసం నాగార్జునసాగర్ నుండి 60 టీఎంసీల నీళ్లు తీసుకోవాలని సుంకిశాలను ప్రారంభించినం. మీరు ప్రాణహిత చేవెళ్ల రంగారెడ్డి జిల్లాలో పెట్టింది 1,50,000 ఎకరాలకే..పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఆరు లక్షల 50వేల ఎకరాలకు మేము ప్రతిపాదించాము.. వికారాబాద్, పరిగి, తాండూర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో లేవు.. కృష్ణా నదిలో నీటి వాటా కోసం రంగారెడ్డి కృష్ణ పరివాహక ప్రాంతంలో వస్తుంది.. సప్లమెంటేషన్ చూపిస్తే ట్రిబ్యునల్ ముందు మన వాదన వీగిపోయే అవకాశం ఉంటుందని. కృష్ణ నదిలో మాకు వాటా ఉందని గ్రావిటీ ద్వారా ఉద్దండపూర్ రిజర్వాయర్ నుండి 6.5లక్షలు ఎకరాలకు నీళు ఇచ్చే ప్రతిపాదన చేశాం.2014లో అసెంబ్లీలో బిల్లుపై చర్చలో రేవంత్ రెడ్డి గారు ఏమన్నరో చూద్దాం.. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం 5000 కోట్లు ఖర్చు చేసి తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నాడు..నిన్నేమో 2008-09లో మల్లన్న సాగర్ రాజశేఖర్ రెడ్డి కట్టిండు అని మరో అబద్ధం చెపుతున్నాడు..

సెక్రటేరియట్ కి కూడా పునాదిరాళ్లు నేనే మోసా అంటాడేమో. అమరవీరుల స్థూపానికి కూడా నేనే మేస్త్రి అని అంటాడు.. జిల్లాల్లో కట్టిన కలెక్టరేట్లను కూడా కాంగ్రెస్ కట్టిందని అంటే కూడా ఆశ్చర్యపోవాల్సిందే లేదు.. ఎక్కువ మాట్లాడితే చార్మినార్ కూడా మా తాత కట్టిండు అని చెప్పుకుంటాడు.. అధికార మదంతోనో, ధన బలంతోనో తిమ్మినిబమ్మిని చేద్దామని చూస్తే జనం సహించరు తిప్పికొడతారు. జనం బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.. మంచి పనులు చేస్తే మేము సహకరిస్తాం.

కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు గనుక మల్లన్న సాగర్ 50 టీఎంసీలతో నిర్మించిండు కాబట్టే నువ్వు హైదరాబాద్కి నీళ్లు తేగలుగుతున్నావ్.

152 మీటర్లకు అగ్రిమెంట్ ఉండంగా కూడా మేడిగడ్డకు ఎందుకు పోయారని ఉత్తంకుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి అన్నారు..

ఈరోజు వారే నిజము ఒప్పుకున్నారు. తుమ్మిడిహట్టి వద్ద 148 మీటర్లకు అగ్రిమెంట్ ఉంది అని అంటున్నారు.. గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయి అన్నారు కదా తెచ్చి చూపించండి.. 148 మీటర్ల వద్ద బ్యారేజీ కడితే కేవలం 50 టీఎంసీల కంటే మనం ఎక్కువ తీసుకోలేము అని హరీష్ రావు అన్నారు.

# నేను మళ్ళీ చెప్తున్నా..

● ఫార్ములా-ఈ రేసు కేసు ఓ లొట్టపీసు కేసు
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేను మళ్ళీ చెప్తున్నా, ఫార్ములా-ఈ కేసు ఒక లొట్టపీసు కేసు," అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ విషయంలో తాను ఇక్కడే ఉంటానని, ఎవరైనా వచ్చి లై డిటెక్టర్ పరీక్ష చేసుకోవచ్చని ఆయన సవాలు విసిరారు. హైదరాబాద్‌కి ఫార్ములా-ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని, అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. "సీఎం, నేను ఇద్దరం కలిసి లై డిటెక్టర్ పరీక్షను టీవీ ఛానల్ ముందు ఎదుర్కొందాం," అని సవాలు విసిరారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## రాష్ట్రం లో భారీ స్థాయిలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో చీఫ్ ఇంజనీర్ల, సూపెరింటెండింగ్ ఇంజనీర్లతో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ వీడియో కాన్ఫరెన్స్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో నానాటికి పెరుగుతున్న గృహ, పారిశ్రామిక విద్యుత్ వినియోగాలకు తోడు, ఈ వానా కాలం పంటల సీజన్ లో వ్యవసాయ వినియోగం కూడా భారీగా పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో గ్రామీణ జిల్లాల విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా వుంటూ, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ ఆదేశించారు. తాజాగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నీటి లభ్యత రాష్ట్ర వ్యాప్తంగా వానా కాలం పంటల సాగు గణనీయంగా పెరుగుతుంది. గత ఏడాది ఇదే సీజన్ తో పోల్చుకుంటే విద్యుత్ వినియోగం దాదాపు 50 శాతానికి మించి నమోదవుతుంది. ప్రధానంగా దక్షిణ డిస్కం పరిధిలోని జిల్లాల్లో దాదాపు రెట్టింపు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతున్నది. మరీ ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో గతేడాది సెప్టెంబర్ ఒకటవ తేదీన 13.6 మిలియన్ యూనిట్లుగా వున్న వినియోగం ఈ ఏడాది అదే రోజున 33.82 మిలియన్ యూనిట్ల వినియోగంతో దాదాపు 14. 8 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఇదే విధంగా పలు జిల్లాల్లో వినియోగం భారీగా పెరుగుతున్నదన్నారు. దక్షిణ డిస్కం పరిధిలో, ఈ ఏడాది అదనంగా దాదాపు 26 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు మంజూరు చేయడం జరిగింది. ప్రస్తుతం గ్రామీణ జిల్లాల్లో 4.92 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు వున్నాయి. ఎక్కడైనా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లో సమస్యలు ఏర్పడితే, వెంటనే మార్చేందుకు గాను తప్పనిసరిగా ప్రతి సర్కిల్ పరిధిలో తగినన్ని డిటీఆర్ లు రోలింగ్ స్టాక్ లో అందుబాటులో ఉండేలా చూడాలని సీఎండీ సూచించారు. విద్యుత్ అధికారులు తరచుగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ విద్యుత్ సామాగ్రి స్టోర్స్, ట్రాన్స్ ఫార్మర్ రిపేరింగ్ సెంటర్స్ విధిగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డా నరసింహులు, శివాజీ, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## కేసీఆర్ అజెండాయే .. జాగృతి జెండా



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు.అనంతరం కవిత మాట్లాడుతూ.. "ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉప రాష్ట్రపతిగా ఎన్నికైతే ఆ పదవికి వన్నె తెస్తారు' అని కవిత అన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనే ఉద్యమకారులకు గుర్తింపు

● స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి
● ఎల్.బి. స్టేడియంలో ఘనంగా కాళోజి జయంతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కవి తెలంగాణ ఉద్యమ కారుడు స్వాతంత్ర సమరయోధుడు పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజి నారాయణరావు గారి 111వ జయంతి సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ,కాళోజి నారాయణరావ్ తన జీవితాంతం ప్రజా సంఘాలతో మమేకమై సామాజిక సమస్యలపై ప్రాంతీయ వివక్షతలపై నిరంతరం తన రచనలతో జనాన్ని జాగృతం చేసిన ప్రజల మనిషని మన దగ్గర ఉండదుఅన్నారు. తన కలం గళం తో ప్రజా గొంతుకలా నిలబడ్డ ఉద్యమ ప్రతిధ్వని కాళోజి అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు దమన నీతికి అరాచకత్వానికి వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయప్రధాని పీవీ నరసింహారావుకి అత్యంత సన్నిహితుడైన కాళోజి నారాయణరావుకి పద్మ విభూషణ్ తో కాంగ్రెస్ ప్రభుత్వం సత్కరించిందని అన్నారు. ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కాలన్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఆలోచనల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈరోజు ఘనంగా వారికి నివాళు లు అర్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్‌లో ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టడం జరుగుతుందనిహనుమకొండ పట్టణంలో కాళోజి కళాక్షేత్రం పేరిట బ్రహ్మాండమైన ఆడిటోరియం నిర్మించడము జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, రవీందర్,సుజాత, పద్మావతి, ఇంజనీర్ అశోక్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్లు కేశవ్ భట్కర్,కల్యాణి, పి.ఆర్.ఓ. సురేష్ జాలేరు, కోచ్ లు, కార్యాలయ సిబ్బంది నాలుగో తరగతి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# గ్రూప్-1 అవకతవకలపై జుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ ● విద్యార్థుల ఆకాంక్షల మేరకు తప్పకుండా తిరిగి పరీక్ష నిర్వహించాలి
● హైకోర్టు కమిషన్ గుర్తించినట్లుగా అవకతవకలు జరిగినాయనే విషయాన్ని ప్రభుత్వం అంగీకరించాలి
● టీఎస్పీఎస్సీ అవినీతి, పరీక్షల అస్తవ్యస్త నిర్వహణపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి
● సిట్టింగ్ హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :గ్రూప్ వన్ పరీక్షల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పాల్పడిన అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు కురిపించారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ అశోక్ నగర్ దాకా వచ్చి హామీ ఇచ్చారు. ఈ మాటలు నమ్మి అనేకమంది నిరుద్యోగ విద్యార్థులు తమ తలరాతలు మారుతాయని, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని భావించి, తమ కుటుంబాలతో పాటు ఇతరుల కుటుంబాలను కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయించారు. కానీ, వారి ఆశలను అడియాశలు చేస్తూ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శతాబ్దంలోనే అతిపెద్ద మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రశ్న పత్రం లీక్ అయిన వెంటనే, తప్పును సరిదిద్దడం కోసం పరీక్షను రద్దు చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఈ ప్రభుత్వం 500 పోస్టులకు కేవలం 63 పోస్టులు మాత్రమే కలిపి, గ్రూప్-1 నోటిఫికేషన్ పేరిట అడ్డగోలుగా పరీక్షలు నిర్వహించి అవకతవకలకు పాల్పడింది. జీవో నెంబర్ 29 ద్వారా ఈసీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. ఆ తర్వాత పరీక్ష నిర్వహిస్తే అందులో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని, కేవలం కొన్ని సెంటర్ల విద్యార్థులకే అధిక మార్కులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏపీపీఎస్సీలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అన్యాయం జరిగిందని ఆయన చెప్పారు.

**హైకోర్టు చారిత్రక తీర్పు, జ్యుడీషియల్ కమిషన్‌తో విచారించాలి :** నిరుద్యోగులు ఈ విషయాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు ఎంత చెప్పినా పట్టించుకోకుండా పెడచెవిన పెట్టారు. మూర?ంగా ముందుకు పోయిన ప్రభుత్వంపై విద్యార్థులు న్యాయపోరాటం చేశారు. ఈరోజు హైకోర్టు జరిగిన తప్పులన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఒక చారిత్రక తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా కేటీఆర్, "కేవలం బేషజాల కోసం గలీజ్ రాజకీయం చేయకండి, ఈగోకు పోయి నిరుద్యోగులకు నష్టం చేయకండి. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఈ విద్యార్థులు వేసిన ఓట్ల వల్లేనని గుర్తించండి" అని అన్నారు. ప్రభుత్వం కేవలం రీవాల్యుయేషన్‌కు పోకుండా, గతంలో తప్పు చేసిన వారి చేతికే మళ్లీ సమస్యను అప్పజెప్పకుండా తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన విధంగా అవకతవకలు జరిగాయని గుర్తించాలని, టీఎస్‌పీఎస్సీ అవినీతి, పరీక్షల అస్తవ్యస్త నిర్వహణపై జ్యుడీషియల్ కమిషన్ వేయాలని ఆయన కోరారు. అదే సమయంలో, స్వయంగా రాష్ట్ర హైకోర్టు గ్రూప్ వన్ పరీక్షల్లో అవకతవకలు అక్రమాలు జరిగినట్లు గుర్తించిన నేపథ్యంలో, టీఎస్పీఎస్సీ అవినీతిపై సిట్టింగ్ హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరపాలని ఆయన కోరారు.

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయండి:** మొత్తం వ్యవహారంలో అన్యాయం చేసిన బ్రోకర్లు, దోషులు బయటకు రావాలని, ఎవరు ఉద్యోగాలు అమ్ముకున్నారో తేలాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇస్తుందో తేల్చాల్సిన అవసరం ఉందని, ఒక్కో మంత్రి ఒక్కో నెంబర్ చెబుతున్నారని, ముఖ్యమంత్రి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని పదేపదే అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల విషయంలో నిజాలు తేలడం కోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎవరు, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్న విషయం ప్రజలకు తెలియాలని, గత పదేళ్లలో తాము ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నిజాలు ప్రజలకు తెలియాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ విద్యార్థులకు ఒక్క సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట వాస్తవమైతే, ఈ అంశంపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. "గతంలో రెండు ఉద్యోగాలు ఊడగొట్టి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రాహుల్ గాంధీకి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. తెలంగాణ ప్రజల ఓట్లతోనే మీకు, రేవంత్ రెడ్డికి రెండు ఉద్యోగాలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తుంచుకుని తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయండి. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను ఇవ్వండి. ఇప్పటిదాకా మీరు కేవలం 6,000 ఉద్యోగాలు మాత్రమే నింపారు, కానీ 60 వేల ఉద్యోగాలని అబద్ధాలు చెబుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంలో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. గ్రూప్-1 పరీక్షలలో అవకతవకలు, తప్పుడు పద్ధతులు హైకోర్టు తీర్పుతో బయటపడ్డాయని కేటీఆర్ అన్నారు. పరీక్ష కేంద్రాల కేటాయింపు, ఫలితాల ప్రకటనలో అన్యాయం జరిగినప్పటికీ, ప్రభుత్వం విద్యార్థుల వినతులను పట్టించుకోలేదని ఆయన అన్నారు. గతంలో ప్రశ్నాపత్రం లీక్ ఘటన వెలుగులోకి వచ్చినప్పుడు కేసీఆర్ వెంటనే పరీక్షను రద్దు చేసి న్యాయం చేశారని గుర్తు చేశారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత ప్రభుత్వం ఇచ్చిన 500 గ్రూప్ వన్ పోస్టులకు 63 మాత్రమే జతపరిచి, అడ్డగోలుగా నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు నష్టపోయారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని, కొద్ది సెంటర్లకే అధిక మార్కులు వచ్చిన వాస్తవాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గ్రూప్ వన్ పరీక్షల్లో జరిగిన అవకతవకల పైన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రభుత్వానికి నిరుద్యోగులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా మూర?ంగా ముందుకు పోయిందన్నారు. విద్యార్థులు చెప్పిన ప్రతి అక్రమాలను అవకతవకలను ఈరోజు హైకోర్టు పరిగణలోకి తీసుకొని ఈ మొత్తం వ్యవహారం మీద హైకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చిందని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారం వదిలి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. రీ-వాల్యుయేషన్ పేరిట మళ్లీ తప్పు చేసిన అధికారులకే బాధ్యత అప్పగించకుండా, కొత్తగా గ్రూప్-1 పరీక్షను తిరిగి నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**విద్యార్థుల పోరాటానికి కేటీఆర్ అభినందనలు :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలపై అలుపెరగని పోరాటం చేసిన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ పోరాటంలో విద్యార్థులపై ప్రభుత్వం అణచివేతకు పాల్పడిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులపై పెట్టిన అన్ని అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. నిరుద్యోగుల న్యాయ పోరాటాన్ని అణచివేయడం అనేది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన హెచ్చరించారు.

# సంపులో దిగి ముగ్గురు మృతి

● ఒకరికి తీవ్ర అస్వస్థత ● సంపులో విషవాయువు ఏర్పడిందంటున్న ప్రజలు ● కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు



భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మిషన్ భగీరథ సంపు మృత్యుకుహరమై ముగ్గురిని బలిగొన్నది. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మంగళవారం జరిగింది. మండల పరిధిలోని ఉంజుపల్లి గ్రామ శివారులో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు గుత్తేదారు నిర్మిస్తున్న సంపులో ఒక అడుగు మేర నిలిచిన నీళ్లను బయటికి తోడేందుకు సంపులోకి దిగిన నిర్మాణ కూలీలు శ్వాస ఆడక మృతి చెందారు. సంపు పైభాగాన స్లాబ్ వేయడానికి ఏర్పాట్లు చేసి లోపల ఉన్న నీరు తీసేందుకు లింగాపురం పాడుకు చెందిన దినసరి కూలీ నీలం తులసి రామ్ సంపులోకి దిగి శ్వాస ఆడక అస్వస్థతకు గురి అవ్వడం గమనించి అక్కడే ఉన్న మిగతా నిర్మాణ కూలీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెరవలికి చెందిన తాడిగడప ఇస్సాకు, కాకినాడకు చెందిన అన్నారి అప్పలరాజు, ఉంజుపల్లి గ్రామస్తుడు కాకా మహేష్ లు తులసీరామ్ ను కాపాడడానికి సంపలోకి దిగగా వారు కూడా అస్వస్థతకు గురవడంతో అక్కడే ఉన్న మిషన్ భగీరథ ఏఈ, గ్రామస్తులు కలసి వారిని బయటికి తీశారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా కాక మహేష్, తులసి రామ్ లు మృతి చెందారు. అప్పలరాజు, ఇస్సాకులకు చికిత్స అందించి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు. మార్గమధ్యంలో ఇస్సాకు మృతిచెందారు. మృతులలో కాక రాంబాబుకి భార్య ముగ్గురు పిల్లలు, తులసి రామ్ కి భార్య ముగ్గురు పిల్లలు, ఇస్సాకుకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారందరూ శోకసంద్రంలో మునిగిపోయారు. సంపులో ఏర్పడిన విషవాయువు వల్లనే ఈ దుర్ఘటన జరిగి ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐలు నర్సిరెడ్డి, కేశవ్ లు హుటాహుటిన తమ సిబ్బందితో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆసుపత్రిలో పరిస్థితిని సమీక్షించి, సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని చూసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాక రాంబాబు, నీలం తులసిరామ్ ల మృతదేహాలకు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ శవ పరీక్ష నిర్వహించారు. ఇస్సాకు మృతదేహం భద్రాచలం ఏరియా హాస్పిటల్ మార్చురీలో భద్రపరిచా రు.

**-అధికారుల నిర్లక్ష్యం కూలీలకు శాపం** : మిషన్ భగీరథ పనుల్లో అధికారుల ఆలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. గత కొద్ది సంవత్సరాల క్రితం మామిడిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ వేస్తున్న క్రమంలో అధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కొండయ్య అనే ఒక కార్మికుడు మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఇప్పుడు కూడా అదే అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ముగ్గురు కూలీలకు శాపమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంతో ముగ్గురు మృతి చెందిన తర్వాత ఏం చేయాలో అని మళ్లీ గుల్లలు పడుతున్నారు.

**-మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి** : గుంజుపల్లి సంపులో పడి మృతి చెందిన ముగ్గురు కూలీలకు ప్రభుత్వం తరఫున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కూలి పని జీవనాధారంగా బతుకీడుస్తున్న ఆ కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయాయని కాబట్టి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పిల్లల చదువులకు సహాయం చేయాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వెలిగిపోయిన దీపాలతో శోకసంద్రంలో మునిగిన కుటుంబాల్లో మిషన్ భగీరథ సంపు చీకటిని నింపింది. సహాయం చేయడానికి వచ్చిన కుటుంబాలకు కూడా దారి చూపాలని, ఈ కుటుంబాలను మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత గుత్తేదారు ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆరంభమైన 'మినీ కప్'

# సంబరం

## 8 జట్ల నడుమ ఆసియా కప్ 2025

## రెండు విభాగాలుగా ఆట ఆరంభం

## ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధమైన భారత్




**మంగళవారం నుంచి 'మినీ కప్' సంబరం ఆసియా కప్ 2025 టోర్నీ మొదలైంది. ఇప్పటికే ప్లేయర్లంతా సిద్ధమై వేదిక వద్దకు చేరుకున్నారు. ఎనిమిది జట్లు తలపడే ఈ టోర్నీలో ప్రతి క్రికెటరూ కీలకమే. కానీ, ప్రతి టీమ్‌లోనూ కనీసం ఒక్క ప్లేయరైనా ప్రభావం చూపించడం ఖాయమనేంతస్థాయి ఆటతీరు ప్రదర్శించిన వారూ లేకపోలేదు. ఈ క్రమంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌ను గెలవడానికి భారత జట్టు చాలా స్ట్రాంగ్ పోటీదారుగా ఉంది. అయితే, ఛాంపియన్‌గా మారడం అంత ఈజీ కాదు. ప్రతి టీమిండియా ప్లేయర్‌కు ప్రాబ్లమ్స్ క్రియేట్ చేసే అవకాశాలు లేక పోలేదన్నది వాస్తవం. భారత జట్టుకు ఒకటి కాదు, మొత్తం 11 మంది ఆటగాళ్ల నుండి ముప్పు పొంచి ఉందని. ఈ రిపోర్ట్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయగల 11 మంది స్పిన్ బౌలర్లు ఉన్నారన్నది క్రీడా పండితుల మాట. మరి మరిన్ని వివరాలలోవెళితే**

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 09న ప్రారంభమైంది. ఇప్పటికే టీమిండియా ఆటగాళ్లు దుబాయ్ చేరుకున్నారు. టీమిండియా గ్రూపు ఏ లో ఉంది. గ్రూపులో ఏ కి సంబంధించి లీగ్ దశ మ్యాచ్ లు అన్ని కూడా దుబాయ్ లోనే జరుగనున్నాయి. గ్రూపు బీకి సంబంధించిన మ్యాచ్ లు అబుదాబీలో జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్ కూడా దుబాయ్ జరుగనుండటం విశేషం. అయితే ఇప్పటికే టీమిండియా జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా కొత్తగా మరో ఇద్దరూ ప్లేయర్లు జట్టుతో చేరనున్నారు. వారిలో ఇద్దరూ వికెట్ కీపర్లే ఉండటం విశేషం. మరోవైపు టీమిండియా ఆటగాళ్లలో శుబ్ మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లు ఇప్పటికే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఫిట్ నెస్ టెస్టులు ఏ ్రా ర్తి చేసుకున్నారు. విం గ తా ఆటగాళ్లు మాత్రం యోయో, బ్రాంకో టెస్టులను పూర్తి చేయలేదు.

**ధృవ్ జురెల్ స్థానంలో ఇద్దరు వికెట్ కీపర్లు**

అయితే బీసీసీఐ వారికి ఈ టెస్టులను నిర్వహించదని టాక్ వినిపిస్తోంది. టీమిండియా వికెట్ కీపర్ ధృవ్ జురెల్ స్థానంలో ఇషాన్ కిషన్, అభిషేక్ పొరెల్ వీరిద్దరిలో ఒకరిని దుబాయ్ కి పంపిస్తారట. ధ్రువ్ జురెల్ డెంగ్యూ తో బాధపడుతున్నట్టు సమాచారం. ఇందులో ఎంత వరకు వాస్తవం అనేది తెలియదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే టీమిండియా కెప్టెన్ గా సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ గా శుబ్ మన్ గిల్ ని ఎంపిక చేశారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి,




అర్ష్ దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రాణా ఎంపికయ్యారు. వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్ సెలెక్ట్ అయ్యారు. వాస్తవానికి ఇషాన్ కిషన్ కంటే కూడా అభిషేక్ అద్భుతంగా కీపింగ్ అండ్ బ్యాటింగ్ చేయనున్నట్టు సమాచారం.

**అదృష్ట ఆటగాడిగా జురెల్**

టీమిండియా కి ధృవ్ జురెల్ అదృష్ట ఆటగాడిగా పేర్గాంచాడు. అయితే ఇటీవల టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ గాయపడినప్పుడు ధ్రువ్ జురెల్ ఆడగా.. ఆ మ్యాచ్ విజయం సాధించాడు. టీమిండియాలో అన్ని ఫార్మాట్లలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న జురెల్ టీమిండియాకే అదృష్టమంతమైన ఆటగాడిగా మారుతున్నాడు. టెస్ట్ క్రికెట్ లో జురెల్ ఇప్పటివరకు 5 టెస్ట్ మ్యాచ్ లు ఆడాడు. అయితే ఆడిన ప్రతీ మ్యాచ్ లో కూడా టీమిండియా విజయం సాధించడం విశేషం. ఈ నేపథ్యంలోనే ధ్రువ్ జురెల్ డెంగ్యూ కారణంగా ఆసియా కప్ కి దూరం అవుతున్నాడని.. అతని స్థానంలో ఇషాన్ కిషన్, అభిషేక్ పొరెల్ లో ఒకరు వస్తారని వార్త ఇప్పుడు వైరల్ గా మారుతోంది

### భారత్‌కు ప్రమాదకరమైన 11 మంది స్పిన్నర్లు

**1. రషీద్ ఖాన్ (అఫ్గానిస్తాన్) :** ఆసియా కప్‌లో భారత జట్టుకు అతిపెద్ద ముప్పు అఫ్గానిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నుండి ఉంది. గత కొంతకాలంగా రషీద్ మంచి ఫామ్‌లో లేనప్పటికీ, ఇప్పుడు అతని ఆట మళ్లీ మొదలైంది. టీ20 ట్రై సిరీస్‌లో 4 మ్యాచ్‌లలో 9 వికెట్లు తీసి ఇది నిరూపించుకున్నాడు.

**2. నూర్ అహ్మద్ (అఫ్గానిస్తాన్) :** రషీద్ ఖాన్ శిష్యుడిగా పిలిచే నూర్ అహ్మద్ భారత జట్టుకు రెండో పెద్ద ముప్పు. ఈ ఆటగాడు తన వేగవంతమైన స్పిన్‌కు ప్రసిద్ధి చెందాడు. టీ20 ట్రై సిరీస్‌లో నూర్ అహ్మద్ 3 మ్యాచ్‌లలో 5 వికెట్లు తీశాడు.

**3. మహమ్మద్ నవాజ్ (పాకిస్థాన్) :** ఆసియా కప్‌లో భారత జట్టుకు మూడో అతిపెద్ద ముప్పు మహమ్మద్ నవాజ్. పాకిస్థాన్‌కు చెందిన ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతను ట్రై సిరీస్ ఫైనల్‌లో అఫ్గానిస్తాన్‌ను ఓడించాడు. నవాజ్ 5 మ్యాచ్‌లలో 10 వికెట్లు తీశాడు. ఫైనల్‌లో 5 వికెట్లు కూడా పడగొట్టాడు.

**4. అబ్రార్ అహ్మద్ (పాకిస్థాన్) :** భారత జట్టుకు నాలుగో అతిపెద్ద ముప్పు పాకిస్థాన్‌కు చెందిన మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్. ఈ ఆటగాడు ట్రై సిరీస్‌లో కేవలం 2 మ్యాచ్‌లు ఆడి 6 వికెట్లు తీశాడు. అబ్రార్ బంతిని రెండు వైపులా స్పిన్ చేయగలడు.

**5. సూఫియాన్ ముఖీమ్ (పాకిస్థాన్) :** భారత జట్టుకు ఐదో, కొత్త ముప్పు సూఫియాన్ ముఖీమ్. ఈ లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ భారత్‌కు వ్యతిరేకంగా మొదటిసారి ఆడవచ్చు. ట్రై సిరీస్‌లో 4 మ్యాచ్‌లలో 4 వికెట్లు మాత్రమే తీసినప్పటికీ, అతని కెపాసిటీ చాలా ఎక్కువ. అతనికి కుల్‌దీప్ యాదవ్ లాంటి నైపుణ్యం ఉంది.

**6. మహమ్మద్ నబీ (అఫ్గానిస్తాన్) :** భారత జట్టుకు మరో స్పిన్నర్ పెద్ద ముప్పుగా మారవచ్చు. అతను మహమ్మద్ నబీ. ఈ అనుభవజ్ఞుడైన స్పిన్నర్ భారత జట్టుకు గతంలో చాలా సమస్యలు సృష్టించాడు. నబీ కూడా ట్రై సిరీస్‌లో 4 మ్యాచ్‌లలో 4 వికెట్లు తీశాడు.

**7. హైదర్ అలీ (యూఏఈ) :** పాకిస్థాన్, అఫ్గానిస్తాన్‌లే కాదు, యూఏఈకి చెందిన ఒక లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కూడా భారత జట్టుకు సమస్యలు సృష్టించవచ్చు. హైదర్ అలీ టీ20 ట్రై సిరీస్‌లో 4 మ్యాచ్‌లలో 6 వికెట్లు తీశాడు.

**8. మహమ్మద్ అల్లాహ్ గజన్ఫర్ (అఫ్గానిస్తాన్) :** మహమ్మద్ అల్లాహ్ గజన్ఫర్ అఫ్గానిస్తాన్‌కు చెందిన మిస్టరీ స్పిన్నర్. అతను ఇప్పటివరకు రెండు టీ20 మ్యాచ్‌లు ఆడినప్పటికీ, 11 వన్డేలలో రెండుసార్లు ఐదు వికెట్లు తీయగలిగాడు.

**శ్రీలంక నుండి మూడు డేంజర్లు :** ఈ ఎనిమిది మంది కాకుండా, ఇంకా ముగ్గురు స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టగలరు. వారు శ్రీలంకకు చెందిన లెగ్ స్పిన్నర్లు వానిందు హసరంగా, వెల్లాలగే, మహీష్ తీక్షణ. హసరంగా, వెల్లాలగే గతంలో భారత జట్టుకు చాలా నష్టం కలిగించారు.

**బి.వి.రమణ, 94407 40015**

## జట్లు ఇవే

**టీమిండియా :** సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకూ సింగ్.

**రిజర్వు ప్లేయర్లు:** ప్రసిద్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్.

**పాకిస్తాన్:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్–కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ అఫ్రిది, సూఫియాన్ మొకిమ్

**యూఏఈ :** ముహమ్మద్ వసీం (కెప్టెన్), అలిశాన్ షరాఫూ, ఆర్యాంశ్ శర్మ (వికెట్ కీపర్), ఆసిఫ్ ఖాన్, ధ్రువ్ పరాశర్, ఈథన్ డిసౌజా, హైదర్ అలీ, హర్షిత్ కౌశిక్, జునైద్ సిద్దిఖీ, మతీఉల్లా ఖాన్, ముహమ్మద్ ఫారూక్, ముహమ్మద్ జవాదుల్లా, ముహమ్మద్ జోహైబ్, రాహుల్ చోప్రా (వికెట్ కీపర్), రోహిద్ ఖాన్, సిమ్రన్జీత్ సింగ్, సాఘిర్ ఖాన్.

**ఒమన్ :** జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, వినాయక్ శుక్లా, సూఫియాన్ యూసుఫ్, ఆశిష్ ఒడెదెరా, అమీర్ కలీమ్, మహ్మద్ నదీమ్, సూఫియాన్ మెహమూద్, ఆర్యన్ బిష్త్, కరణ్ సోనావాలే, జిక్రియా ఇస్లాం, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, మహమ్మద్ ఇమ్రాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.

**శ్రీలంక :** చరిత్ అసలంక (కెప్టెన్), కుశాల్ మెండిస్ (వికెట్కీపర్), పాతుమ్ నిస్సాంక, కుశాల్ పెరీరా, కమిల్ మిషార, దసున్ షనక, కమిందు మెండిస్, వనిందు హసరంగ, నువానీదు ఫెర్నాండో, దునిత్ వెల్లాలగే, చమిక కరుణరత్నే, మహీశ్ తీక్షణ, మతీశ పతిరణ, నువాన్ తుషార, దుష్మంత చమీరా, బినుర ఫెర్నాండో.

**బంగ్లాదేశ్ :** లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఇమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదోయ్, జాకర్ అలీ అనిక్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షాక్ మహేదీ హసన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తాంజిమ్ హసన్ సకీబ్, టస్కిన్ అహ్మద్, షరీఫుల్ ఇస్లాం, షైఫ్ ఉద్దీన్,

**స్టాండ్బై ప్లేయర్లు:** సౌమ్య సర్కార్, మెహిదీ హసన్ మిరాజ్, తన్వీర్ ఇస్లాం, హసన్ మహమూద్.

**అఫ్గనిస్తాన్ :** రషీద్‌ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్విష్ రసూలీ, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రహమాన్, అల్లాహ్ గజన్ఫర్. నూర్ అహ్మద్, ఫారిక్ అహ్మద్ మాలిక్, నవీన్–ఉల్–హక్, ఫజల్హాక్ ఫరూకీ

**రిజర్వ్ ఆటగాళ్లు:** వఫివుల్లా తారఖాల్, నంగ్యాల్ ఖరోటే, అబ్దుల్లా అహ్మద్జాయ్

**హాంకాంగ్ :** యాసిమ్ ముర్తాజా (కెప్టెన్), బాబర్ హయత్, ఆదిల్ మెహమూద్, జీషన్ అలీ (వికెట్ కీపర్), ఎహ్సాన్ ఖాన్, అనాస్ ఖాన్, షాహిద్ వాసిఫ్ (వికెట్ కీపర్), కల్హాన్ చల్లు, హరూన్ అర్షద్, నిజకత్ ఖాన్, ఆయుశ్ శుక్లా, అలీ హసన్, నస్రుల్లా రానా, ఐజాజ్ ఖాన్, ఎండీ ఘజన్ఫర్, మార్టిన్ కోయెట్జి, అతీక్ ఇక్బాల్, మహ్మద్ వాహిద్, అన్షుమన్ రథ్, కించిత్ షా.



## ఆసియా కప్ విజేతకు భారీ ప్రైజ్ మనీ



ఆసియాలోనే అతి పెద్ద క్రికెట్ పండగ ఆసియా కప్–2025 సెప్టెంబర్ 9 ప్రారంభం అయ్యింది . ఈ మెగా టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడనున్నాయి. గ్రూప్–'ఎ'లో భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్ ఉండగా, గ్రూప్ 'బి'లో శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ జట్లు ఉన్నాయి. ప్రతీ గ్రూపు నుంచి టాప్–2 టీమ్స్ సూపర్ ఫోర్ స్టేజికి చేరుకుంటాయి. ఈ ఖండాంతర టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగనుంది. ఆసియాకప్–2023ను భారత్ సొంత చేసుకుంది. కానీ అది వన్డే ఎడిషన్ కావడం గమనార్హం. చివరగా 2022లో జరిగిన ఆసియాకప్ టీ20 టోర్నీ టైటిల్ను శ్రీలంక సొంతం చేసుకుంది. అయితే గత ఎడిషన్ కంటే ఈసారి ప్రైజ్ మనీని భారీగా పెంచేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆసియాకప్–2022(టీ20 ఫార్మాట్) ఛాంపియన్గా నిలిచిన శ్రీలంకకు దాదాపు 200,000 డాలర్ల( సుమారు రూ. 1.6 కోట్లు) ప్రైజ్మనీ లభించింది. అయితే ప్రస్తుత సమాచారం ప్రకారం.. ఈ ఏడాది ఆసియా విజేతగా నిలిచే జట్టుకు 300,000 డాలర్లు (దాదాపు రూ. 2.6 కోట్లు) నగదు బహుమతి ఏసీసీ అందజేయనున్నట్లు తెలుస్తోంది. గత ఎడిషన్తో పోలిస్తే ఇది 50 శాతం అధికం కావడం గమనార్హం. అదేవిధంగా రన్నరప్గా నిలిచే జట్టు 150,000 డాలర్లు (సుమారు రూ. 1.3 కోట్లు) ప్రైజ్మనీ సొంతం చేసుకోనుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు వరుసగా రూ. 80, 60 లక్షలు దక్కించుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రైజ్మనీపై ఏసీసీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. కాగా ఈ ఈవెంట్లో భారత తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఈఏతో ఆడనుంది.

# మోర్కెల్ కీలక వ్యాఖ్యలు శివం దూబే ఆల్ రౌండర్‌గా




టీమిండియా స్టార్ శివం దూబే ను ఉద్దేశించి బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్–2025 టోర్నమెంట్లో అతడి సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని తెలిపాడు. ఈ టీ20 టోర్నీలో శివంను పూర్తిస్థాయి ఆల్రౌండర్గా ఉపయోగించుకుంటామని పేర్కొన్నాడు.

**ఎనిమిది జట్ల మధ్య పోటీ :** కాగా యూఏఈ వేదికగా భారత్ ఆసియా కప్ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈసారి పొట్టి ఫార్మాట్లో నిర్వహించే ఈ ఈవెంట్లో గ్రూప్–'ఏ' నుంచి భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్ పాల్గొంటుండగా.. గ్రూప్–'బి' నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్, హాంకాంగ్ తలపడుతున్నాయి.

**రెండు నైపుణ్యాలపై దృష్టి ఉండాలి :** ఇక అఫ్గనిస్తాన్–హాంకాంగ్ మ్యాచ్తో మంగళవారం (సెప్టెంబరు 9) ఈ టోర్నీ మొదలుకానుండగా.. బుధవారం టీమిండియా తమ తొలి మ్యాచ్ను యూఏఈతో ఆడనుంది. ఈ నేపథ్యంలో టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మీడియా సమావేశంలో మాట్లాడాడు. ఈ సందర్భంగా.. "నాలుగు ఓవర్లు బౌల్ చేసే ఆటగాడిగా శివంను మేము ఉపయోగించుకుంటాము. నా దృష్టిలో ఇది అత్యంత ముఖ్యమైన విషయం. ఆల్రౌండర్లు బ్యాటర్, బౌలర్గా తమకున్న రెండు నైపుణ్యాలపై దృష్టి సారించాలని నేను ఎల్లప్పుడూ చెబుతూ ఉంటా.

**ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలి :** కొంతమంది ప్రాక్టీస్ సమయంలో ఏదో ఒక దానిపై మాత్రమే ఫోకస్ చేస్తారు. కానీ మేము మాత్రం వారు రెండు విధాలుగా రాణించాలని కోరుకుంటాము. ఇక.. మ్యాచ్ రోజున అందరి కంటే అతడికే పరిస్థితులు ఎక్కువగా అనుకూలించవచ్చు. కాబట్టి అందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని చెప్తాము" అని మోర్నీ మోర్కెల్ పేర్కొన్నాడు. ఆల్రౌండర్లు మెరుగ్గా రాణిస్తే కెప్టెన్కు పని సులువు అవుతుందన్న మోర్నీ.. ఫ్రంట్లైన్ బౌలర్లతో పాటు ఆల్రౌండర్ల సేవలు కూడా బౌలింగ్ విభాగంలో ఉపయోగించుకుంటామని మరోసారి స్పష్టం చేశాడు. కాగా ఆసియా కప్ టోర్నీలో హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ రూపంలో ముగ్గురు కీలక ఆల్రౌండర్లు అందుబాటులో ఉన్నారు.

**ఆసియా కప్ టీ20–2025 టోర్నీకి టీమిండియా :** సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ .

# బ్రెవిస్ రికార్డు ఎస్ఏటీ20లో కాస్ట్లీ ప్లేయర్

సౌతాఫ్రికా యువ క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్ వేలం లో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. కాగా 2023లో ఎస్టీ20 లీగ్ మొదలు కాగా.. వరుసగా రెండు సీజన్లలో సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ టైటిల్ సాధించింది. అత్యధిక ధర పలికిన ఆటగాడిగా మార్క్రమ్ ఈ ఏడాది కూడా సన్రైజర్స్ ఫైనల్ చేరగా.. ఎంఐ కేప్టౌన్ తొలిసారి టైటిల్ సొంతం చేసుకుంది. ఇక వచ్చే ఏడాదికి ఇప్పటికే ఈ లీగ్లోని ఆరు జట్లు రిటెన్షన్ జాబితా విడుదల చేయగా.. మంగళవారం వేలానికి షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో ఎస్ఏటీ20 -2026 వేలంలో తొలుత ఐడెన్ మార్క్రమ్ అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు.కాగా సన్రైజర్స్ ఈస్టర్న్కేప్ కెప్టెన్గా రెండుసార్లు టైటిల్ అందించిన ఘనత మార్క్రమ్కు ఉంది. అయితే, కారణమేమిటో తెలియదు గానీ.. వేలానికి ముందే సన్రైజర్స్తో అతడు బంధం తెంచుకున్నాడు. ఈ క్రమంలో వేలంలోకి రాగా.. దర్బన్ సూపర్ జెయింట్స్ రికార్డు స్థాయిలో రూ. 7 కోట్లకు అతడిని కొనుగోలు చేసింది.

**క్షణాల్లోనే రికార్డు బద్దలు :** తద్వారా ఎస్ఏఈ టీ20 లీగ్ చరిత్రలో ఖరీదైన ప్లేయర్గా మార్క్రమ్ రికార్డు సాధించాడు. అయితే, కాసేపటికే అతడి రికార్డును యువ తార డెవాల్డ్ బ్రెవిస్ బద్దలు కొట్టేశాడు. ప్రిటోరియా క్యాపిటల్స్ అతడి కోసం ఏకంగా రూ. 8.3 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది. దీంతో లీగ్ హిస్టరీలోనే కాస్ట్లీ ప్లేయర్గా 22 ఏళ్ల బ్రెవిస్ చరిత్ర లిఖించాడు.

**అంతర్జాతీయ క్రికెట్లోనూ :** కాగా ఐపీఎల్లో 2022లో అరంగేట్రం చేసిన డెవాల్డ్ బ్రెవిస్.. ఇప్పటి వరకు 16 మ్యాచ్లు ఆడి.. 455 పరుగులు సాధించాడు. చివరగా అంటే 2025 సీజన్లో అతడు చెన్నై సూపర్ కింగ్స్కు ప్రాతినిథ్యం వహించాడు. హిట్టర్గా పేరొందిన బ్రెవిస్ 2023లోనే అంతర్జాతీయ క్రికెట్లోనూ అడుగుపెట్టాడు.అయితే, సౌతాఫ్రికా తరపున టీ20లకే పరిమితమైన బ్రెవిస్.. ఈ ఏడాది టెస్టు, వన్డేల్లోనూ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో 10 టీ20 మ్యాచ్లు ఆడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. 318 పరుగులు చేశాడు. ఇక ఆరు వన్డేల్లో 110, రెండు టెస్టుల్లో కలిపి 84 పరుగులు సాధించాడు. ఇదిలా ఉంటే.. సౌతాఫ్రికా టీ20 కెప్టెన్గా ఉన్న ఐడెన్ మార్క్రమ్ ఈసారి దర్బన్ సూపర్ జెయింట్స్ సారథిగా పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది.

**సౌత్ఆఫ్రికా టీ20 లీగ్–2025 రిటెన్షన్స్ జాబితా :** సన్రైజర్స్ ఈస్టర్న్కేప్
ముందస్తు ఒప్పందం: జానీ బెయిర్స్టో, ఏఎమ్ ఘజన్ఫర్, ఆడం మిల్నే,రిటైన్డ్ ప్లేయర్లు: ట్రిస్టన్ స్టబ్స్
వైల్డ్కార్డు: మార్కో యాన్సెన్,ఎంఐ కేప్టౌన్
రిటైన్డ్ ప్లేయర్లు: ట్రెంట్ బౌల్ట్, రషీద్ ఖాన్, రియాన్ రికెల్టన్, కగిసో రబడ, జార్జ్ లిండే, కార్బిన్ బాష్.




ముందస్తు ఒప్పందం: నికోలస్ పూరన్,జొహన్నస్బర్గ్ సూపర్ కింగ్స్
రిటైన్డ్ ప్లేయర్లు: ఫాఫ్ డుప్లెసిస్, డొనొవాన్ ఫెరీరా
ముందస్తు ఒప్పందం: జేమ్స్ విన్స్, అకీల్ హొసేన్,ప్రిటోరియా క్యాపిటల్స్
ముందస్తు ఒప్పందం: ఆండ్రీ రసెల్, విల్ జాక్స్, షెర్ఫానే రూథర్ఫర్డ్,దర్బన్ సూపర్ జెయింట్స్
ముందస్తు ఒప్పందం: సునీల్ నరైన్,రిటైన్డ్ ప్లేయర్లు: నూర్ అహ్మద్
వైల్డ్ కార్డ్: హెన్రిచ్ క్లాసెన్
పర్ల్ రాయల్స్ రిటైన్డ్ ప్లేయర్లు: లువామన్–డి– ప్రిటోరియస్, డేవిడ్ మిల్లర్, జార్జ్ ఫార్చ్యూన్
ముందస్తు ఒప్పందం: సికందర్ రజా, ముజీబ్–ఉర్– రహమాన్.

# ఆసియా కప్ విజేత భారత్ విశ్వకప్ ఆశలు పెంచింది




ఆసియాకప్ గ్రూప్ దశలో కాస్త అస్థిరంగా ఆడిన భారత్.. సూపర్ 4లో ఒత్తిడిలో నిలిచిన తీరు అద్భుతం. డిఫెండింగ్ ఛాంపియన్ కొరియాను ఫైనల్లో 4–1తో ఓడించడం ఆ జట్టు తిరుగులేని ఆధిపత్యానికి నిదర్శనం. చాలా కాలం తర్వాత భారత్ ఎలాంటి తడబాటు లేకుండా ఇలాంటి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. డిఫెన్స్, ఎటాకింగ్, మిడ్ఫీల్డ్.. ఇలా అన్ని విభాగాల్లోనూ సూపర్గా ఆడిన భారత్, వచ్చే ఆగస్టులో జరిగే ప్రపంచకప్లో అవకాశాలపై ఆశలను రేపింది. ఆసియాకప్లో కన్నా ఆ టోర్నీలో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందనడంలో సందేహం లేదు. కానీ ఆసియాకప్లో ఆధిపత్యాన్ని ప్రదర్శించిన తీరు కచ్చితంగా భారత జట్టు విశ్వాసాన్ని పెంచేదే.ఫలితాన్నిచ్చిన మార్పులు!: ప్రొ లీగ్లో ఐరోపా అంచెలో ఆడిన ఎనిమిది మ్యాచ్లో ఏడు ఓడిన నేపథ్యంలో ఆసియాకప్లో అడుగుపెట్టిన భారత జట్టు.. నెమ్మదిగా ఆరంభించింది. క్రమంగా పుంజుకుని.. ప్రతి మ్యాచ్కు మెరుగవుతూ పోయింది. పూల్ దశలో చైనా (4–3), కొరియా (3–2)లను ఓడించడానికి కష్టపడ్డ హర్మన్ప్రీత్ బృందం.. కజకిస్థాన్ను 15–0తో ఓడించి జోరందుకుంది. సూపర్ 4లో కొరియా మ్యాచ్ (2–2) భారత్ను మళ్లీ పరీక్షించింది. అయితే ఆ తర్వాత మలేసియాను 4–1తో, చైనాను 7–0తో చిత్తు చేసి టాప్ ఫామ్ను అందుకుంది. ఫైనల్లో కొరియాను చిత్తు చేస్తూ టోర్నీని ఘనంగా ముగించింది. మరి టీమ్ఇండియా మెరుగైన ప్రదర్శనకు కారణమేంటి? కొందరు సీనియర్ ఆటగాళ్లను తప్పించి కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం సత్ఫలితాలనిచ్చింది. ప్రపంచకప్, ఆసియా గేమ్స్ నేపథ్యంలో మరిన్ని మార్పులు తప్పకపోవచ్చు. పారిస్ ఒలింపిక్స్లో కాంస్యం గెలిచిన జట్టులోని ముగ్గురు ఆటగాళ్లు షంషేర్ సింగ్, గుర్జంత్ సింగ్, నీలకంఠ శర్మలను తప్పించి మిడ్ఫీల్డర్ రాజిందర్ సింగ్, స్ట్రైకర్ శిలానంద్ లక్రాలకు అవకాశం కల్పించారు. ఈ ఎత్తుగడ ఫలించింది. ఈ కుర్రాళ్లిద్దరూ చెరో గోల్ మాత్రమే చేసినప్పటికీ తమ ఆటతో ఆకట్టుకున్నారు. సుఖ్జీత్ సింగ్ (6 గోల్స్), 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్' అభిషేక్ (6), దిల్ప్రీత్ (4), వెటరన్ డిఫెండర్ అమిత్ రొహిదాస్, కెప్టెన్ హర్మన్ప్రీత్ కూడా భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. భారత ఆటగాళ్ల ఫిట్నెస్ కూడా గొప్పగా ఉంది. వేడి ఉక్కపోత పరిస్థితుల్లో భారత జట్టు 10 రోజుల వ్యవధిలో ఒత్తిడితో కూడిన మ్యాచ్లు ఏడు ఆడడం వాళ్ల అద్భుత ఫిట్నెస్కు నిదర్శనం. భారత జట్టు డిఫెన్స్, మిడ్ఫీల్డ్, ఫార్వర్డ్ మధ్య సమన్వయం కూడా బాగా మెరుగుపడడం సంతోషాన్నిచ్చే విషయమే. గోల్కీపింగ్లోనూ మెరుగుపడి, భారత్ ఇదే ఫామ్ను కొనసాగిస్తే ప్రపంచకప్లో మెరుగైన ఫలితాలను సాధించొచ్చు.

# నాటింగ్‌హామ్ ఫారెస్ట్ కొత్త మేనేజర్‌గా పోస్టెకోగ్లో

నాటింగ్హామ్ ఫారెస్ట్ మంగళవారం ఆంజ్ పోస్టెకోగ్లోను మేనేజర్గా నియమించింది, అతను నునో ఎస్పిరిటో శాంటో స్థానంలో ఉన్నాడు, అతను క్లబ్ యజమాని ఎవాంజెలోస్ మారినాకిస్తో వివాదం కారణంగా తొలగించబడ్డాడు. నునో గత సీజన్లో 30 సంవత్సరాలలో మొదటిసారిగా ఫారెస్ట్ను యూరోపియన్ అర్హతకు నడిపించాడు, ప్రీమియర్ లీగ్లో ఏడవ స్థానంలో నిలిచాడు. కానీ గ్రీకు బిలియనీర్ మారినాకిస్తో తన సంబంధం క్షీణించిందని బహిరంగంగా ప్రకటించిన తర్వాత ఈ సీజన్లో తన ఉద్యోగాన్ని కోల్పోయిన మొదటి ప్రీమియర్ లీగ్ మేనేజర్ అయ్యాడు. యూరోపా లీగ్ గెలిచిన కొన్ని రోజులకే జూన్లో పోస్టెకోగ్లోను టోటెన్హామ్ తొలగించింది.ట్రోఫీని గెలవడానికి స్పర్స్ 17 సంవత్సరాల నిరీక్షణను ముగించినప్పటికీ, 1976/77 తర్వాత టోటెన్హామ్ యొక్క చెత్త లీగ్ సీజన్ కారణంగా ఆస్ట్రేలియన్ను 17వ స్థానంలో ముగించాడు.అయితే, టోటెన్హామ్, సెల్టిక్, యోకోహామా మారినోస్లలో మరియు ఆస్ట్రేలియాకు బాధ్యత వహించిన సమయంలో ట్రోఫీలను గెలుచుకున్న తన రికార్డును కొనసాగించడానికి మారినాకిస్ 60 ఏళ్ల వ్యక్తికి మద్దతు ఇచ్చాడు."ట్రోఫీలు గెలుచుకోవడంలో నిరూపితమైన మరియు స్థిరమైన రికార్డు ఉన్న కోచ్ను మేము క్లబ్కు తీసుకువస్తున్నాము" అని మారినాకిస్ అన్నారు."అత్యున్నత స్థాయిలో జట్లకు శిక్షణ ఇచ్చిన అతని అనుభవం, ఫారెస్ట్తో మాతో ప్రత్యేకంగా ఏదైనా నిర్మించాలనే అతని కోరికతో పాటు, మా ప్రయాణంలో మాకు సహాయపడటానికి మరియు మా ఆశయాలన్నింటినీ స్థిరంగా సాధించడానికి అతన్ని అద్భుతమైన వ్యక్తిగా చేస్తుంది.గ్రీకుకు చెందిన పోస్టెకోగ్లో ఫారెస్ట్ బాధ్యతలు స్వీకరిస్తాడు, అతను శనివారం ఆర్సెనల్కు జరిగిన సాహసోపేతమైన ప్రయాణంలో మొదటిసారిగా మూడు ఆటల తర్వాత నాలుగు పాయింట్లతో ప్రీమియర్ లీగ్లో 10వ స్థానంలో ఉన్నాడు.

పోటీని గెలవడానికి ఇష్టమైన వాటిలో ఫారెస్ట్ ఉండటంతో, మారినాకిస్ తన యూరోపా లీగ్ విజయాన్ని పునరావృతం చేయగలడని ఆశిస్తున్నాడు.కానీ పోస్టెకోగ్లో యొక్క దాడి శైలి సిటీ గ్రౌండ్లో నునోకు ప్రతిఫలాలను తెచ్చిపెట్టిన జాగ్రత్తగా ఉండే విధానానికి చాలా భిన్నంగా ఉంటుంది."ప్రీమియర్ లీగ్కు పదోన్నతి పొందిన తర్వాత, యూరోపియన్ ఫుట్బాల్ను భద్రపరచడానికి సీజన్ తర్వాత సీజన్ను స్థిరంగా నిర్మించిన తర్వాత, మనం ఇప్పుడు అత్యుత్తమమైన వాటితో పోటీ పడటానికి మరియు ట్రోఫీల కోసం సవాలు చేయడానికి సరైన అడుగు వేయాలి" అని మారినాకిస్ జోడించారు. దీన్ని చేయడానికి ఆంజెకు అర్హతలు మరియు



ట్రాక్–రికార్డ్ ఉన్నాయి, మరియు అతను మా ప్రతిష్ఠాత్మక ప్రయాణంలో మాతో చేరడం మాకు సంతోషంగా ఉంది."సంబంధాలు 'మారిపోయాయి : స్టీవ్ కూపర్ను తొలగించిన తర్వాత నూనో డిసెంబర్ 2023లో బాధ్యతలు స్వీకరించి క్లబ్ను బహిష్కరణ నుండి కాపాడాడు.గత సీజన్లో ఫారెస్ట్ అన్ని అంచనాలను అధిగమించింది, కానీ ఛాంపియన్స్ లీగ్కు అర్హత సాధించడానికి వారు ఇచ్చిన ఆశాజనక అవకాశాన్ని జారవిడుచుకున్న తర్వాత నూనో మరియు మారినాకిస్ మధ్య సంబంధంలో పగుళ్లు కనిపించడం ప్రారంభించాయి.మేలో లీసెస్టర్తో జరిగిన 2–2 డ్రా తర్వాత మారినాకిస్ మైదానంలో నునోతో తలపడినట్లు కనిపించింది, అయితే 88వ నిమిషంలో గాయం తర్వాత స్ట్రైకర్ టైవో అవోనియిని ఆడనివ్వాలనే నిర్ణయం కారణంగా ఇది జరిగిందని క్లబ్ పేర్కొంది, ఆ తర్వాత అత్యవసర ఉదర శస్త్రచికిత్స అవసరం.

# పీకేఎల్‌లో బెంగళూరు, పట్నా జట్లకు విజయం




విశాఖ స్పోర్ట్స్: ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్లో మాజీ చాంపియన్ బెంగళూరు బుల్స్ ఖాతాలో రెండో విజయం చేరింది. హరియాణా స్టీలర్స్తో సోమవారం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్లో బెంగళూరు బుల్స్ 40%–%33 పాయింట్ల తేడాతో గెలుపొందింది. బెంగళూరు తరఫున అలీ రెజా 12 పాయింట్లు సాధించగా, యోగేశ్ 6 పాయింట్లు సాధించాడు. హరియాణా ఆటగాళ్లలో శివమ్ పటారే 7, మయాంక్ సైనీ 6 పాయింట్లతో రాణించారు. మరోవైపు మూడుసార్లు చాంపియన్ పట్నా పైరేట్స్ ఎట్టకేలకు గెలుపు బోణీ చేసింది. మూడు పరాజయాల తర్వాత ఆ జట్టు తొలి విజయాన్ని అందుకుంది. పుణేరి పల్టన్ జట్టుతో జరిగిన మ్యాచ్లో పట్నా పైరేట్స్ 48%–%37 పాయింట్ల తేడాతో నెగ్గింది. పైరేట్స్ రెయిడర్ అయాన్ లోచబ్ ఒంటి చేత్తో జట్టును గెలిపించాడు. అయాన్ ఒక్కడే 21 పాయింట్లు సాధించడం విశేషం. తొలి అర్ధ భాగంలోనే అయాన్ 'సూపర్ 10' సహా ప్రత్యర్థిని రెండు సార్లు ఆలౌట్ చేసిన పట్నా 27%–%10 తేడాతో ముందంజలో నిలిచింది. రెండో అర్ధభాగంలో సమష్టితత్వంతో కోలుకున్న పుణేరి పదునైన ఆటతో చెలరేగినా భారీ వ్యత్యాసాన్ని తగ్గించలేకపోయింది. పైరేట్స్ను రెండుసార్లు ఆలౌట్ చేసి రెండో అర్ధభాగంలో 27%–%21తో పైచేయి సాధించినా తుది ఫలితంలో మాత్రం 11 పాయింట్ల తేడాతో నిరాశ తప్పలేదు. పుణేరి తరఫున సచిన్ 6, అభిషేక్ గున్గే 5 పాయింట్లు నమోదు చేశారు. నేడు జరిగే మ్యాచ్లలో దబంగ్ ఢిల్లీతో బెంగాల్ వారియర్స్...గుజరాత్ జెయింట్స్తో జైపూర్ పింక్ పాంథర్స్ తలపడతాయి.

# హాంకాంగ్ ఓపెన్‌లో టైటిల్ దిశగా సాత్విక్ చిరాగ్, సింధు



హాంకాంగ్: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్లో తాజా కాంస్య పతకంతో జోరు మీదున్న భారత అగ్రశ్రేణి డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ షెట్టి హంకాంగ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపం 500 బ్యాడ్మింటన్ టోర్నీలో టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. పురుషుల డబుల్స్లో ప్రపంచ మూడో ర్యాంకు ద్వయం ఇటీవల పారిస్లో జరిగిన ఈవెంట్లో సత్తా చాటుకుంది. భారత బ్యాడ్మింటన్లోనే అత్యంత నిలకడైన షట్లర్లుగా ఖ్యాతి గాంచిన వీరిద్దరు ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) టూర్ ఈవెంట్లలో సెమీఫైనల్, ఫైనల్స్ చేరారు. ఇండియా ఓపెన్ సహా మలేసియా, చైనా, సింగపూర్ టోర్నీల్లో రాణించిన సాత్విక్–చిరాగ్ జంటకు హాంకాంగ్ టోర్నీలో ఎనిమిదో సీడ్ కేటాయించారు. పురుషుల డబుల్స్ తొలి మ్యాచ్లో ఎనిమిదో సీడ్ భారత జోడీ తొలి రౌండ్లో చైనీస్ తైపీకి చెందిన చియు హియాంగ్వాంగ్ చి లిన్ జంటతో తలపడనుంది.

**సింధు సత్తా చాటేనా!**

రెండు వరుస ఒలింపిక్ పతకాల విజేత, భారత స్టార్ పీవీ సింధు ఇటీవల జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్లో క్వార్టర్ ఫైనల్ చేరింది. ఈ పయనంలో ఆమె తనకన్నా ర్యాంకింగ్లో మెరుగైనా చైనా సూపర్స్టార్ వాంగ్ జి యిని కంగుతినిపించి తన పూర్వ వైభవాన్ని చాటుకుంది. ఇప్పుడు ఇదే ఉత్సాహంతో హాంకాంగ్ టోర్నీపై కన్నేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఈ ఆంధ్రప్రదేశ్ షట్లర్ డెన్మార్క్ ప్లేయర్ లినె క్రిస్టోఫర్సన్తో తలపడుతుంది.ఆమెతో పాటు మహిళల సింగిల్స్లో అనుపమ, రక్షిత శ్రీలు బరిలో ఉన్నారు. పురుషుల సింగిల్స్లో భారత మేటి ఆటగాడు లక్ష్యసేన్ తన ఫామ్ను అందిపుచ్చుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ టోర్నీని సానుకూలంగా మలచుకోవాలని ఆశిస్తున్నాడు. తొలి రౌండ్లో అతను వాంగ్ జు వీ (చైనీస్ తైపీ)ను ఎదుర్కోనున్నాడు.యూఎస్ ఓపెన్ చాంపియన్ ఆయుశ్ షెట్టి... లూ గ్వాంగ్ జు (చైనా)తో, ప్రణయ్... ఐదో సీడ్ కొడాయ్ నరొకా (జపాన్)తో పోటీపడనున్నారు. ప్రపంచ మాజీ నంబర్వన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, తరుణ్ మన్నేపల్లి క్వాలిఫయర్స్లో తలపడనున్నారు. పురుషుల డబుల్స్లో హరిహరన్–రూబన్ కుమార్, మహిళల డబుల్స్లో రుతపర్ణ శ్వేతపర్ణ జోడీలు బరిలోకి దిగుతున్నాయి. మిక్స్డ్ డబుల్స్లో హైదరాబాద్కు చెందిన గద్దె రుత్విక శివాని... రోహన్ కపూర్తో జోడీ కట్టింది.

# యూఎస్ ఓపెన్ ఛాంపియన్ అల్కరాజ్



న్యూయార్క్: మూడు నెలల వ్యవధిలో మూడోసారి చిరకాల ప్రత్యర్థులు కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్), యానిక్ సినెర్ (ఇటలీ) మధ్య 'గ్రాండ్స్లామ్ ఫైనల్' సమరం... ప్రతి పాయింట్కూ హోరాహోరీ తప్పదని... ఐదు సెట్ల పోరు ఖాయమని అభిమానులు భావించారు. కానీ అల్కరాజ్ అలాంటి అవకాశం ఇవ్వలేదు. 2 గంటల 42 నిమిషాల్లో డిఫెండింగ్ చాంపియన్ సినెర్ను 6–2, 3–6, 6–1, 6–4తో ఓడించి రెండోసారి యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ను దక్కించుకున్నాడు. విజేత అల్కరాజ్కు 50 లక్షల డాలర్లు (రూ. 44 కోట్ల 11 లక్షలు), రన్నరప్ సినెర్కు 25 లక్షల డాలర్లు (రూ. 22 కోట్ల 5 లక్షలు) ప్రైజ్మనీగా లభించాయి. తాజా విజయంతో అల్కరాజ్ రెండేళ్ల తర్వాత మళ్లీ ప్రపంచ నంబర్వన్ ర్యాంక్ను అందుకున్నాడు. ఇప్పటికే అల్కరాజ్ రెండుసార్లు చొప్పున ఫ్రెంచ్ ఓపెన్ (2024, 2025), వింబుల్డన్ (2023, 2024), యూఎస్ ఓపెన్ (2022, 2025) టైటిల్స్ నెగ్గాడు.రెండు బ్రేక్ పాయింట్లతో : ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఐదు సెట్లలో సినెర్ను ఓడించిన అల్కరాజ్... వింబుల్డన్ టోర్నీ ఫైనల్లో నాలుగు సెట్లలో సినెర్ చేతిలో ఓడిపోయాడు. ఈ నేపథ్యంలో యూఎస్ ఓపెన్ తుదిపోరుపై అందరికీ ఆసక్తి ఏర్పడింది. అయితే ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఫైనల్ చేరిన అల్కరాజ్ తొలి గేమ్ నుంచే తన జోరు కనబరిచాడు. రెండో గేమ్లో, ఏడో గేమ్లో సినెర్ సర్వీస్ను బ్రేక్ చేసిన అల్కరాజ్ తొలి సెట్ను సొంతం చేసుకున్నాడు.రెండో సెట్లో సినెర్ పుంజుకున్నాడు. నాలుగో గేమ్లో అల్కరాజ్ సర్వీస్ను బ్రేక్ చేసి తన సర్వీస్లను నిలబెట్టుకొని సెట్ను గెల్చుకున్నాడు. ఇక మూడో సెట్లో అల్కరాజ్ అసాధారణ ప్రదర్శన ముందు సినెర్ తేలిపోయాడు. 5–0తో ఆధిక్యంలోకి వెళ్లిన అల్కరాజ్ ఆ తర్వాత ఒక గేమ్ కోల్పోయి సెట్ను దక్కించుకున్నాడు. నాలుగో సెట్ పోటాపోటీగా సాగినా ఐదో గేమ్లో సినెర్ సర్వీస్ను బ్రేక్ చేసిన అల్కరాజ్ ఆ తర్వాత తన సర్వీస్లను కాపాడుకొని విజయాన్ని ఖాయం చేసుకున్నాడు.2 అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ర్యాంకింగ్స్ మొదలయ్యాక (1973లో) ఒకే సీజన్లో రెండు గ్రాండ్స్లామ్ టోర్నీ ఫైనల్స్లో .

సూర్య
హైదరాబాద్
బుధవారం
10 సెప్టెంబర్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'దక్ష' ట్రైలర్ పై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు

మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ అండ్ మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్న చిత్రం 'దక్ష ది డెడ్లీ కాన్సిపిరసీ'. ఇందులో డాక్టర్ మంచు మోహన్ బాబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ కూతుళ్లు కలిసి మొదటి సారిగా ఇందులో కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంశీ కృష్ణ మల్లా అందించారు. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసు కుని, సెన్సార్ బోర్డ్ నుంచి యు/ఎ సర్టిఫి కేట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్ర మాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని సెప్టెం బర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల చేసేం దుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తు న్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైల ర్‌ను ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసి, చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తన ట్వీట్‌లో.. "నా మిత్రు రాలు, ఆప్తురాలైన లక్ష్మీ మంచుకి, ఆమె తదుపరి చిత్రం చదక్షకు శు భాకాం క్షలు. మీకు ఆత్మీయమైన నా ప్రేమను తెలియజేస్తున్నాను. మీరు, మోహన్ బాబు గారు కలిసి తెరపై కనిపించడం చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమా గొప్ప విజ యం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు వంశీ కృష్ణ మల్లా, చిత్ర బృందానికి శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.



# కంటెంట్‌తో రికార్డ్‌లు కొడుతున్న మలయాళ సినిమాలు




2025లో మలయాళం సినిమా ఇండస్ట్రీ గ్లోబల్ బాక్సాఫీస్ దగ్గర ఒక కొత్త చరిత్ర రాసుకుంటోంది. మొన్నటివరకు ఒక్క మలయాళం సిని మాకి కూడా దక్కని రికార్డులను ఈ ఏడాది వరుసగా మూడు చిత్రాలు అందుకోవడం విశేషం. మోహన్‌లాల్, దుల్కర్ సల్మాన్, కల్యాణి ప్రియదర్శన్ సినిమాలు కలిసి ఒక కొత్త రికార్డ్ సృష్టించాయి. లేటెస్ట్‌గా విడుదలైన లోకా చాప్టర్ 1 కేవలం 11 రోజుల్లోనే ఓవర్సీస్ బాక్సాఫీస్ దగ్గర 10మిలియన్ డాలర్లు 91 కోట్లు దాటేసింది. దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో, డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సూపర్ హీరో డ్రామా అద్భుతమైన విజువల్స్, మైథాలజికల్ టచ్, కల్యాణి ప్రియదర్శన్ పెర్ఫామెన్స్ తో గ్లోబల్ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఇప్పటివరకు ఈ రేంజ్‌లో మలయాళం సినిమా రికార్డులు అందుకోవడం జరగలేదు, కానీ ఈ ఏడాదిలో మాత్రం వరుసగా మూడు సినిమాలు 10 మిలియన్ క్లబ్‌లో చేరాయి. మోహన్‌లాల్ ఎంపురాన్ 13.75 మిలియన్ డాలర్లు (రూ.124.5 కోట్లు), తుదరమ్ 10.50 మిలియన్ డాలర్లు(రూ.94 కోట్లు) వసూలు చేశాయి. ఇప్పుడు లోకా 10.30 మిలియన్ డాలర్లు (రూ.91 కోట్లు) వసూలు చేసి ఆ జాబితాలో చేరింది. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది ఏమిటంటే లోకా కేవలం రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కింది. అంత తక్కువ ఖర్చుతో ఇంత భారీ స్థాయిలో వసూళ్లు సాధించడం ఇండియన్ సినిమాల్లోనే ఒక అరుదైన విషయమని చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 11 రోజుల్లోనే 185 కోట్ల గ్రాస్ సాధించింది. రాబోయే కొన్ని రోజుల్లోనే 200 కోట్ల మార్క్ దాటడం ఖాయం అని ట్రేడ్ టాక్. ట్రేడ్ నిపుణుల అంచనా ప్రకారం, లోకా 300 కోట్ల గ్రాస్ వరకు చేరే అవకాశముంది. అలాంటప్పుడు మోహన్‌లాల్ రికార్డులు మాత్రమే కాదు, మలయాళం సినిమాకు కొత్త గ్లోబల్ బెంచ్‌మార్క్ సెట్ అవుతుంది. ఒకవైపు కంటెంట్ ఆధారంగా, మరోవైపు స్టార్ పవర్ లేకుండా కూడా సినిమాలు సక్సెస్ అవుతాయనే నిజానికి లోకా పెద్ద నిదర్శనం. మొత్తం మీద, 2025 మలయాళం సినిమాకు గోల్డెన్ ఇయర్‌గా మారింది. వరుసగా వచ్చిన ఎంపురాన్, తుదరమ్, లోకా లాంటి భారీ బ్లాక్‌బస్టర్స్ ఇండస్ట్రీకి మాత్రమే కాకుండా, ఇండియన్ సినిమాకు కూడా గర్వకారణమని చెప్పాలి. ఇక లోకా రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు బద్దలు కొడుతుందో చూడాలి.

# 'మిరాయ్' ఎక్స్‌ట్రార్డినరీ ఫాంటసీ విజువల్ వండర్ గ్రేట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉంటుంది



సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషిం చారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్ప టికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెం బర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా నిర్మాత టిజి విశ్వప్రసాద్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మిరాయ్ మీకు ప్రొఫెషనల్ గా ఎలాంటి సాటిస్ఫాక్షన్ ఇచ్చింది?**

నేను 2017లో ఇండస్ట్రీలోకి వచ్చాను. 2018 నుంచి సినిమాలు రిలీజ్ అయ్యాయి. ప్రతి ఏడాది మాకు మంచి సక్సెస్‌లు ఉంటాయి. కానీ 2024 డిసప్పాయింట్ చేసింది, ఇప్పుడు మిరాయ్‌తో కం బ్యాక్ ఇస్తామని పూర్తి కాన్ఫిడెన్స్ ఉంది. మిరాయ్ మార్కెట్ లెక్కలు వేసుకోకుండా ఒక ఎక్స్‌ట్రార్డినరీ సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే చేశాం. ఈ సినిమా స్టార్ట్ చేసినప్పటికీ తేజ హనుమాన్ ఇంకా రాలేదు. మేము ప్రోడక్ట్ ని బిలీవ్ చేసాము. ఇందులో దాదాపు ఒక పది లార్జర్ ఎపిసోడ్లు ఉంటాయి. మంచి కథ, మంచి మ్యూజిక్, గ్రేట్ లొకేషన్స్, అద్భుతమైన గ్రాఫిక్స్ వర్క్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది.

**ఈ కథ మీరు చేయడానికి కారణం?**

నాకు చిన్నప్పుడు చందమామ కథలు, అమరచిత్ర కథలు అంటే చాలా ఇష్టం. ఆ కథలన్నీ కూడా మన రామాయణ మహాభారత ఇతిహాసాలకి కనెక్ట్‌గా ఉంటాయి. మిరాయ్ కూడా అద్భుతమైన ఫాంటసీ అడ్వెంచర్. చరిత్రతో పాటు ఫిక్షన్ కూడా బ్లెండ్ అయి ఉంది. కార్తీక్ కథ చెప్పగానే చాలా నచ్చింది. అశోకుడు మొత్తం జ్ఞానాన్ని 9 పుస్తకాల్లో నిక్షిప్తం చేశాడు. అందులో వాటి రక్షణ ఎనిమిది మంది యోధులకు ఇస్తాడు. ఒక పుస్తకం మాత్రం ఒక ఆశ్రమానికి ఇస్తాడు. ఆ పుస్తకాల ప్రాధాన్యత ఏమిటి? వాటి గురించి హీరో, విలన్ ఎలాంటి పోరాటం చేశారనే అద్భుతంగా వుంటుంది. తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. థాయిలాండ్ లో యాక్షన్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. అలాగే మనోజ్ గారు పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. చాలా అనుభవం వున్న నటీనటులు ఇందులో చాలా ముఖ్యమైన పాత్రలు పోషించారు. మిరాయి ఒక తల్లి సంకల్పంతో ముడిపడిన కథ, ఆ సంకల్పం ఏమిటనే తెరపై అద్భుతంగా వచ్చింది. కార్తీక్ బ్రిలియంట్ సినిమాటోగ్రాఫర్. తనకి లోకేషన్‌లో ఏం కావాలి? సెట్లో ఏం ఉండాలి, ఏవి గ్రాఫిక్స్ లో ఉండాలనే ఫుల్ క్లారిటీ ఉంది. ఈ సినిమాలో లోకేషన్స్, గ్రాఫిక్స్ ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి.

**ఫాంటసీలో బిలవబులిటీ చాలా ముఖ్యం కదా.. ఇందులో ఎలా కనెక్ట్ చేశారు?**

ఈ సినిమాలో ప్రతి ఎలిమెంటు, క్యారెక్టర్ కి ఒక పర్పస్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎస్టాబ్లిష్మెంట్ నేచురల్‌గా వుంటుంది. ప్రతి సీక్వెన్స్ కి చాలా అద్భుతమైన కనెక్షన్ ఉంటుంది. డైరెక్టర్ కార్తీక్ ఫాంటసీ స్టోరీ టెల్లింగ్, మంచి కనెక్షన్ తో సినిమాని తీశాడు.

**కరణ్ జోహార్ ఈ సినిమాని నార్త్ లో రిలీజ్ చేయడం ఎలా అనిపించింది?**

కరణ్ జోహార్ సినిమా కంటెంట్ ని చూశారు. వాళ్లకు చాలా నచ్చింది. ఆయన నార్త్ లో రిలీజ్ చేయడం మాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. శ్లోకతో కలసి యూఎస్ లో రిలీజ్ చేస్తున్నాము. కర్ణాటకలో హొంబాలే, కేరళలో గోకులం తమిళనాడులో ఏ జి ఎస్ రిలీజ్ చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రైమ్ డిస్ట్రిబ్యూటర్స్ సినిమాని చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. మిరాయ్ కంటెంట్ కి అన్ని వైపుల నుంచి చాలా పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. రిలీజ్ కి ముందు సినిమాని చాలా గొప్పగా యాక్సెప్ట్ చేశారు.

**వీఎఫ్ఎక్స్ ఇన్ హౌస్ లో చేశారు కదా.. అలా చేయడం వల్ల అడ్వాంటేజ్ ఏమిటి?**

కంట్రోల్ ఉంటుంది. గ్రాఫిక్స్ బయటికి ఇస్తే చాలా ఇష్యూస్ ఉంటాయి. చివరికి వాళ్ళు ఇచ్చిందే తీసుకోవాలి. మనం ఇన్ హౌస్ చేస్తే మనకి కంట్రోల్ దొరుకుతుంది.

# 'మిరాయ్' గూస్‌బంప్స్ గ్యారెంటీ మూవీ కుటుంబమంతా కలిసి చూడదగ్గ సినిమా

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ



సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ వైజాగ్ లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో తేజ మాట్లాడుతూ.. ఈ వేడుకకు విచ్చేసిన సినిమా అభిమానులకు పెద్దలకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. సెప్టెంబర్ 12 మిరాయ్ థియేటర్లోకి వస్తుంది. ఇది ఒక యాక్షన్ ఫాంటసీ అడ్వెంచర్. తప్పకుండా అందరూ థియేటర్స్ కి వచ్చి చూడండి. మీకోసం ఒక వరల్డ్ ని ప్రిపేర్ చేసి ఉంచాము. పిల్లలకు పెద్దలకు అందరికీ నచ్చే సినిమాని తీసుకొస్తున్నాం. చాలా హార్డ్ వర్క్ చేసి చేసాం. తప్పకుండా మీ అందరి అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. ఒక మంచి సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతో చేసిన సినిమా ఇది. అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. అందుకే ఇంత గ్రాండ్ స్కేల్లో సినిమా వచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒక యాక్టర్ అవడం అనేది పెద్ద విషయం. కానీ మీరందరూ నన్ను ఎంతో దూరం తీసుకొచ్చారు. ఇంకా చాలా దూరం వెళ్ళాలి. నేను చూసినా వన్ అఫ్ ది బెస్ట్ ప్రొడ్యూసర్ విశ్వ గారు. ఇలాంటి సినిమా తీయాలంటే చాలా పాషన్ ఉండాలి. ఈ సినిమాకి ఆయన ఒక స్ట్రాంగ్ పిల్లర్. డైరెక్టర్ కార్తీక్ గారు ఈ కథ చెప్పినప్పుడే చాలా యంబిషియస్ గా అనిపించింది. వెంటనే సినిమాని మొదలు పెట్టడం జరిగింది. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గారు ఎంతగానో సపోర్ట్ చేశారు. మనోజ్ గారు ఈ సినిమా చేయడం నాకు ఎంతో ఆనందం ఇచ్చింది. టికెట్స్ లో ఎలాంటి పెంపు లేదు. ఒక మంచి ఫ్యామిలీ ఫిల్మ్ తీసాం. ఫ్యామిలీ అంతా వచ్చి చూడాలి. అందుకే ఎలాంటి టికెట్ రేట్లు పెంచలేదు. ఈ సినిమాల్లో యాక్షన్ అడ్వెంచర్ ఎలివేషన్ డివోషనల్ తో పాటు రెండు సర్ ప్రైజ్ లు ఉన్నాయి. అవి మీరు థియేటర్స్ లోనే ఎంజాయ్ చేయాలి. అందరూ మిరాయ్ చూడాలని కోరుకుంటున్నాను. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ... వైజాగ్ లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. పర్సనల్ గా చాలా ఎమోషనల్ గా ఉంది. నా ఫస్ట్ సినిమా దొంగ దొంగది మొత్తం వైజాగ్ లోనే తీశాం. నా దాదాపు సినిమాలు ఇక్కడ షూటింగ్ జరుపుకున్నాయి. నా కెరియర్ లో చిన్న గ్యాప్ వచ్చింది. నేను ఎక్కడికి వెళ్ళినా అన్నయ్య సినిమా ఎప్పుడు అని అందరూ ఎంతో ప్రేమగా అడిగేవారు. నాకు ఎప్పుడూ మీరు అండగా ఉన్నారు. ఎలాంటి సినిమాతో మళ్ళీ రావాలి అనుకున్నప్పుడు మా డైరెక్టర్ కార్తీక్ నా జీవితంలోకి శ్రీ రాముడిలాగే వచ్చారు. ఇంత గొప్ప స్క్రిప్ట్ ఎలా ఆలోచించగలిగారనిపించింది. మిరాయ్ సినిమానే నాకు కం బ్యాక్ అని ఈ సినిమా ఒప్పుకున్నాను. ఇంత అద్భుతమైన సినిమా తీసిన మా డైరెక్టర్ గారిని సెలబ్రేట్ చేసుకోవాలి. ఈ సినిమా బ్లాక్ స్వార్డ్ క్యారెక్టర్ లో చేస్తున్నాను. నిజంగా క్యారెక్టర్ మనోజ్ 2.0. ఈ సినిమా రెండు వారాలు పాటు హౌస్ ఫుల్ పెట్టాల్సిన బాధ్యత మీదే, తర్వాత ఒజీ వస్తుంది. నేను ఎంతగానో ఇష్టపడే పవన్ కళ్యాణ్ గారి ఓజి, మా సినిమా ఒకే నెలలో రావడం చాలా ఆనందంగా ఉంది. అలాగే తమ్ముడు బెల్లంకొండ సాయి చేసిన కిష్కిందపురి మాతో పాటు రిలీజ్ అవుతుంది. ఆ సినిమా కూడా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమాలు బాగుంటే మూడు నాలుగు సినిమాలు కూడా హిట్ అవుతాయి. అన్ని సినిమాలు హిట్ చేస్తారని కోరుకుంటున్నాను.

# సంబరాల ఏటిగట్టు యాక్షన్ సీక్వెన్స్ తో కీలక షెడ్యూల్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా మూవీ సంబరాల ఏటిగట్టు కీలకమైన షూటింగ్ షెడ్యూల్ లోకి



ఎంటరైయింది. రోహిత్ కెపి దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మించిన ఈ చిత్రం 125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇది సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. సెప్టెంబర్ మధ్యలో ప్రారంభమయ్యే అప్ కమింగ్ షెడ్యూల్‌లో పీటర్ హెయిన్ కొరియోగ్రఫీ చేసిన అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటుంది. పవర్ ఫుల్ విలన్ పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ సూపర్‌స్టార్‌తో సాయి దుర్గ తేజ్ తలపడతారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సిజిఐ వర్క్ కూడా వేగంగా జరుగుతోంది. సాయి దుర్గ తేజ్ గత రెండు సంవత్సరాలుగా 'సంబరాల ఏటి గట్టు' కోసం అంకితభావంతో పని చేస్తున్నారు. ఈ పాత్రకు అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. సంబరాల ఏటిగట్టుని మొదట దసరా సందర్భంగా విడుదల చేయాలని అనుకున్నా, ఇండస్ట్రీ సమ్మె కారణంగా రిలీజ్ వాయిదా పడింది. త్వరలోనే మేకర్స్ కొత్త రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.

# సెప్టెంబర్ 11న 'తెలుసు కదా' టీజర్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా' విడుదలకు రెడీ అవుతోంది. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు.



అక్టోబర్ 17న విడుదలకు రెడీ అవుతున్న మూవీకి టీం ప్రమోషన్లను వేగవంతం చేసింది. థమన్ ఎస్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'మల్లికా గంధ' ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుని చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు, నెక్స్ట్ బిగ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. తెలుసు కదా టీజర్ సెప్టెంబర్ 11న విడుదల కానుంది. టీజర్ అనౌన్స్‌మెంట్ తో పాటు ఒక అందమైన పోస్టర్ రిలీజ్ చేశారు. ఇది తెలుసు కదా ప్రేమకథను ప్రజెంట్ చేస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ బాల్కనీలో నిలబడి, పక్కన కనిపించే శ్రీనిధి శెట్టి , రాశి ఖన్నా వైపు చూడటం, రాశి చిరునవ్వుతో కనిపిస్తూ, శ్రీనిధి దూరంగా చూడటం, కథలో ట్రైయాంగిల్ లవ్ ట్రాక్‌ను చూపిస్తోంది. ఈ పోస్టర్ యూత్ ఫుల్ ఎనర్జీతో ఆకట్టుకుంది.

# చంద్రకళగా ది బ్యూటిఫుల్ అనస్వర రాజన్ ఫస్ట్ లుక్



యంగ్ హీరో రోషన్ ప్రస్తుతం తన లేటెస్ట్ ఫిల్మ్ ఛాంపియన్ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాను, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఛాంపియన్ ఫస్ట్ లుక్, ఆసక్తికరమైన టీజర్ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. మేకర్స్ ఇప్పుడు సినిమా హీరోయిన్ ను పరిచయం చేశారు. స్వప్న సినిమాస్ కొత్త ట్యాలెంట్‌ని వెలుగులోకి తీసుకురావడంలో ముందు వరుసలో వుంటుంది. బ్లాక్‌బస్టర్ సీతా రామంతో తెలుగులోకి అడుగుపెట్టిన మృణాల్ ఠాకూర్ అందుకు నిదర్శ నం. ఇప్పుడు ఆమె పరిశ్రమలో అత్యంత బిజీగా ఉన్న నటీమణులలో ఒకరు. ఆ ట్రెడిషన్‌ని కొనసాగిస్తూ, ఛాం పియన్‌లో ట్యాలెంటెడ్ మలయాళ నటి అనస్వర రాజన్‌ను పరిచయం చేస్తోంది. ఆమె పుట్టినరోజు సందర్భంగా, చంద్రకళగా అనశ్వర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

# "K-ర్యాంప్" నుంచి మ్యాజికల్ లవ్ మెలోడీ



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. " K-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్ చేశారు. ఈ పాటను చైతన్య భరద్వాజ్ క్లాసీ ట్యూన్ తో కంపోజ్ చేయగా, కపిల్ కపిలన్ అందంగా పాడారు, భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. 'కలలే కలలే' పాట ఎలా ఉందో చూస్తే – 'కలలే కలలే కనులకు నువు కనబడి కలలే, కథలే మొదలే వివరములే తెలియాలే, నా గుండెకేదో కబురే నీ వల్లే అందిందే, నీ చుట్టు చుట్టు తిరిగేలా చేసిందే, నాతోటి ఉండే మనసే నా మాటే వినకుందే, నీతోటి జట్టే కడుతోందే కడుతోందే, అందాల మాయ కళ్లే కాదా, ఊసులేవో నాలో పూసగుచ్చేలా నన్నే అద్దంలో చూస్తుంటే నిన్నే చూపిస్తోందే, రోజంతా అద్దంతో ఇబ్బందే, యే నీ గుండె నాలోనే అందంగా దాక్కుందే, నాక్కొంచెం చోటైనా లేకుందే..' అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగుతుంది పాట.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044